PRAJASAKTI Regd.No. 15795/68 సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 29 | విజయవాడ, శనివారం 30 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 30 August 2025 | Rs

డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్

మాస్కో: రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ శుక్రవారం ప్రకటించింది. భారత్-రష్యాల మధ్య సంబంధాలు మరింత సన్నిహితమవుతున్న సమయంలో.. రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు విధించిన తరువాత ఈ పర్యటన జరుగుతుందని క్రెమ్లిన్ తెలిపింది. చైనాలో సోమవారం జరిగే ప్రాంతీయ శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ - మోడీ భేటీ జరగనుందని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషాకోవ్ తెలిపారు. పుతిన్ డిసెంబర్ పర్యటనకు సన్నాహకంగా ఈ భేటీ ఉంటుందని అన్నారు.

హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్

- భారత హాకీజట్టు జయభేరి

8

జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో కరేడు మహిళలు, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ నాయకులు, సిపిఎం నాయకులు

కరేడు భూసేకరణకు బ్రేక్

- తాను పర్యటించేంతవరకు ఆపాలని జాతీయ ఎస్‌టి కమిషన్ ఆదేశం
- గిరిజన మహిళలపై తదుపరి చర్యలు తీసుకోవద్దు
- ప్రైవేటు కంపెనీకి అన్ని వేల ఎకరాలు ఎందుకని ప్రశ్న

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియకు జాతీయ ఎస్‌టి కమిషన్ బ్రేక్ వేసింది. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లో శుక్రవారం కమిషన్ ఈ వ్యవహారంపై విచారణ జరిపింది. ప్రైవేటు సోలార్ కంపెనీకి అన్ని వేల ఎకరాల భూమి ఎందుకని ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు కరేడులో తాను స్వయంగా పర్యటిస్తానని, అంతవరకు భూ సేకరణ నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషన్ ఆదేశించింది. భూ సేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాల్గొన్న గిరిజన మహిళలపై ఎటువంటి చర్యలూ తీసుకోవద్దని కూడా ఈ ఆదేశాల్లో స్పష్టం చేసింది. గత నెల 25న రామకృష్ణాపురంలో ముగ్గురు గిరిజన మహిళలను ఉలవపాడు మండల పోలీసులు అక్రమంగా, అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీసు కస్టడీలో ఉంచిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాధిత మహిళలు జాతీయ ఎస్‌టి కమిషన్‌కు అప్పట్లోనే ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పందించిన ఈ నేపథ్యంలో కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం హైదరాబాద్‌లోని దిల్‌కుష్ గెస్ట్‌హౌస్‌లో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీకి చేస్తున్న భూసేకరణ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోలీసుల వ్యవహార తీరుపై 15 రోజుల్లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ విచారణకు జిల్లా ఎస్‌పిని రమ్మంటే ఎందుకు రాలేదని డిఎస్‌పిని ఆయన ప్రశ్నించారు. బాధిత గిరిజన మహిళలు మాణికల శిరీష, మాణికల సుజాత, మల్లవరపు లలిత, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీరాం నాయక్, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్, గిరిజన సంఘం నాయకులు రాంబాబు, వెంకటేశ్వర్లు, పోలీసుల తరఫున కందుకూరు డిఎస్‌పి బాలసుబ్రమణ్యం విచారణకు హాజరయ్యారు. బాధిత మహిళలు తమ వాంగ్మూలం ఇచ్చారు. భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలో గ్రామ గిరిజన కట్టుబాట్ల ప్రకారం మిగతా 7లో

ఫుడ్ ప్రాసెసింగ్‌కు పుష్కల అవకాశాలు

రాగల ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

టిపిసిఐఐ నిర్వహించిన ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాగల ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టిపిసిఐఐ) నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగ పరిశ్రమ విలువ ప్రస్తుతం ఎనిమిది ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనాలు ఉన్నాయని వివరించారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఎపి తొమ్మిది శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని తెలిపారు. జిఎస్‌డిపిలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఎపి ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. 5.65 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ సాగు చేస్తూ దేశానికి ఆక్వా హబ్‌గా రాష్ట్రం ఉందన్నారు. రాష్ట్రంలో తొమ్మిది ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరుకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని తెలిపారు. ఫుడ్, బేవరేజ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు కల్పిస్తూ అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. రూ.200 కోట్లకుపైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని, పెట్టుబడులకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్‌ఎంఇలను ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయన్నారు. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఆవిష్కరణలకు ప్రోత్సాహకం

ఫుడ్, బేవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తామన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండడం సంతోషదాయకమన్నారు. సమ్మిట్‌లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిపిసిఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి అవినాశ్ జోషి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇఒ జి.శేఖర్ బాబు, పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులు, ఎగుమతిదారులు పాల్గొన్నారు.

చర్చించిన అంశాలు

ఎపిలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై ఈ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ మిగతా 7లో

జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి

- ఐదు వామపక్షాల విజ్ఞప్తి

7

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట రైతులు, కౌలురైతుల ధర్నా

3

పట్టాలు తప్పిన గూడ్స్

- నిలిచిన నలభై రైళ్ల రాకపోకలు

3

ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే !

మతోన్మాద విద్వేషాలను రెచ్చగొట్టిన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ప్రసంగానికి సిపిఎం ఖండన

న్యూఢిల్లీ : ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ ప్రసంగాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగం పట్ల ఆర్‌ఎస్‌ఎస్‌కు వున్న అగౌరవాన్ని ప్రతిబింబిస్తున్నాయని, ఈ దేశ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని తెలిపింది. ఢిల్లీలో ఎంపిక చేసిన కొద్దిమంది ఆహుతులనుద్దేశించి భగవత్ ప్రసంగించిన విషయం తెలిసిందే. మథుర, కాశీ వివాదాలను మళ్ళీ రగిల్చేందుకు ఆ ప్రసంగంలో ఆయన ప్రయత్నించారు. సోదర భావం కోసం ముందస్తు షరతుగా ముస్లింలు ఈ రెండు ప్రాంతాల్లోని మసీదులను ఇచ్చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం తాజాగా విడుదల చేసిన ప్రకటనలో 1947కి ముందున్న ఏ ఆరాధనా స్థలాన్నైనా మార్చడాన్ని నిషేధిస్తూ పార్లమెంట్ చేసిన చట్టాన్ని ప్రస్తావించింది. ఈ చట్టం ప్రకారం, మథుర, కాశీలతో పాటు ఇతర ఆరాధనా స్థలాల్లో మెజారిటీ మతోన్మాద శక్తులు ఎలాంటి వాదనలు చేసినప్పటికీ, యథాతథ స్థితిని కొనసాగించాల్సి ఉంది.అదే విషయాన్ని వివరించిన సిపిఎం పొలిట్‌బ్యూరో మతోన్మాద విద్వేషాలను రెచ్చగొట్టడానికి, ప్రజల దృష్టిని మళ్ళించడానికి, మత ప్రాతిపదికన సమాజాన్ని చీల్చడానికి ఇలాంటి డిమాండ్లు వస్తుంటాయని తెలిపింది.

'రాబోయే ఎన్నికలకు ముందుగా ప్రజాగ్రహం నుండి బిజెపి ప్రభుత్వాన్ని రక్షించేందుకు గానూ ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ఇలాంటి విచ్ఛిన్నకర అంశాలను రెచ్చగొడుతున్నారు. అధ్వాన్నంగా మారుతున్న ఆర్థిక పరిస్థితుల నుండి ప్రజల దృష్టిని మళ్ళించాలని అనుకున్నప్పుడల్లా మతోన్మాద విభజనలను రెచ్చగొట్టడమనేది ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంస్థల పద్ధతిగా వుంది. అమెరికా అధిక టారిఫ్‌లు, బలహీనమవుతున్న ఆర్థిక వ్యవస్థ, రైతులు, కార్మికులపై పెరుగుతున్న దాడులు, ఓటర్ల జాబితాలో చోటు చేసుకుంటున్న అవకతవకలు, అక్రమాలకు పెరుగుతున్న రుజువులు వీటన్నింటి కారణంగా బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజలకు వున్న భ్రమలన్నీ తొలగిపోతున్నాయి. పభుత్వ వైఫల్యాలన్నీ మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీటి నుండి ప్రజల దృష్టి మళ్లించడమే ఆయన వ్యూహం' అని పేర్కొంది. ఆర్‌ఎస్‌ఎస్ విచ్ఛిన్నకర విధానాలకు వ్యతిరేకంగా అప్రమత్తంగా వుండాల్సిందిగా దేశ ప్రజలకు సిపిఎం పిలుపిచ్చింది.'దేశ ఐక్యత, సమగ్రతలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి. ఎన్ని వ్యయ ప్రయాసలకోర్చి అయినా వాటిని పరిరక్షించుకోవాలి. దీన్ని సాధించడం కోసం, అన్ని వర్గాలకు చెందిన ప్రజలను ఏక తాటిపైకి తీసుకురావడం ద్వారా విస్తృత ప్రాతిపదికన ప్రతిఘటనను అత్యవసరంగా కూడగట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.' అని వివరించింది.

అగాధంలోకి రూపాయి

- డాలర్‌తో 61 పైసలు పతనం
- 88.19 ఆల్‌టైం కనిష్ట స్థాయికి చేరిక



ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి వెలవెల పోతోంది. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 88 స్థాయిని దాటింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లకు తోడు, విదేశీ నిధుల బయటకు తరలిపోవడం, నెలాఖరు కావడంతో దిగుమతిదారులు డాలర్ల కొనుగోళ్లకు మొగ్గు చూపడం తదితర పరిణామాలు రూపాయి విలువను అగథంలోకి పడేశాయి. ఈ నేపథ్యంలోనే శుక్రవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 61 పైసలు పతనమై 88.19కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 87.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.33 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం ఫిబ్రవరి 10న ఇంట్రాడేలో 87.95 వద్ద నమోదయ్యింది. ఆగస్టు 5న 87.88 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరగనుంది. అంతిమంగా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరగనుంది. "అమెరికా విధించిన భారీ సుంకాలు భారత వాణిజ్య లోటును పెంచుతాయని ఆందోళన కలిగిస్తున్నాయి. దెబ్బతిన్న దేశీయ మార్కెట్లు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు రూపాయిపై ఒత్తిడిని పెంచుతున్నాయి." అని మిరే అసెట్ షేర్‌ఖాన్‌లోని కరెన్సీ అండ్ కమాడిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ అనుజ్ చౌధరి పేర్కొన్నారు.

జుమ్లా జిడిపి!

- ఆర్‌బిఐ, ఐఎంఎఫ్ అంచనాల కంటే ఎక్కువ
- అధిక ధరాఘాతంతో ప్రజల ఆదాయాలు క్షీణించిన క్యూ1లో 7.8 శాతం పెరుగుదల

3

వెరిఫికేషన్ తరువాతే సెలక్షన్ లిస్ట్

- డిఎస్సి కన్వీనర్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సర్టిఫికేట్ల ధ్రువీకరణ పూర్తయిన తరువాత, కౌన్సిలింగ్‌లో అభ్యర్థులు ఇచ్చిన పోస్టుల ప్రాధాన్యతలను పరిగణలోకి తీసుకుని సెలక్షన్ లిస్ట్ ప్రకటిస్తామని మెగా డిఎస్సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. నిర్ణీత సమయానికి పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. మొత్తం 16,347 పోస్టులకు గాను ఇప్పటి వరకు 15,308 మందికి కాల్ లెటర్లు పంపామని,15,068 మంది సర్టిఫికేట్ల వెరిఫికేషన్ పూర్తయిందని వెల్లడించారు. జివో 77ను మూడు దశల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. మెరిట్ ఆధారంగా ఓపెన్ కాంపిటీషన్ కోటా, వెర్టికల్(సామాజిక) రిజర్వేషన్లు, హారిజాంటల్(ప్రత్యేక) రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిఓ 46 ప్రకారం ఎస్సి వర్గీకరణను, జివో 47 ప్రకారం క్రీడా రిజర్వేషన్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నియామకాల కోసం 200 పాయింట్ల రోస్టర్ సిస్టమ్‌లో ఉపవర్గాలవారీగా రోస్టర్ పాయింట్లు కేటాయించామని తెలిపారు.

ప్రపంచ శాంతి, స్థిరత్వానికి భారత్, జపాన్ సంబంధాలు కీలకం

- ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోడీ

జపాన్ ప్రధానితో కరచాలనం చేస్తున్న మోడీ

టోక్యో : ప్రపంచ శాంతి, స్థిరత్వానికి భారత్-జపాన్ మధ్య సంబంధాలు చాలా కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. టోక్యోలో శుక్రవారం నిర్వహించిన భారత్ - జపాన్ జాయింట్ ఎకనామిక్ ఫోరంలో మోడీ ప్రసంగించారు. జపాన్ సాంకేతికత, భారత్ ప్రతిభ ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహిస్తాయని ప్రధాని అన్నారు. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, భారత్ రాజకీయ- ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి అంశాల కారణంగా ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని మోడీ చెప్పారు. జపాన్ కంపెనీలు భారత్‌లో 40 బిలియన్ల డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. 2047 నాటికి భారత్ వంద గిగావాట్ల అణువిద్యుత్‌ను లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. జపాన్‌లో రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం మోడీ టోక్యోకు చేరుకున్నారు. ముందుగా స్పీకర్ ఫుకుషిరో నుకాగా, జపాన్ పార్లమెంట్ సభ్యుల బృందంతో భేటీ అయ్యారు. భారత్ - జపాన్ మధ్య స్నేహపూర్వక సంబంధాలపై చర్చించారు. జపాన్ మాజీ ప్రధానులు యోషిహిదే సుగా, ఫ్యూమియో కిషిడాలతో మోడీ సమావేశమయ్యారు. టోక్యోలోని ప్రవాస భారతీయులను మోడీ కలుసుకున్నారు. ప్రవాస భారతీయుల ఆప్యాయత ఎంతోగానో కదలించిందని, జపాన్ సమాజానికి తోడ్పడుతూనే భారత సాంస్కృతిక మూలాలను కాపాడుకోవడంలో ప్రవాస భారతీయుల నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు.

జపాన్ ప్రధానితో శిఖరాగ్ర సమావేశం

పర్యటనలో భాగంగా శుక్రవారం జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబాతో మోడీ శిఖరాగ్ర చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు వంటి అంశాలతోపాటు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే లక్ష్యంతో ఈ చర్చలు జరిగాయి. ఈ శిఖరాగ్ర సమావేశం భారత్-జపాన్ మధ్య 15వ శిఖరాగ్ర సమావేశం. 2005లో తొలిసారిగా న్యూఢిల్లీలో అప్పటి ఇరుదేశాల ప్రధానులు మన్మోహన్ సింగ్- జునిచిరో కోయిజుమి మధ్య మొదటి వార్షిక శిఖరాగ్ర సమావేశం జరిగింది.

ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇడి)గా ఆర్‌బిఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితుల య్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పిహెచ్‌డి చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్‌బిఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.

అమరావతి మలిదశ భూ కేటాయింపుల్లో నిబంధనలకు పాతర

- తొలిదశ షరతులు విస్మరణ
- విట్, ఎస్‌ఆర్‌ఎం సంస్థలకు మరో వంద ఎకరాలపై విమర్శలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో విద్యా సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ భూములు పొంది స్థానికులకు ఉపయోగపడేలా వ్యవహరించడంలో ఆయా సంస్థలు విఫలమయ్యాయనే విమర్శలు ఉన్నాయి. అతి తక్కువ ధరకు ప్రభుత్వం ఋ భూములు కేటాయించిన సంగతి తెలిసిందే. భూ సమీకరణ పూర్తయిన వెంటనే అతి తక్కువ కాలంలో విట్, ఎస్‌ఆర్‌ఎం సంస్థలకు 200 ఎకరాలు ఫ్రీ హోల్డ్ పద్ధతిలో కేటాయిస్తూ జిఓ నెంబరు 171 జారీచేసింది. దీనిలో ఎకరం రూ.50 లక్షలు చొప్పున(అప్పట్లో ఎకరం రూ.24 కోట్లు ధర వస్తుందని ప్రకటించారు) కేటాయించారు. అయితే తొలిదశలో విట్ తొలి ఐదేళ్లలో 18 వేల మంది విద్యార్థుల సంఖ్యను చేరుకోవాలని, అనంతరమే రెండోదశ 100 ఎకరాలు కేటాయి ఓస్తామని తెలిపారు. అదే ఏడాది. నవంబరు 16వ తేదీన జిఓ నెంబరు 296లో ఎస్‌ఆర్‌ఎంకు తొలిదశలో కేటాయించిన 100 ఎకరాలకుగాను ఐదేళ్లలో 17 వేలమంది విద్యార్థుల సంఖ్యను చేరుకోవాలని సూచించారు. అది పూర్తిగా విజయవంతం అయితేనే రెండోదశ భూములు కేటాయిస్తామని తెలిపారు. ఇటీవల రెండోదశ భూములను ఎకరం రూ.2 కోట్లు చొప్పున 100 ఎకరాలు రెండు సంస్థలకూ కేటాయించారు. తొలుత 100 ఎకరాలు కేటాయించిన సమయంలో ఇచ్చిన జిఓలో ఉన్న నిబంధనలను రెండోదశ భూముల కేటాయింపు సమయంలో ర్యాటీఫై చేయలేదని తెలిసింది. 2016లో భూములు కేటాయించినప్పటి నుండి 2019లో టిడిపి ప్రభుత్వం దిగిపోయేనాటికి ఈ రెండు విద్యాసంస్థలు దాదాపు వాటి కార్యకలాపాలను పూర్తిగా ప్రారంభించాయి. అయినా జిఓలో పేర్కొన్న నిబంధనల ప్రకారం విద్యార్థుల సంఖ్యపైనా, ఇచ్చిన హామీపైనా ఆయా సంస్థల నుండి స్పష్టమైన సమాచారం తీసుకోలేదు. ప్రభుత్వమూ పరిశీలించలేదు.

రైతుల పిల్లలకు అవకాశం లేదు

రాజధాని అమరావతి పరిధిలో కోట్ల రూపాయల లబ్ధిపొందుతున్న యూనివర్శిటీలు స్థానికుల గురించి పట్టించుకోవడం లేదు. దీనిపై రైతుల్లో క్రమంగా ఆందోళన వ్యక్తమవుతోంది. రాజధాని పరిధిలో విట్, ఎస్‌ఆర్‌ఎం, అమృత వంటి యూనివర్శిటీలకు 200 ఎకరాల చొప్పున భూమి కేటాయించారు. వాస్తవంగా ప్రభుత్వం లెక్కల ప్రకారం భూమి విలువ భవిష్యత్‌లో ఎకరం రూ.100 కోట్లకు చేరే అవకాశం ఉంది. అయినా పెట్టుబడి అంచనాల రీత్యా ఎకరం కనీసం రూ.10(విద్యాసంస్థలుగనుక) కోట్లు పెట్టాల్సి ఉంది. కానీ ఆయా సంస్థలు అవేమీ చేయలేదు. పైగా పూర్తిస్థాయి ఫీజులతో కళాశాలలు నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా రాజధాని పరిధిలో విద్యార్థులకు కనీస ప్రవేశంలేదు. ఇటీవల భూములు కేటాయించిన సమయంలోనైనా సిఆర్‌డిఎ పరిధిలో విద్యార్థులకు, అందులోనూ రాజధాని పరిధిలో భూములు సమీకరణకు ఇచ్చేసిన వారి కుటుంబాల్లో పిల్లలకు ప్రవేశాల్లో ప్రత్యేకత ఇవ్వాలని, ఫీజులు రాయితీ ఇవ్వాలనే డిమాండును ముందుకు తెచ్చారు. అయినా ఆయా విద్యాసంస్థలు పరిగననలోకి తీసుకోలేదు. రెండోదశ భూకేటాయింపు సమయంలో అయినా రాజధాని పరిధిలో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ, లేదా అడ్మిషన్లలో కనీసం 20 శాతం ఉచిత ప్రవేశాలకు అవకాశం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కాకాణి, చంద్రశేఖర్‌రెడ్డి హౌస్ అరెస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి నాయకులు, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని పరామర్శించేందుకు వైసిపి నాయకులు తలపెట్టిన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి కార్యకర్తలు, వైసిపి నాయకులు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పొదలకూరు రోడ్డులోని కాకాణి నివాసానికి పోలీసులు చేరుకుని ఆయనను హౌస్ అరెస్టు చేశారు. కావలికి వెళ్లడానికి వీల్లేదంటూ పోలీసులు నోటీసులు జారీ చేశారు. చంద్రశేఖర్‌రెడ్డినీ హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. వైసిపి కార్యకర్తలు, నాయకులను పోలీసులు చెదరగొట్టడంతో ఉద్రిక్తత సర్దుమణిగింది. ఈ సందర్భంగా కాకాణి, చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ రాక్షస ఆనందం పొందుతోందని విమర్శించారు. కావలిలో అధికార పార్టీ ఎమ్మెల్యే అక్రమాలను బయటపెట్టేందుకు ప్రయత్నించిన ప్రతాప్‌కుమార్ రెడ్డిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు.

'కోటంరెడ్డి' హత్యకు కుట్ర!

- సోషల్ మీడియాలో వీడియో వైరల్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కోటంరెడ్డిని చంపితే డబ్బే డబ్బు అంటూ కొందరు మాట్లాడుకుంటున్నట్లు వీడియోలో బయటపడింది. ఇటీవల జీవితఖైదు అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్‌కు కోటంరెడ్డి లేఖ ఇచ్చారు. దీనిని ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్‌కు స్నేహితులుగా ఉన్న కొందరు వ్యక్తులు ఇటీవల నెల్లూరులో ఓ లాడ్జిలో సమావేశమైనట్లు సమాచారం. వారందరూ మద్యం సేవించి మాట్లాడుతోన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. శ్రీధర్‌రెడ్డిని చంపేస్తే డబ్బులే డబ్బులు అంటూ ఉన్న వీడియోతో టిడిపి నాయకుల్లో ఆందోళన నెలకొంది. కోటంరెడ్డికి ఇద్దరు గన్‌మ్యాన్లు ఉండగా గత ప్రభుత్వం దానిని రద్దు చేసింది. శ్రీధర్‌రెడ్డికి ప్రాణహాని ఉందని తేలడంతో ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు.

పిన్నెల్లి సోదరులకు ఎదురుదెబ్బ

- టిడిపి నేతల హత్య కేసులో ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరణ

ప్రజాశక్తి-అమరావతి

వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. టిడిపి నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు హత్య కేసులో వారికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. వారు వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు శుక్రవారం తీర్పు చెప్పారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని, అప్పటి వరకు పిటిషనర్లను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలని పిటిషనర్ల న్యాయవాది కోరారు. ఇందుకు కూడా న్యాయమూర్తి నిరాకరించారు. పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, గుండ్లపాడుకు చెందిన టిడిపి నేతల హత్య ఘటనపై వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో నిందితులుగా ఉన్న తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వైసిపి నేతలు ఇద్దరూ హైకోర్టును ఆశ్రయించారు.

టిటిడిలో దళిత ఉద్యోగుల సస్పెన్షన్ రద్దు చేయాలి

- వారందరినీ విధుల్లోకి తీసుకోవాలి
- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల, తిరుపతి దేవస్థానంలో అక్రమంగా సస్పెండ్ చేసిన ఎనిమిది మంది దళిత ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. టిటిడిలో 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మంది షెడ్యూల్డు కులాలకు చెందిన ఉద్యోగులను ఇటీవల సస్పెండ్ చేశారని తెలిపారు. టిటిడి ఒక ధార్మిక సంస్థ అని, దేవుని దృష్టిలో ప్రజలందరూ సమానమేనని, టిటిడి చర్య పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకమైనదని పేర్కొన్నారు. హిందూమతేతర ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొన్నారనే పేరిట వీరిపై చర్యలు తీసుకున్నారని, 2007కు ముందు వీరు టిటిడి ఉద్యోగాల్లో నియమించబడ్డారని వివరించారు. ఆ నాటికి ఇతర మతస్తులకు కూడా టిటిడి ఉద్యోగాల్లో అర్హత ఉందని, గత వందేళ్లుగా ఆలయ నిర్వహణలో వివిధ డిపార్ట్‌మెంట్లలో అన్ని తరగతులకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు నియమించబడుతున్నా రని వివరించారు. కొందరు కారుణ్య నియామకాల ద్వారా నియమించబడ్డారని, అన్యమతస్తుల పేరిట కొంత మందిని సస్పెండ్ చేయడం సరైంది కాదని, టిటిడి సంప్రదాయానికి భిన్నమైనదని తెలిపారు.

2007 తరువాత హిందువులు మాత్రమే టిటిడిలో ఉద్యోగాలకు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అప్పటి నుంచి ఇతర మతస్తులను ఉద్యోగాల్లోకి తీసుకోవడం లేదని పేర్కొన్నారు. తొలగించబడిన ఉద్యోగులు కొందరు రెండు, మూడు ఏళ్లలో పదవీ విరమణ కూడా చేయనున్నారని, 30 ఏళ్లకు పైగా టిటిడి, భక్తుల సేవలో వీరు ఉన్నారని తెలిపారు. సంస్థ పట్ల నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ సస్పెండ్ చేయడం సరైంది కాదని తెలిపారు.

టిటిడిలో పనిచేస్తున్న 29 మంది ఇతర మతస్తులను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగాల్లోకి తీసుకోవాలని గతంలో టిటిడి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించగా, సాంకేతిక కారణాలతో ఈ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిదని వివరించారు. టిటిడి పరిధిలో విద్యాలయాలు, ఆస్పత్రులు, ఇంజినీరింగ్ వంటి సెక్షన్లలో పని చేయించుకోవాలని సూచించిందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 24, 2025న మెమో నెం.1743960/337/2022 దేవాదాయశాఖ-3 ద్వారా పై ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. 29 మంది హిందూయేతరులను గతంలో తొలగించాల ని టిటిడి యాజమాన్యం నిర్ణయించినపుడు హైకోర్టు మందలించి నిలుపుదల చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం టిటిడి యాజమాన్యం వ్యవహరించి న తీరు హక్కుల ఉల్లంఘనగా కనిపిస్తోందని, ఉద్యోగులందరికీ భద్రత కల్పించాల్సిన టిటిడి యాజమాన్యం మతం పేరుతో విభజన తీసుకురావ డం అన్యాయమని తెలిపారు. ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకుని, ఉద్యోగులను ఆదుకోవాలని, సస్పెన్షన్ ఎత్తి వేసి వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి కె ఉమామహేశ్వరరావు తదితరులు

సమ్మెకాలం జీతం, గత ఒప్పందాల అమలుకు ఉత్తర్వులు

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు గత నెలలో జరిగిన సమ్మె కాలపు జీతాలు, గతంలో 17 రోజుల సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ మంత్రి పి నారాయణకు లేఖ రాయడంతోపాటు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్‌కు, సిడిఎంఎ పి సంపత్ కుమార్‌కు శుక్రవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో జరిగిన 17 రోజుల సమ్మె సందర్భంగా రిటైర్మెంట్, బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా పెంపు, దహన సంస్కారాల ఖర్చుల పెంపు తదితర అంశాలను పరిష్కరించాలని కోరారు. గత నెలలో చేసిన సమ్మె కాలానికి జీతం చెల్లించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లి జీతం చెల్లించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు. మున్సిపల్ కార్మికులకు మెరుగైన బీమా సదుపాయం, వేతనాలను యాక్సిస్ బ్యాంక్‌కు మార్చడం వల్ల తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో ఫెడరేషన్ నాయకులు బి ముత్యాలరావు, పి శ్రీనివాసరావు, కె వెంగమ్మ, టి చిన్ని, డి శ్రీధర్‌బాబు, డి పవన్‌కుమార్, డి బాబూరావు, రమేష్, డి కామాక్షి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజినీరింగ్, డిగ్రీ, పిజి విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శులకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి డిగ్రీ, పిజి, ఇంజినీరింగ్ వంటి అనేక కోర్సులు చదువుతున్నారని తెలిపారు. కొన్నేళ్లుగా సకాలంలో ఈ నిధులు విడుదలకాకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాలలను నిర్వహించడం కష్టమవుతున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు కోర్సులు పూర్తి చేసినా సర్టిఫికెట్లు చేతికి రాక నష్టపోతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును, యాజమాన్యాలు కళాశాలల నిర్వహణ అంశాలను దృష్టిలో పెట్టుకుని పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు

- ఏరో స్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, మధురవాడ (విశాఖపట్నం)

రాష్ట్రంలో ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఎపిలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తీసుకువచ్చామని చెప్పారు. విశాఖలోని ఓ హోటల్‌లో భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన ఏరో స్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన లోకేష్ మాట్లాడుతూ... భోగాపురం ఎయిర్ పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు పనిచేస్తోందని అన్నారు. విశాఖ నగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉందని వివరించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుకు రాయలసీమలో రెన్యూ సంస్థ పనులు ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సిఐఐ ఎపి చైర్మన్ జి.మురళీకృష్ణ, ఎపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఇఒ సాయికాంత్ వర్మ, ఎపి ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సిఇఒ కరణ్ బీర్ సింగ్ కల్రా, సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ బెనర్జీ, సయాంట్ ఫౌండర్ చైర్మన్ బివిఆర్.రెడ్డి పాల్గొన్నారు.

ఏరో స్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

అర్థిక సమృద్ధికి ఛార్టెడ్ అకౌంటెంట్లే కీలకం

ప్రభుత్వానికి, ప్రజలకూ మధ్య ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, ఆర్థిక సమృద్ధికీ చార్టెర్డ్ అకౌంటెంట్ల పాత్రే కీలకమని లోకేష్ అన్నారు. పిఎం.పాలెంలోని వి.కన్వెన్షన్‌లో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 'అర్థ సమృద్ధి' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఎలు ఎఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రభుత్వ పరంగా క్రీడాకారులను పోత్సహిస్తామని లోకేష్ అన్నారు. భారత హాకీ లెజెండ్, మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో ఎయు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచానికే ఎపిని క్రీడా రాజధానిగా మార్చాలనేది తమ లక్ష్యమని తెలిపారు. మొదట విద్యావ్యవస్థలో మార్పు తీసుకువస్తామని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖ క్రీడాకారులు పి.గోపీచంద్, ఎంఎస్‌కె.ప్రసాద్, కోనేరు హంపి, సాకేత్ సాయి మైనేని, యర్రాజి జ్యోతి తదితరులను సత్కరించారు.

గోదావరికి వరద ఉధృతి

- భద్రాచలం వద్ద 42.9 అడుగులు
- ధవళేశ్వరం నుంచి 7.40 లక్షల క్యూసెక్కులు విడుదల
- పోలవరం ముంపు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



విఆర్.పురం మండలం శ్రీరామగిరి రోడ్డుపైకి చేరిన గోదావరి నీరు



ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు విడుదలవుతున్న వరద

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎగువున కురుస్తున్న వర్షాలతో గోదావరికి మళ్లీ వరద ఉధృతి పెరిగింది. భద్రాచలం వద్ద 42.90 అడుగుల నీటిమట్టం నమోదైంది. శుక్రవారం రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి నీటి మట్టం చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 10.10 అడుగుల నీటి మట్టానికి చేరుకుంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లను ఎత్తి 7,66,843 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గోదావరి వరద పెరగడంతో పోలవరం ముంపు మండలాలైన విఆర్.పురం మండలంలో శ్రీరామగిరి, రామవరం, అడవి వెంకన్నగూడెం, చింతరేగుపల్లి, తుష్టివారి గూడెం, గుండుగూడెం, కన్నాయిగూడెం, రామవరంపాడు, జల్లివారిగూడెం, వడ్డిగూడెం, వడ్డిగూడెం కాలనీ గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వరదలు వచ్చినప్పుడల్లా మూటాముళ్ళు సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడం, తగ్గినప్పుడు రావడం కష్టతరంగా మారిందని వారు వాపోతున్నారు. ఈ ఏడాది మూడుసార్లు ఇలా వెళ్లి, రావడం వల్ల రూ.ఐదు వేలు వరకూ ఖర్చయిందని ముంపు బాధితులు వాపోయారు. చింతూరు డివిజన్‌లోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటిడిఎ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏలూరు జిల్లా కుక్కునూరు, దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉండటంతో వాగు అవతల ఉన్న గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలేరుపాడు మండలంలో వేలేరుపాడు నుంచి రుద్రంకోట, కొయిదా వెళ్లే మార్గంలోని యడవల్లి వద్ద ఉన్న ఎద్దువాగు కాజ్‌వే మునిగిపోవడంతో కోయిదా, కట్కూరు, కాకిసనూరు, టేకూరు, తాళ్లగొంది, పూచిగొంది తదితర సుమారు 18 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ట గోదావరికి వరద ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి పెద్దఎత్తున నీరు సముద్రంలోకి వదులుతుండడంతో ఆచంట మండలంలోని అయోధ్య లంక గ్రామంలో పల్లపు ప్రాంతాల్లోని లంక భూముల్లోకి వరద నీరు చేరుకుంటుంది. నదిలో నాటు పడవల రాకపోకలను అధికారులు నిషేధించారు. యలమంచిలి మండలంలోని కనకాయలంకాజ్ వే వరద నీటిలో చిక్కుకుంది. పోలవరం ప్రాజెక్టు వద్ద 31.750 మీటర్లు నీటిమట్టం నమోదైంది. ఎగువ నుంచి వస్తున్న 9,06,738 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు.

శ్రీశైలం తొమ్మిది గేట్లు ఎత్తివేత

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతుంది. జురాల నుంచి 1,57,171, సుంకేసుల నుంచి 20,196 క్యూసెక్కులు కలిపి మొత్తం 1,77,367 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్నాయి. బ్యారేజీ తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగున నాగార్జున సాగర్‌కు 2,38,625 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజీకి తగ్గిన వరద

ప్రకాశం బ్యారేజీకి వరద తగ్గుముఖం పట్టింది. బుధవారం 4.50 లక్షల క్యూసెక్కులకు చేరిన వరద గురువారం ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఉదయం 3,98,397 క్యూసెక్కులకు చేరిన వరద సాయంకాలం ఆరు గంటలకు 3,08,833 క్యూసెక్కులకు చేరింది. బ్యారేజీ 69 గేట్లను ఎత్తి 2,96,900 క్యూసెక్కులను సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

ప్రైవేటు వర్సిటీల్లో రాజధాని ప్రాంత విద్యార్థులకు రాయితీలివ్వాలి

- విట్‌కు భూ కేటాయింపులపై సమీక్షించాలి : సిపిఎం

ప్రజాశక్తి - గుంటూరు

రాజధాని ప్రాంతంలో విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రైవేటు యూనివర్సిటీల్లో చదువుతున్న సిఆర్‌డిఎ పరిధి విద్యార్థులకు ఫీజు రాయితీలు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదనంగా చెరొక వంద ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం తాజాగా జిఒ ఇచ్చిందన్నారు. ఇదే యూనివర్సిటీలకు 2016లో వంద ఎకరాల చొప్పున భూములు ఇచ్చిందని గుర్తు చేశారు. అమృత, తదితర యూనివర్సిటీలకు భూములు కేటాయించిందన్నారు. గతంలో ఎకరం రూ.50 లక్షలకు, ఇప్పుడు రూ.2 కోట్లకు ఇచ్చిందని, అయితే ఆర్‌బిఐ సహా, పలు జాతీయ బ్యాంకుల నుండి మాత్రం ఎకరానికి రూ.4 నుండి రూ.5 కోట్లు వసూలు చేసిందన్నారు. తక్కువ రేటుకు భూములు పొందిన యూనివర్సిటీలు స్థానిక ప్రజలకు ఎలాంటి ఫీజు రాయితీలు, హాస్టల్ ఫీజుల్లో రాయితీలు ఇవ్వట్లేదన్నారు. ఇంజనీరింగ్‌కు ఏడాదికి రూ.4 నుండి రూ.6 లక్షలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన కూలీలు లక్షల ఫీజు ఎలా చెల్లించగలని ప్రశ్నించారు. రాజధాని ప్రాంతంలో నివసిస్తున్న వారికి విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని ల్యాండ్ పూలింగ్ హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న యూనివర్సిటీలు స్థానికులకు మాత్రం రాయితీలు ఇవ్వట్లేదని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో, కళాశాలల్లో మెరిట్ ప్రాతిపదికన, రిజర్వేషన్ విధానంలో సీట్లు కేటాయిస్తున్నప్పటికీ విట్, ఎస్ఆర్ఎం లాంటి యూనివర్సిటీలు డీమ్డ్ పేరుతో ప్రభుత్వ నిబంధనలు పాటించట్లేదన్నారు. ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో ప్రైవేట్ యూనివర్సిటీలకు కేటాయించిన భూములపై సమీక్షించాలని కోరారు. భవిష్యత్తులో కేటాయించాలనుకుంటే ప్రజలకు ఉపయోగపడేలా షరతులతో కూడిన కేటాయింపులు చేయాలన్నారు. ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పరిధిలోని 56 మండలాల విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావనారాయణ, కె.నళినీకాంత్, ఇ.అప్పారావు, ఎం.రవి పాల్గొన్నారు.

గిడుగు ఆశయాలను స్మరించుకుందాం

- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గిడుగు వెంకట రామ్మూర్తి ఆశయాలను స్మరించుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం సామాజిక మాధ్యమం ద్వారా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సామాన్యుల వాడుక భాషలో గ్రంథ రచన జరగాలని గిడుగు రామ్మూర్తి ఉద్యమించారని పేర్కొన్నారు. ఆ మహానుభావుని కారణంగానే ఈ రోజు మనం ఎన్నో పుస్తకాలు, పత్రికలను అర్థమయ్యే తెలుగులో చదవగలుగుతున్నామని అన్నారు. మాజీ ఎంపి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు నివాళులర్పించారు. తమ మధ్య కేవలం బంధుత్వం మాత్రమే కాదని, అంతకంటే ఎక్కువగా ఆత్మీయతను, స్నేహాన్ని పంచుకున్నామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకే కాదని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు, నందమూరి అభిమానులకు కూడా ఆత్మీయతను పంచిన మంచి మనిషి హరికృష్ణ అని తెలిపారు. గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి, నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి కార్యాలయంలో నిర్వహించారు.

పోలీసుల దుస్తుల్లోనే నిందితులను అరెస్టు చేయాలి : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకునేప్పుడు పోలీసులు విధిగా యూనిఫామ్ ధరించాలని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేసింది. విధుల్లో ఉండే పోలీసు అధికారులు యునిఫామ్స్ ధరించాలని హైకోర్టు అభిప్రాయపడింది. పోలీసు అధికారులు అని సాధారణ జనం గుర్తించేలా లేకపోతే ఎలాగనే సందేహాన్ని లేవనెత్తింది. ప్రజలు ఎలా గుర్తించగలరని ప్రశ్నించింది. ఇంటెలిజెన్స్ అధికారులు ప్రభుత్వాలకు నివేదికలు ఇవ్వాలనేగానీ సివిల్ దుస్తుల్లో ఉండే పోలీసులు పోలీస్ డ్యూటీ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు డ్రెస్ కోడ్ ఉండదనే పిపి వాదనను తిరస్కరించింది. పోలీస్ మాన్యువల్‌ను అందజేయాలని డిజిపికి ఆదేశాలిస్తామని తెలిపింది. వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా విధులకు ఆటంకం కలిగించి తనపై దాడి చేశారంటూ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసును కొట్టేయాలంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ వై లక్ష్మణరావు శుక్రవారం విచారించారు. పిటిషనర్, అతని అనుచరులు జరిపిన దాడిలో కానిస్టేబుల్ గాయపడ్డారని పిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు యూనిఫామ్‌లో లేకపోవడంపై హైకోర్టు పైవిధంగా చెప్పింది. విచారణను వచ్చే నెల 28కి వాయిదా వేసింది.

'రుషికొండ'పై మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖలోని రుషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్ వినియోగానికి అధ్యయనం చేసి, సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉపసంఘంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని నియమించారు. పర్యాటక, యూత్ అడ్వాన్స్‌మెంట్, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంత్రి వర్గ ఉపసంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రుషికొండ భవనాలను పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

అభివృద్ధి ప్రణాళికలపై చర్చ

- 500 మంది క్రియశీలక సభ్యులతో పవన్ భేటీ
- రెండో రోజు 'రుషికొండ'పై తీర్మానం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

'సేనతో సేనాని' పేరిట విశాఖలోని ఓ హోటల్‌లో జరుగుతున్న జనసేన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు శుక్రవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుండి వచ్చిన క్రియాశీలక పార్టీ సభ్యులతో పవన్ భేటీ అయ్యారు. ఒక్కొక్క నియోజకవర్గం నుంచి పది మంది సభ్యులతో ఆయన పలు అంశాలపై చర్చించారు. అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన చేసే దిశగా ఆ చర్చలు సాగినట్టు నాయకులు తెలిపారు. సమావేశం అనంతరం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండో రోజు సమావేశంలో భాగంగా 500 మంది క్రియాశీలక సభ్యులతో పవన్ సమావేశమయ్యారని తెలిపారు. రుషికొండ నిర్మాణాలను వాడుకలోకి తెచ్చే విధంగా నిర్ణయం చేయాలని తీర్మానం చేశామన్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విశాఖలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు ప్రాంగణంలో సభ ఉంటుందని, అందులో సుమారు 15 వేల మంది జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

రుషికొండ భవనాల పరిశీలన

రుషికొండ వద్ద గత ప్రభుత్వం నిర్మించిన భవనాలను పవన్ శుక్రవారం ఉదయం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడు బ్లాక్‌లకు నాలుగు మాత్రమే కట్టారని, రూ.454 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. జగన్ నివాసం ఉండటానికే వీటిని కట్టారన్నారు. వీటిని టూరిజం కింద ఏం చేయాలన్నది ఆలోచిస్తున్నామని తెలిపారు.

టిటిడి బాండ్ల కుంభకోణంపై విచారణ

- సిఎంకు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతి జిల్లా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో 2019-24 మధ్య జరిగిన టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విచారణ జరపాలని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో అనేక మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో 2019-24 మధ్య కాలంలో వందల కోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని తెలిపారు. జరిగిన మోసం, అవినీతి గురించి అనేక ఆధారాలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో తిరుపతిలో భారీ ఎత్తున టిడిఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందని, దీనికి ఒక రాష్ట్రస్థాయి అధికారి అని తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారని వివరించారు. ఈ బాండ్ల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని, దీనికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. భూమన ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారు, అతను ఆరోపించిన కీలక అధికారి ఎవరు, ఆమె పాత్ర ఎంత అనే దానిపై దర్యాప్తు జరిపించాలని తెలిపారు. జరిగిన నష్టాన్ని వారి నుంచి రాబట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కుప్పం చేరుకున్న చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, కుప్పం

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం 6.40 గంటలకు తుంశీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ప్రభుత్వ విప్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు ఎంఎల్‌ఎ వి.ఎం.థామస్, డిఐజి షెముషి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలు, జెసి జి.విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, చిత్తూరు, చంద్రగిరి, పలమనేరు, పూతలపట్టు, ఎంఎల్‌ఎలు గురజాల జగన్ మోహన్, పులివర్తి నాని, ఎన్.అమరనాథ్ రెడ్డి, కె.మురళి మోహన్, ద్రవిడ యూనివర్సిటి విసి దొరస్వామి నాయుడు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

విశాఖ ప్రజలకిచ్చిన వాగ్దానాలపై సిఎం, డిప్యూటీ సిఎం ప్రకటన చేయాలి

- వామపక్ష పార్టీల ధర్నా

విశాఖలో ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశాఖ ప్రజలకిచ్చిన ప్రధాన వాగ్దానాలపై విశాఖ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటన చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహమాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విశాఖ, విజయనగరం ఏరియా కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు జిల్లా కార్యదర్శి కె దేవసహాయం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా కాపాడతామని, సొంత గనులు సాధిస్తామని, లాభాల బాట పట్టిస్తామని, నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని, యువతకు ఉపాధి పెంపుతామని చంద్రబాబు, పవన్ కల్యాణ్ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇఒఐ పేరుతో విశాఖ ఉక్కులోని కీలక విభాగాలను 46 ముక్కలు చేసి ప్రైవేటీకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టేందుకు సొంత గనులు అవసరమన్నారు. ఆ విషయాన్ని విస్మరించి విశాఖ ఎంపి, రాష్ట్రంలోని టిడిపి ఎంపిలు విశాఖ ఉక్కు కోసం కాకుండా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని కేంద్ర ఉక్కు మంత్రిని కోరడం విశాఖ ప్రజలను దగా చేయడమేనని తెలిపారు. ప్లాంట్‌లో కార్మికులు ఎక్కువైపోయారని అబద్ధ ప్రకటనలు చేసి, నైపుణ్యం కలిగిన ఐదు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను చట్ట విరుద్ధంగా తొలగించారన్నారు. వారి స్థానంలో ఇతర రాష్ట్రాల నుండి కొత్త కార్మికులను నియమిస్తున్నారని, దీనిని ఆపాలని డిమాండ్ చేశారు. కొండలను, పర్యావరణాన్ని, ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని హామీనిచ్చి, విశాఖ సాగర తీరంలో సిఆర్‌జడ్ నిబంధనలకు తిలోదకాలిచ్చి సుమారు 14 ఎకరాల భూమిని విదేశీ ప్రయివేట్ సంస్థ లూలూకు కట్టబెట్టారని అన్నారు. ఆ భూ కేటాయింపులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలకొట్టాలని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు పిలుపునిచ్చి, అధికారం చేపట్టాక అవే అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎస్ వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఆర్‌కెఎస్‌వి కుమార్, బి జగన్, పి మణి, వి కృష్ణారావు, ఎం మన్మధరావు, క్షేత్రపాల్‌రెడ్డి, కె వనజాక్షి, ఎస్‌కె బేగం, బి ఈశ్వరమ్మ, పి పైడిరాజు, ఎం సుబ్బారావు, కె పుష్పలత, బి నాగభూషణం, వై కొండయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట రైతులు, కౌలురైతుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు, కౌలు రైతులు ధర్నా చేశారు. ఏపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాల గురునాధం, తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. జిల్లాలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. నేటి వరకు అధికార యంత్రాంగం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కలిసి నిర్వహించిన ఐఏబి సమావేశంలో 3.5 లక్షల ఎకరాల సాగుకు నీరు అందించగలమని, రైతులు వరినాట్లు వేసుకోవాలని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో పేద రైతులు, కౌలు రైతులు తమ కష్టంతో వరి నాట్లు వేశారన్నారు. దాదాపు పది లక్షల పుట్లు (850 కిలోలు.. ఒక పుట్టి) ధాన్యం మార్కెట్లోకి రాబోతున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం బాధాకరమన్నారు. త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల పంటకు మద్దతు ధర అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు, కౌలు రైతులను సమీకరించి పెద్ద ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం పుల్లయ్య, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, పూడిపర్తి జనార్ధన్, కందారపు శేషయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం

- సిఎస్ విజయానంద్
- సచివాలయంలో ఆర్‌ఒ ప్లాంటు ప్రారంభం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని దశలవారీ అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. ఈ నెల 15 నుంచి సచివాలయంలో ఈ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సిఆర్‌డిఎ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆర్‌ఒ ప్లాంట్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చే ఏడాది పర్యావరణ దినోత్సవం రోజైన జూన్ 5 నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్, గాజు సీసాల్లోనే మంచినీరు తాగాలని ఉద్యోగులందరికీ ఉచితంగా స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. బయటి నుంచి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సచివాలయంలోని ప్రతి భవనం, అసెంబ్లీ భవనంలో 1000 లీటర్ల సామర్ధ్యం గల 8 ఆర్‌ఒ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్లాంట్లలో గ్లాస్ బాటిలింగ్ ప్లాంటు ఏడు ప్రామాణిక దశల ద్వారా నీటిని నింపే ప్రక్రియ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, జిఎడి ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాలను ఎస్‌సిలుగా గుర్తించాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బేడ బుడగ జంగాలను ఎస్‌సిలుగా గుర్తించి, జాబితాలో చేర్చాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గెజిట్‌లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై కూటమి నాయకులు ఒత్తిడి తీసుకురావాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1956లో ఎస్‌సిల జాబితాలోనే బేడ బుడగ జంగాలు ఉన్నారని, జాబితా నుంచి వీరిని తొలగించడం అన్యాయమని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై తీర్మానం చేసి కేంద్రానికి పంపినా, వెనక్కి పంపించడానికి కారణాలు తెలుసుకుని తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది మనువాద మతోన్మాద చర్యగా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా, ఉద్యోగ, సంక్షేమ పథకాలు బేడ, బుడగ జంగం వారికి అందించాలని కోరారు. వీరికి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని, విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు.

చంద్రబాబు సేవకే జనసేనాని పరిమితం

- వైసిపి నేత పోతిన వెంకట మహేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం చంద్రబాబు సేవకే జనసేనాని పరిమితమయ్యారని, ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని వైసిపి నేత పోతిన వెంకట మహేష్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్ జనసేనను టిడిపికి అమ్మేశారని ఆరోపించారు. 15 ఏళ్ల పాటు చంద్రబాబు పల్లకీ మోసేవారిగానే జనసేన నాయకులు ఉంటారని విమర్శించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేల్లోనే పవన్‌పై అంసతృప్తి వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. సుగాలి ప్రీతి ఘటనను పవన్ రాజకీయంగా వాడుకున్నారని, ఆ కుటుంబానికి వైఎస్ జగన్ హయాంలోనే న్యాయం జరిగిందని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉండి దోషులను పట్టుకోలేని అసమర్ధతతో ప్రభుత్వం ఉందని విమర్శించారు.

పట్టాలు తప్పిన గూడ్స్

- నిలిచిన నలభై రైళ్ల రాకపోకలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాయపూర్ నుంచి విశాఖ పట్టణం పోర్టుకు బియ్యం లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో విజయనగరం రైల్వేస్టేషన్ దాటుతుండగా ఎత్తు బ్రిడ్జి సంతకాలు వంతెన కింద పట్టాలు తప్పడంతో మూడు బోగీలు తిరగబడ్డాయి. ఇదే సమయంలో ఒక ఎలక్ట్రికల్ పోల్‌కు బోగీ తగలడంతో ఆ స్తంభం విరిగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విజయనగరం రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే సుమారు 40 రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లే (రైలు నెంబరు 67288) పాసింజర్, విశాఖపట్నం నుంచి విజయనగరం వచ్చే (67289)రైలు, పలాస నుంచి విశాఖపట్నం వెళ్లే 67290 నెంబరు గల రైలు, విశాఖపట్నం- కోరాపూర్ (58538), కోరాపుట్‌నుంచి విశాఖపట్నం (58537) పాసింజర్ రైళ్లను రైల్వే అధికారులు రద్దు చేశారు. పట్టాలు తప్పిన బోగీలను రైల్వే అధికారులు క్రేన్ల సహాయంతో పక్కకు నెట్టేందుకు చర్యలు చేపట్టారు. బోగీల్లో ఉన్న బియ్యం బస్తాలను కళాసీలతో బయటకు దింపించారు. ఒక బోగీ తలుపులు తెరుచుకోపోవడంతో జెసిబి సాయంతో తలుపులు బద్దలుకొట్టి బస్తాలను బయటకు తీశారు. మరోపక్క అధికారులు ట్రాక్ పునరుద్ధరణకు చర్యలు చేపడుతూనే గూడ్స్ రైలు పట్టాలు తప్పడానికి కారణాలను తెలుసుకునేందుకు ట్రాక్‌ను పరిశీలించారు. గూడ్స్ తిరగబడిన సుమారు 25 అడుగుల దూరంలో ట్రాక్ జాయింట్ వద్ద పట్టా విరిగిపోవడాన్ని గుర్తించారు. ట్రాక్ పునరుద్ధరణ పనులను రైల్వే అధికారులు శరవేగంగా చేపట్టారు. సంఘటనా స్థలాన్ని డిఆర్‌ఎం లలిత్‌బోరా, విజయనగరం స్టేషన్ మాస్టర్ ఎస్‌బివి రావు పరిశీలించారు. సాయంత్రం 4.30 గంటల నుంచి ప్రమాదం జరిగిన ట్రాక్ మినహా మిగతా ట్రాక్‌ల మీదుగా రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

‘జనాభా’ అభిప్రాయ సేకరణ అటకెక్కింది!

- అయినా త్వరలోనే పాలసీ ప్రకటన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

జనాభా పెరుగుదల అంశంపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ దాదాపుగా అటకెక్కినట్టుగానే కనిపిస్తోంది. సర్వే పూర్తయినా కూడా ఆ వివరాలను బయటపెట్టేందుకు ప్రభుత్వం ఇష్టపడడం లేదు. అయినప్పటికీ దీనిపై ఒక పాలసీని విడుదల చేయాలని మాత్రం జోరుగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పాలసీని తయారుచేస్తారా, లేక తాము అనుకున్నట్లుగానే పాలసీ రూపకల్పన ఉంటుందా అన్నది చూడాల్సి ఉంది. రాష్ట్రంలో జనాభా పెంచాల్సిన అవసరం ఉందని భావిస్తున్న ప్రభుత్వం దీనిపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు జూన్ నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు సర్వే నిర్వహించింది. వివిధ కారణాల వల్ల జూలైలోనే పూర్తి కావాల్సిన ఈ సర్వేను ఆగస్టు వరకు కొనసాగించారు. దీనిపై ముందుగా వివిధ వర్గాల నిపుణులను ఆహ్వానించి ఒక సెమినార్‌ను కూడా నిర్వహించారు. అందులో కూడా కొన్ని

సూచనలు, సలహాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రజల నుంచి కూడా అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యేకంగా ఒక యాప్ తయారుచేసి క్యూఆర్ కోడ్‌తో, మొబైల్ ఫోన్ల ద్వారా సంక్షిప్త సమాచారంతో వివరాలు సేకరించారు. ఈ సర్వే పంద్రాగస్టు నాటికే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు.

అయితే ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను మాత్రం బయటకు వెల్లడించేందుకు సుముఖత చూపించడం లేదు. వాస్తవానికి ప్రజల నుంచి అనేక కీలక సూచనలు వచ్చినట్లు ఆఫ్ ది రికార్డుగా ఒక అధికారి వ్యాఖ్యానించారు. కొన్ని సలహాలు ప్రభుత్వానికి ఆర్థిక భారం కలిగించేవిగా ఉన్నాయని చెబుతున్నారు. ఉద్యోగాల కల్పన, ఆరోగ్యం, విద్యవంటి అనేక అంశాలను ఆచరణలోకి తీసుకువస్తేనే ఎక్కువ మంది సంతానాన్ని కనేందుకు ప్రజలు మొగ్గు చూపే పరిస్థితి ఉంటుందని కూడా ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇక పెరిగే వృద్ధులను రక్షించేందుకు కూడా భారీగానే వ్యయం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇటువంటి కీలక అంశాలు ఉండడం వల్లనే ఈ సర్వే నివేదికను బయట పెట్టకుండా జాగ్రత్త వహిస్తున్నారని సమాచారం.

త్వరలోనే పాలసీ

మరోవైపు జనాభా పెరుగుదలపై సుమారుగా సెప్టెంబర్‌లోనే ఒక పాలసీ తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిసింది. వాస్తవానికి ఆగస్టులోనే పాలసీ తీసుకురావాలని నిర్ణయించినప్పటికీ, సర్వేలో జాప్యం కారణంగా సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు అధికారులు చెబుతున్నారు. పాలసీలో ఏయే అంశాలను పొందుపరుస్తారు, ప్రజలకు ఎటువంటి హామీలను ఇస్తారు అన్నది వేచి చూడాల్సిందే.

జుమ్లా జిడిపి!

ఆర్‌బిఐ, ఐఎంఎఫ్ అంచనాల కంటే ఎక్కువ

అధిక ధరాఘాతంతో ప్రజల ఆదాయాలు క్షీణించిన క్యూ1లో 7.8 శాతం పెరుగుదల

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

దేశంలో అధిక ధరలతో ప్రజల ఆదాయాలు తగ్గిపోయాయి. ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే వాహన అమ్మకాలు అమాంతం పడిపోయాయి. డిమాండ్ లేక తయారీ రంగం వెలవెల పోతుండటంతో పారిశ్రామికోత్పత్తి నేలచూపులు చూస్తోంది. అయినప్పటికీ.. భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) పరుగులు పెట్టడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, రేటింగ్ ఏజెన్సీల అంచనాలు మించి వృద్ధి చోటుచేసుకుందని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించిన రిపోర్ట్ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అంకెలేగా వేసెయ్యి.. అన్నట్లుగా మోడీ సర్కార్ గణాంకాలు ఉండటం విశేషం.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో భారత జిడిపి 7.8 శాతం పెరిగిందని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది గడిచిన ఐదు త్రైమాసికాలలోనే అత్యధికమని తన రిపోర్ట్‌లో పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 6.5 శాతం జిడిపి నమోదైందని గుర్తు చేసింది. గడిచిన జూన్ త్రైమాసికంలోనూ అదే విధంగా 2025-26 పూర్తి ఏడాదిలోనూ భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని ఈ నెల ప్రారంభంలో జరిగిన మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) సమావేశంలో ఆర్‌బిఐ అంచనా వేసింది. దీంతో పోల్చితే భారీగా పెరగడం విశేషం. “2025-26 జూన్ త్రైమాసికంలో స్థిర ధరల వద్ద జిడిపి 7.8 శాతం పెరిగి రూ.47.89 లక్షల కోట్లుగా నమోదయ్యింది. 2024-25 ఇదే త్రైమాసికంలో జిడిపి రూ.44.42 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది.” అని కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది.

రంగాల వారీగా..

గడిచిన జూన్ త్రైమాసికంలో వ్యవసాయ రంగం 3.7 శాతం పెరిగింది. ఈ రంగం గతేడాది ఇదే త్రైమాసికంలో 1.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదే సమయంలో గనుల రంగం 6.6 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన త్రైమాసికంలో 3.1 శాతానికి మందగించింది. క్రితం క్యూ1లో తయారీ రంగం 7.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో 7.6 శాతంగా ఉంది. 2025-26 జూన్ త్రైమాసికంలో వాణిజ్యం, హోటల్స్, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్స్, సర్వీసెస్ రంగాలు 8.6 శాతం పెరిగాయి. ఈ రంగాల వృద్ధి గతేడాది క్యూ1లో 5.4 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్ 6.6 శాతం పెరగ్గా.. గడిచిన క్యూ1లో ఏకంగా 9.5 శాతం పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. క్రితం జూన్ త్రైమాసికంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ రంగాలు 9.8 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఈ రంగం గతేడాది ఇదే త్రైమాసికంలో 9 శాతం పెరుగుదలను చూపింది. గడిచిన త్రైమాసికంలో కేంద్ర ప్రభుత్వ మూలధన వ్యయం 52 శాతం పెరగడం వృద్ధికి ప్రధాన మద్దతును అందించిందని గణాంకాల శాఖ పేర్కొంది. నిర్మాణ, వ్యవసాయ రంగాలు మెరుగైన ప్రగతిని కనబర్చాయని తెలిపింది.

ఊహకందని వృద్ధి నిజమేనా?

ప్రజల ఆదాయాల్లో పెద్ద మార్పు లేదు. డిమాండ్ లేక తయారీ రంగం వెలవెలబోతోంది. కొనుగోళ్లతో స్థబ్దత చోటు చేసుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)తోపాటు గడిచిన జూన్ త్రైమాసికంలో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల స్వయంగా చెప్పారు. భారత వృద్ధి 6.3 శాతంగా ఉండొచ్చని ప్రపంచ బ్యాంక్, 6.4 శాతానికి పరిమితం కావొచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా వేశాయి. అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పి) భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. జూన్ త్రైమాసికంలో భారత జిడిపి 6.3-7 శాతంగా ఉండొచ్చని ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన పోల్‌లో 14 మంది ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. ఈ అంచనాలకు మించి ఊహకందని స్థాయిలో కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ 7.8 శాతం వృద్ధిని ప్రకటించి మొత్తం నిపుణులు, పరిశ్రమ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

తిరోగమనంలో పారిశ్రామికోత్పత్తి..?

దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ, సిమెంట్, స్టీల్, ఎరువులు తదితర ఎనిమిది రంగాల ఉత్పత్తి ఇటీవల పడక వేశాయని స్వయంగా ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో ఈ రంగాలు కేవలం 1.6 శాతం పెరుగుదలకు పరిమితమయ్యాయి. 2024 జూన్ మాసంలో ఈ రంగాలు 6.3 శాతం శాతం పెరుగుదలను నమోదు చేయగా.. 2025 జూన్‌లో ఏకంగా 2 శాతానికి క్షీణించాయి. మొత్తం పారిశ్రామికోత్పత్తి సూచీలో ఈ ఎనిమిది కీలక రంగాల వాటా ఏకంగా 40.27 శాతంగా ఉందంటే వీటి ప్రాధాన్యత స్పష్టం అవుతోంది. ఈ ఏడాది జూన్‌లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ఏకంగా 1.5 శాతానికి పతనమై 10 నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యిందని సర్కార్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. 2025-26 ఏప్రిల్ నుంచి జూన్ త్రైమాసికంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 2 శాతానికి పరిమితమైంది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 5.4 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో వాహన అమ్మకాలు 5.1 శాతం క్షీణించి 60,74,874 యూనిట్లకు పరిమితమయ్యాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మానుఫాక్చరర్స (సియోమ్) ఇటీవల వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థ ప్రగతికి పారిశ్రామికోత్పత్తి సూచీ గీటురాయి. డిమాండ్‌కు వాహన పరిశ్రమ అమ్మకాలు కొలబద్దగా భావించవచ్చు. అలాంటి రంగాలు ఓ వైపు ప్రతికూలతను ఎదుర్కొంటుండగా, మరోవైపు జిడిపి పరుగులు పెడుతోందన్న మోడీ సర్కార్ జూమ్లా గణాంకాలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి.

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)

కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటన విశాఖ నగరంలోని ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు వద్ద నడిరోడ్డుపై శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు కథనం ప్రకారం... ఆరిలోవ ప్రాంతానికి చెందిన పుట్టా చిన్నారావు (40) తోటగరువులోని క్యాటరింగ్ సంస్థలో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నారు. వచ్చిన ఆదాయంలో కుటుంబ పోషణకు తగినంత ఇవ్వకపోవడంతో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆ సమయంలో తాను చనిపోతానని బెదిరించేవాడని చిన్నారావు భార్య తెలిపారు. శుక్రవారం ఉదయం తాను చనిపోతానని కుటుంబ సభ్యులతో చెప్పి ఆరిలోవ చివరి బస్టాప్ వద్ద తన ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే మంటలను ఆర్పారు. అప్పటికే చిన్నారావు అపస్మారక స్థితిలోకి వెళ్లారు. దీంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ

ప్రజాశక్తి - తాడేపల్లి (గుంటూరు జిల్లా)

అమరావతి ఎక్స్‌ప్రెస్‌లో గురువారం రాత్రి చోరీ జరిగింది. రైలు గుంటూరు జిల్లా మంగళగిరి దాటి విజయవాడ వెళుతుండగా అర్ధరాత్రి సమయంలో కృష్ణ కెనాల్ జంక్షన్ (తాడేపల్లి) వద్ద ఎస్3-1 బోగీలో దొంగలు జొరబడ్డారు. అప్పటికే ప్రయాణికులు నిద్రిస్తుండగా ఒక మహిళ బ్యాగ్‌ను దుండగులు లాక్కుని పారిపోయారు. బ్యాగులో బంగారు గొలుసు, మొబైల్ ఫోన్, ఉన్నట్టు బాధితురాలు ఆర్‌పిఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరు ఆర్‌పిఎఫ్ పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టినట్టు రైల్వే అధికారులు తెలిపారు.

ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు ఎన్‌డిఎ కుట్ర

- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

30 రోజులు జైల్లో ఉంటే పదవిని వదులుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు ఉద్దేశించిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ విమర్శించారు. గుంటూరులో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మోడీ, అమిత్ షా ఇరువురు కలిసి తీసుకొచ్చిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ప్రతిపక్షాలను సర్వనాశనం చేసేందుకేనని విమర్శించారు. ఎన్‌డిఎ పార్టీలకు ఇష్టం లేని పాలకులను ఏదో కేసులో ఇరికించి జైలు పాలు చేసి ఆ ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా ఈ బిల్లు ఉందన్నారు. ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు ప్రతిరోజూ ధర్నాలు చేస్తుంటారని, 30 రోజులు జైల్లో పెట్టితే, చట్టసభలకు ప్రాతినిత్యం కోల్పోవాలా? అని ప్రశ్నించారు. దేశంలో పది మంది ముఖ్యమంత్రులపై కేసులున్నాయన్నారు. చంద్రబాబు నాయుడుపై కూడా 10 కిపైగా కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. తాము తప్ప దేశంలో ఇతర పార్టీల వారు ఎవరూ ఉండకూడదని మోడీ, అమిత్ షా ద్వయం ఈ బిల్లును ప్రతిపాదించిందని విమర్శించారు. మహిళా ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మిపై వైసిపి నాయకులు చేసిన ఆరోపణలు సరికాదన్నారు. ఒక మహిళ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావించే హక్కు ఆ పార్టీ నాయకులకు లేదన్నారు.

కేంద్రానికి ఎల్‌ఐసి రూ.7,324 కోట్ల డివిడెండ్

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఎల్‌ఐసి కేంద్రానికి భారీ డివిడెండ్‌ను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను రూ.7,324.34 కోట్ల విలువ చేసే చెక్కును శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎల్‌ఐసి సిఇఒ, ఎండి ఆర్ దొరైస్వామి అందజేశారు. ఈ సమావేశంలో ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నాగరాజు, సంయుక్త కార్యదర్శి పర్షాంత్ కుమార్ గోయల్, ఎల్‌ఐసి మేనేజింగ్ డైరెక్టర్లు సత్ పాల్ భానూ, దినేష్ పంత్, రత్నాకర్ పట్నాయక్ పాల్గొన్నారు. 69 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎల్‌ఐసి 2025 మార్చి 31 నాటికి రూ.56.23 లక్షల కోట్ల ఆస్తి విలువను కలిగి ఉంది.

టాటా కొత్త వింగర్ ప్లస్ ఆవిష్కరణ

ముంబయి : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ 9 సీటర్లతో కూడిన కొత్త టాటా వింగర్ ప్లస్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.20.60 లక్షలుగా ప్రకటించింది. ఇది వ్యాన్ స్టాఫ్ ట్రాన్స్‌పోర్టేషన్, ట్రావెల్, టూరిజం సెగ్మెంట్‌కు కోసం రూపొందించినట్లు ఆ సంస్థ తెలిపింది. “వింగర్ ప్లస్ ప్యాసింజర్లకు ప్రీమియం అనుభవం, ఫ్లీట్ ఆపరేటర్లకు వాల్యూ ప్రొపోజిషన్ అందిస్తుంది. సెగ్మెంట్ లీడింగ్ ఎఫిషియెన్సీ, తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాన్ని అందిస్తుంది. స్టాఫ్ ట్రాన్స్‌పోర్ట్ నుండి టూరిజం వరకు భారత మొబిలిటీ డైవర్సిటీకి సరిపోతుంది.” అని టాటా మోటార్స్ కమర్షియల్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ ఎస్ తెలిపారు.

వరల్డ్ లీడర్స్ సమ్మిట్‌లో ఎపి శాట్ ఎమ్‌డి శ్రీకాంత్‌కు పురస్కారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ప్రకటించిన పురస్కారాల్లో పబ్లిక్ ట్రాన్స్‌ఫరెన్సీ, గవర్నెన్సీ లీడర్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటి అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ (ఎపి శాట్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ గొన్నాబత్తుల ఎంపికయ్యారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఈ నెల 31న ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఎపి శాట్ ఎమ్‌డిగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో ఆయన కృషి చేశారని ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రపంచంలో వ్యవస్థలను నడిపే నాయకుల్లో సమర్ధత, ప్రతిభ, సరికొత్త విధానాలు, సాంకేతికత వినియోగం, పారదర్శకత, సామాజిక ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ఈ అవార్డులు ప్రకటించినట్లు పేర్కొంది. ఉపాధి హామీ పథకంలో జీవన భద్రత కల్పించేందుకు వినియోగించే రూ.వేలకోట్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూసేలా సోషల్ ఆడిట్ వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రాష్ట్రాన్ని సోషల్ ఆడిట్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపారని పేర్కొంది.

సంపాదకీయం

అడవి బిడ్డల ఆగ్రహం

విద్యుత్ ప్రాజెక్టుల సాకుతో ఆదివాసీల బతుకులను జలసమాధి చేసే పంప్డ్ హైడ్రో పవర్ ప్రాజెక్టులకు అడ్డగోలుగా అనుమతులిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అడవిబిడ్డల ఆగ్రహం గమనించి ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం ఉత్తమం. 'అలుగుటయే ఎరుంగని...' అన్న రీతిలో అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ పరిధిలోని 14 గ్రామాల ఆదివాసీలు ఒక్కటై గురువారం గొంతెత్తిన తీరు అభినందనీయం. జుంబువలస జంక్షన్‌లో భారీ బహిరంగ సభ, అనంతరం విల్లంబులతో ర్యాలీ నిర్వహించి 'ఆదివాసీల జోలికొస్తే ఖబడ్దార్' అంటూ పెద్ద పెట్టున నినదించడం వారి ఆగ్రహానికి ప్రతిరూపం మాత్రమే! హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలని ఆ బహిరంగ సభలో తీర్మానించారు. ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పీసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వేల ఎకరాల అటవీ, జిరాయితీ భూములను కేటాయించడాన్ని తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల జీవనోపాధి, పచ్చని అడవులు, సాగు భూములను నాశనం చేసే ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తేల్చిచెప్పారు. కంపెనీల లాభాల కోసం గిరిజనుల ప్రాణాలను బలి తీసుకుంటారా? అంటూ ప్రశ్నించారు. ఇటువంటి ప్రతికూల వాతావరణంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి మజ్జివలస గ్రామంలో గురువారం నిర్వహించాలని ప్రతిపాదించిన ప్రజాభిప్రాయ సేకరణ సభను అధికారులు వాయిదా వేయడం వేడి చల్లార్చడానికా లేక ఆదివాసీలను ఏమార్చి గుట్టుచప్పుడు కాకుండా తమ పని తాము చేసుకుపోవడానికా తెలియాల్సివుంది.

స్థానిక ఆదివాసీల అభిప్రాయం అడగకపోవడం, సమ్మతి లేకుండా సర్వేలు జరపడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేగాక రాజ్యాంగ ప్రసాదితమైన ఐదవ షెడ్యూల్ హక్కులను భంగపర్చడమే అవుతుంది. గ్రామసభలే నిర్వహించకుండా ప్రాజెక్టుల కోసం సర్వే చేయడం వంటి చర్యలకు పూనుకోవడం పీసా చట్ట ఉల్లంఘనే! చట్టాలను కాపాడి, ఆదివాసీలను రక్షించవలసిన ప్రభుత్వమే కార్పొరేట్ల కోసం వాటిని కాలరాయడం తగని పని. ఆదివాసీలను అడవి నుంచి గెంటివేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలి. పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు ప్రాంతంలో హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు విడుదల చేసిన జీఓ 51ను రద్దు చేయాలన్న ఆదివాసీల డిమాండ్‌ను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత. అదాని, నవయుగ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిచ్చి గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా సర్వేలు చేసి రాళ్లను పాతుతోందని, వీటిని విరమించుకోకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించడంతోపాటు సర్వే రాళ్లను పగులగొట్టాలని సభలో ఆదివాసీలు పిలుపునిచ్చారు. ఇటువంటి నేపథ్యంలో సర్కారు పట్టుదలకు పోతే శాంతి భద్రతల సమస్య కూడా తలెత్తవచ్చు. అలాంటి స్థితి ఏర్పడడానికి ప్రభుత్వమే కారణం అవుతుంది.

ఆదివాసీ ప్రాంతాలను అక్కడి సహజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం ప్రయత్నిస్తూనే వున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని, వన్యప్రాణి సంరక్షణ చట్టాలేగాక పర్యావరణ పరిరక్షణ చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగారుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలోని అటవీ ఉత్పత్తులను కార్పొరేట్లకు అప్పగించడానికి, టూరిజం పేరిట స్థిరాస్తులు కొల్లగొట్టడానికీ మార్గం సుగమం చేస్తూ ఒప్పందాలు గావిస్తోంది. షెడ్యూల్ ప్రాంతంలోని ఉద్యోగాలు వంద శాతం స్థానిక గిరిజనులకే ఇవ్వాలన్న జీఓ నెంబర్ 3ను పునరుద్ధరిస్తామన్న హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదు. మెగా డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ ఊసే లేదు. మరోవైపు కొండ కొమ్మున నివసించే ఆదిమ తెగ ఆదివాసీల (పివిటిజి) సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. గిరిజన సమస్యలు పరిష్కరించి వారికి ఊరటనివ్వవలసిన ప్రభుత్వం ఆ పని చేయకుండా వారి భూములను గుంజుకోవడానికి ఆవాసాల నుండి గెంటివేయడానికి పూనుకోవడం క్షంతవ్యం కాదు. ప్రభుత్వం ఆదివాసీలకు హాని కలిగించే చర్యలను విడనాడాలి. ఆదివాసీల ఆగ్రహానికి కారణమైన పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులను విరమించుకోవాలి.

మంచి మాట



మన ముందు ...కష్టపడి ఉత్పత్తి చేసే వారున్నారు. కానీ వారు ఉత్పత్తి చేసిన ఫలాలు వారికి అందడం లేదు. మనకు కనిపిస్తున్న పెట్టుబడిదారీ అరాచకమే నేడు జరుగుతున్న అనర్థాలన్నిటికీ మూలం.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త

వ్యాఖ్య

ప్రతీకార చర్యకు రాజ్యాంగ బద్ధతా?

పార్లమెంటు వర్షాకాల సమావేశాల చివరి రోజు ప్రజలను, వారి ప్రతినిధులను తీవ్ర షాక్‌కు గురిచేసింది. ప్రజల ప్రాథమిక ఓటు హక్కును పెద్దయెత్తున తారుమారు చేశారన్న ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టించిన ఈ సెషన్‌లో ఆఖరి రోజు సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఒక రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం నివ్వెరపరచింది. రాజ్యాంగ సవరణ (130వ సవరణ) బిల్లు-2025 కొన్ని సాధారణ సూత్రీకరణలను, అలాగే కేంద్ర పాలిత ప్రాంతాల్లోని నిర్దిష్ట పరిస్థితిని కలిగివుంది. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు వల్ల ఉత్పన్నమయ్యే రాజ్యాంగ, చట్టపరమైన ప్రశ్నలు ఈ సంచికలోనే మరో చోట సవివరంగా విశ్లేషించారు. అయితే, ఈ రాజ్యాంగ సవరణ బిల్లు రూపకల్పనలో రాజకీయ అంశాన్ని పరిశీలించడం ముఖ్యం. ఎందుకంటే, ఈ రాజ్యాంగ సవరణను ఆమోదించే ప్రక్రియ గురించి కనీస పరిజ్ఞానం ఉన్న ఏ పౌరునికైనా ఇది అత్యంత దారుణమైన చర్య అని ఇట్టే అర్థమవుతుంది.

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడం కోసం పాలక పక్షానికి పార్లమెంటు ఉభయ సభల్లో ఒక్కొక్క దానిలో మూడింట రెండొంతుల మెజార్టీ అంటే హాజరైన సభ్యుల్లో సగానికి మించి సభ్యుల మద్దతు కావాలి. ఉభయ సభల్లో ఉన్న ప్రస్తుత బలాబలాల పొందిక, సంఖ్యాబలం గురించి ఏమాత్రం అవగాహన ఉన్నా ఈ బిల్లు ఆమోదం పొందడం అసాధ్యమని ఇట్టే చెప్పేయొచ్చు. ఎప్పటికీ ఆమోదించబడని ఈ బిల్లును ఎందుకింత హడావుడిగా ప్రవేశపెట్టారు? అనే ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. దీనికి ప్రభుత్వం తనదైన శైలిలో సమాధానమిస్తూ, ఇది 'ప్రజల ప్రయోజనాలు, సంక్షేమం, సుపరిపాలన'ను మెరుగ్గా పరిరక్షించేందుకేనని చెప్పింది. 'రాజ్యాంగ నైతికత'ను మరింత మెరుగైన స్థితికి తిరిగి తీసుకెళ్తానని వారు చెప్పినప్పుడు నిజంగానే అది చాలా విడ్డూరంగా అనిపించింది. వారు చేసిన గంభీరమైన ప్రకటనలు ఈ అంశాల్లో ప్రభుత్వ గత రికార్డును పరిశీలించక తప్పని స్థితికి నెట్టాయి. గతంలో ఈ ప్రభుత్వమే మనీ లాండరింగ్ యాక్ట్ (పి.ఎం.ఎల్.ఎ)కి ఒక సవరణ చేసింది.



PEOPLE'S DEMOCRACY

పి.ఎం.ఎల్.ఎ ఈ కొత్త రూపం ఆమోదం తరువాత దేశం చాలా వికృతాలను చూసింది. ముఖ్యమంత్రులతో సహా ముఖ్యమైన ప్రతిపక్ష నాయకులపై దీనిని అనేక సార్లు ప్రయోగించారు. పి.ఎం.ఎల్.ఎ లోని కొత్త నిబంధనల కింద ఆరు నెలలకు పైగా వారిని కటకటాల వెనక ఉంచారు. ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ), హేమంత్ సోరెన్ (జార్ఖండ్) లకు సంబంధిత హైకోర్టులు ఈ అభియోగాల నుంచి తరువాత విముక్తి ప్రసాదించాయి. ఈ ప్రతిపాదిత 130వ రాజ్యాంగ సవరణ గనుక అమలులో ఉంటే ఈ ఇద్దరు వ్యక్తులు కచ్చితంగా పదవిని కోల్పోయేవారు. తన మాట వినని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను అదే పనిగా కేంద్ర ప్రభుత్వం వెంటాడే సంగతి అలా ఉంచితే, ప్రతిపక్ష ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రభుత్వం కంటి చూపుతో బెదిరించి లొంగదీసుకుని, వారిని బిజెపి లోకి ఫిరాయించేలా చేసేందుకు తనదైన మార్గాన్ని అనుసరించింది.

ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇ.డి) ను ఒక కర్కశమైన ఆయుధంగా మార్చింది. ఈ కొత్త సవరణ కింద అభియోగం మోపబడినవారికి బెయిలు నిరాకరించడం ఇ.డి కి ఒక రివాజు అయిపోయింది. పి.ఎం.ఎల్.ఎ ఈ కొత్త రూపం ఆమోదం తరువాత దేశం చాలా వికృతాలను చూసింది. ముఖ్యమంత్రులతో సహా ముఖ్యమైన ప్రతిపక్ష నాయకులపై దీనిని అనేక సార్లు ప్రయోగించారు. పి.ఎం.ఎల్.ఎ లోని కొత్త నిబంధనల కింద ఆరు నెలలకు పైగా వారిని కటకటాల వెనక ఉంచారు. ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ), హేమంత్ సోరెన్ (జార్ఖండ్) లకు సంబంధిత హైకోర్టులు ఈ అభియోగాల నుంచి తరువాత విముక్తి ప్రసాదించాయి. ఈ ప్రతిపాదిత 130వ రాజ్యాంగ సవరణ గనుక అమలులో ఉంటే ఈ ఇద్దరు వ్యక్తులు కచ్చితంగా పదవిని కోల్పోయేవారు. తన మాట వినని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను అదే పనిగా కేంద్ర ప్రభుత్వం వెంటాడే సంగతి అలా ఉంచితే, ప్రతిపక్ష ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రభుత్వం కంటి చూపుతో బెదిరించి లొంగదీసుకుని, వారిని బిజెపి లోకి ఫిరాయించేలా చేసేందుకు తనదైన మార్గాన్ని అనుసరించింది. ఈ పద్ధతికి సంబంధించి సవివరమైన నివేదికను 2024 ఏప్రిల్‌లో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఫ్రంట్ పేజీలో ప్రచురించింది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ మాజీ మంత్రి సువేందు అధికారి (ఇప్పుడు ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష బిజెపి నేతగా ఉన్నారు) మొదలుకుని (కాంగ్రెస్‌కు చెందిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్, బిజెపి అగ్ర నాయకత్వానికి అత్యంత ప్రీతిపాత్రుడిగా మారిన ప్రస్తుత అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వరకు) రెండు డజన్లకు పైగా మాజీ ప్రతిపక్ష సభ్యుల జాబితాను అది వెల్లడించింది. పాలక పార్టీ పచ్చిక బయళ్ల కోసం వీరు పార్టీ ఫిరాయించారు. వారందరిపై ఇ.డి కేసులు ఉన్నాయి. బిజెపి లోకి ఒక్కసారిగా ఫిరాయించగానే ఈ కేసుల నుంచి వారికి క్లీన్ చిట్ లభించింది. మహారాష్ట్రలో సాగిన ఫిరాయింపులు ఈ అసహ్యకరమైన పద్ధతి తాలూకు వికృత రూపానికి ఒక తిరుగులేని ఉదాహరణ. అక్కడ శివసేన, నేషనల్ కాంగ్రెస్ పార్టీలను చీల్చడం ద్వారా ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని మహా వికాస్ అఘాదీ (ఎం.వి.ఎ) ప్రభుత్వాన్ని పడగొట్టారు. శివసేన నుంచి ఫిరాయించిన ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని కొత్త ప్రభుత్వంలో తొమ్మిది మంది కేబినెట్ మంత్రులు ఇ.డి చేత అభియోగాలు మోపబడినవారే. ఆ తరువాత వీరంతా ఆటోమెటిక్‌గా పరిశుద్ధులైపోయారు. నిస్సిగ్గుగా సాగిన ఈ చర్య బిజెపికి 'వాషింగ్ మెషిన్' అనే అసహ్యకరమైన విశేషణాన్ని సంపాదించి పెట్టిందనే విషయం ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.

ఇప్పుడు అమిత్‌షా ఓ సాధుపుంగవునిలా స్వరం మార్చి ప్రతిపాదిత సవరణ రాజకీయాలు లేదా ఎన్నికల కోసం కాదని చెప్పినప్పుడు, ఆ అసంబద్ధమైన వాదనను విని సొంత పార్టీ వారే చాటుగా నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు చెప్పడంతో అవినీతి విషయంలో బిజెపి అతి పెద్ద మోసకారితనం మరింత స్పష్టంగా రికార్డయింది. ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ అనేది బిజెపి కి, ఒక సెక్షన్ కార్పొరేట్లకు మధ్య 'క్విడ్ ప్రోకో'కు సంబంధించిన అత్యంత బరితెగింపు చర్య. వాస్తవానికి ఈ స్కీము కింద బిజెపి కి లభించిన విరాళాల వివరాలను చూస్తే, ఆ పార్టీ బొక్కసంలో చేరిన రూ.5,000 కోట్లు అక్రమ లావాదేవీలేనని స్పష్టమవుతుంది.

బిజెపి ఇంత భారీగా 'నిధులు' రాబట్టుకోడానికి ఇ.డి, సి.బి.ఐ ఫెసిలిటేటర్లుగా వ్యవహరించాయని మీడియా తదుపరి విచారణలో తేలింది. ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ స్వచ్ఛంద విరాళాల కోసం ఉద్దేశించినది కాదని, బలవంతపు వసూళ్లే దీని అసలు లక్ష్యమని ఈ నిర్వాకంతో స్పష్టమైంది. ప్రజలకు జ్ఞాపక శక్తి తక్కువని అనుకుంటే పొరపాటు అని అమిత్‌షాకు ఎవరు గుర్తు చేస్తారు? రాజ్యాంగ నైతికత గురించి ఆయన ప్రస్తావనను ఎప్పటికీ జీర్ణించుకోలేమని ఎవరు గుర్తు చేయగలరు? మాజీ ఉపరాష్ట్ర పతి జగదీప్ ధన్‌ఖర్‌కు వారు ఏమి చేసినప్పటికీ, ఆ కారణంగా ముందుకొచ్చిన ఉప రాష్ట్రపతి ఎన్నికలో గెలవడం కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోం మంత్రి చేసిన ఆరోపణలు సుప్రీంకోర్టు ఉత్తర్వులను అవమానించడంలో ఆయన ఎంత దూరమైనా వెళ్తారని స్పష్టమవుతుంది. అవినీతిపై పోరాడడంలో ముఖ్యమైన సాధనం పాలనలో పారదర్శకత పాటించడం. దీనికి భిన్నంగా బిజెపి వ్యవహరిస్తోంది. ప్రధాన మంత్రి చదువుకు సంబంధించిన రికార్డులను ఇవ్వడానికి నిరాకరించడంపై సాగుతున్న చట్టపరమైన వాదనలు బహుశా పారదర్శకతకు పాతరేయడంపై ప్రభుత్వానికి ఎంతటి మక్కువో తెలియజేస్తున్నాయి. ఆయన అకడమిక్ రికార్డు వివరాలను ఎలాంటి దాపరికం లేకుండా వెల్లడిస్తే ఆ చర్య స్వయంగా ప్రధాని లేదా ఆయన ప్రభుత్వ నైతిక ప్రమాణం ప్రజల దృష్టిలో పెంచదా? ప్రభుత్వ భయంకరమైన ఈ రికార్డును చూశాక రాజ్యాంగ బిల్లు-2025 (130వ సవరణ) కు సంబంధించి పేర్కొన్న లక్ష్యాలను ఎవరూ స్వీకరించే స్థితి లేదు.

ఈ అసహ్యకరమైన సవరణను ముందుకు నెట్టేందుకు ఎందుకింత ఆతృత పడుతున్నారన్న ప్రశ్న వెంటాడుతూనే వుంటుంది. బిజెపి ఎన్నికల ప్రయోజనాల కోసం రాజ్యాంగ బద్ధమైన సంస్థ - భారత ఎన్నికల కమిషన్ (ఇ.సి.ఐ ని, ప్రజల ప్రాథమిక ఓటు హక్కును, రాజ్యాంగాన్ని, నాశనం చేసే పన్నాగానికి సంబంధించి పెద్దయెత్తున ఆధారాలు లభించడంతో దాని నుండి దృష్టిని పక్కదారి పట్టించే యత్నంలో భాగమే ఈ సవరణ అనే భావన వివిధ సెక్షన్ల ప్రజానీకంలో అంతకంతకూ పెరుగుతున్నది.

(ఆగస్టు 27 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

విశ్లేషణ

అమెరికాకు దాసోహం కావద్దు

వి. కృష్ణయ్య

పత్తి పంట పురాతనమైనది, సాంప్రదాయమైనది. ప్రపంచంలో 60 దేశాలలో ఈ పంట వేస్తున్నారు. భారత దేశంలో గత 10 సంవత్సరాలలో సరాసరిన సంవత్సరానికి 3 కోట్ల ఎకరాలలో పత్తిపంట వేస్తున్నారు. 360 లక్షల బేళ్ళ పత్తి ఉత్పత్తి అవుతున్నది. విస్తీర్ణంలో ఇండియా మొదటి స్థానంలో ఉంటే ఉత్పత్తిలో చైనా మొదటి స్థానంలో ఉన్నది. పత్తి పండించడం, బట్టల తయారీలో కోట్ల మందికి పని కల్పిస్తున్నది. భారత్‌లో గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో పత్తి బాగా పండిస్తున్నారు. రైతుల ఆత్మహత్యలలో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంటున్నది. తెలంగాణ, ఆంధ్ర రెండు, మూడు స్థానాలలో వున్నాయి.

అమెరికా అధ్యక్షుడు ఏకపక్షంగా భారత్ అమెరికాకు ఎగుమతి చేస్తున్న సరుకులపై 25 శాతం సుంకం, రష్యా నుంచి ఆయిల్ దిగుమతి వద్దన్నా వినకుండా చేస్తున్నందుకు 25 శాతం, పాత టాక్స్‌లు అన్నీ కలిపి 60 శాతం టాక్స్‌లు విధించాడు. లక్ష కోట్లకు పైగా విలువ చేసే మన గార్మెంట్స్ అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. విపరీతమైన టాక్స్‌లతో మనం బంగ్లాదేశ్, పాకిస్థాన్ లాంటి అనేక దేశాల పోటీని తట్టుకోవడం కష్టం. ఈ లోపుగా అమెరికా నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం టాక్స్ డిసెంబర్ వరకు తగ్గిస్తున్నట్లు మన ప్రభుత్వం ప్రకటించింది. ఈ చర్య ఇరువైపులా కంపెనీలకు చాలా బాగుంది కానీ భారత రైతులకు నష్టదాయకమే. గత సంవత్సరం కూడా 100 లక్షల బేళ్ళ పత్తి దిగుమతి అయినందున 8 వేల నుంచి 6 వేలకు క్వింటాల్ ధర పడిపోయింది. గార్మెంట్ పరిశ్రమను కాపాడుకోవడానికి దిగుమతి సుంకం రద్దు అవసరమని ఆ పరిశ్రమ అధిపతులు, ప్రభుత్వాధికారులు వాదిస్తున్నారు. మెట్ట ప్రాంతాల నుంచి పంట రావడం ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,700. కానీ మార్కెట్‌లో ఆ ధరకు కొనడం లేదు. వర్షాలకు పత్తి తడిసిందని ధర తగ్గిస్తున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులకు ఈ ధరలు రైతును కాపాడలేవు. స్వామినాథన్ విధానం సి2 ప్లస్ 50 శాతం ప్రకారం అయితే రూ.10,075 ఉండాలి.

"పత్తి పండించటంలోగాని, బట్టల తయారీలో గాని కోట్లాది ప్రజల భాగస్వామ్యం వుంది. అలాంటి రంగంలో అమెరికా నుండి పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం టాక్స్ డిసెంబర్ చివరి వరకు నిలిపి వేయడంగాని...7.50 లక్షల కోట్ల విలువ చేసే బట్టలు, ఇతర ఎగుమతులపై 60 శాతం అదనపు టాక్స్ పెంచటానికి ఒప్పుకోవడం గాని మోడీ అమెరికాకు లొంగిపోవడమే. ఇదే జరిగితే భారత్‌కు రూ.4 లక్షల కోట్ల ఆదాయం తగ్గిపోవడం, 4 లక్షల మందికి ఉద్యోగాలు ఊడిపోవడం ఖాయమని విశ్లేషణలు వస్తున్నాయి."

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుంచి దూరమై వ్యాపారుల కార్పొరేషన్‌గా మారిన తరువాత రైతుల ఆత్మహత్యలు అధికమైనాయి. హైబ్రిడ్ విత్తనాలు మాటలకే పరిమితమైనాయి. విదేశాలలో పత్తి ధర తగ్గినప్పుడు లాభాల కోసం వ్యాపార సంస్థలు విపరీతంగా దిగుమతి చేస్తున్నాయి. ఇక్కడ ఎంత పత్తి పండుతున్నది అన్నదాన్ని దృష్టిలో పెట్టుకోవడం లేదు. వారికి లాభాలే ప్రధానంగా ఉంటున్నాయి. ఈ పరిస్థితి చూస్తుంటే బ్రిటీష్ కాలం నాటి పరిస్థితులు గుర్తుకొస్తున్నాయి. నాడు తెల్ల బంగారంగా పిలవబడే పత్తిని కష్టపడి పండించే వారు రైతులైతే బ్రిటీష్ వాళ్ళు మంచి లాభాలతో మిల్లులు నడుపుకొనేవారు. వారి విపరీతమైన దోపిడీకి భారత్ పత్తి రైతులు నలిగి నాశనమైపోయారు.

అమెరికాలో సబ్సిడీ పత్తి ఉత్పత్తి విలువలో 12 శాతం వుండగా ఇండియాలో 2.75 శాతం ఉంది. అక్కడ పారిశ్రామిక కార్పొరేషన్స్ భారీ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, ఎక్కువ సబ్సిడీలు పొందడం చూస్తున్నాము. అంతటితో ఆగకుండా వారికి అనుకూల ప్రభుత్వాలతో విదేశాలపై వారి పంటల అమ్మకాలకై వత్తిడి తెస్తున్నారు. ఈ కాలంమంతా అదే జరుగుతున్నది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నీటిపారుదల సౌకర్యాలు, మార్కెట్లపై భారత ప్రభుత్వం ప్రకటించిన మద్దతు సబ్సిడీలు రద్దు చేయాలని అమెరికా ఒత్తిడి చేస్తున్నది.

పది సంవత్సరాల క్రితం సంవత్సరానికి దాదాపు 4 కోట్ల బేళ్ళు ఉత్పత్తి చేసి ప్రపంచంలో పత్తి ఎగుమతులలో ముందున్న మనం ఈ రోజు దిగుమతుల్లో ప్రపంచంలో ముందు ఉంటున్నాం. గత సంవత్సరంలో కోటి బేళ్ళు దిగుమతి చేసుకున్నాం. ఈ సంవత్సరం ఇప్పటికే 40 లక్షల బేళ్ళ పత్తి దిగుమతి అయింది. డిసెంబర్ చివర వరకు టాక్స్ రద్దు పొడిగించారు. కాబట్టి ఈ సంవత్సరం కూడా పత్తి దిగుమతి కోటి బేళ్ళకు ఉంటుంది. ఈ సంక్షోభం నుండి బయట పడటానికి కేంద్రం బడ్జెట్‌లో "కాటన్ మిషన్" ప్రకటించింది. ఆరు నెలలైనా ఇంతవరకూ ఎలాంటి చర్యలూ చేపట్టలేదంటేనే ఈ పంటను రక్షించడానికి వారికున్న శ్రద్ధ అర్థమవుతోంది.

పత్తి పండించటంలోగాని, బట్టల తయారీలో గాని కోట్లాది ప్రజల భాగస్వామ్యం వుంది. అలాంటి రంగంలో అమెరికా నుండి పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం టాక్స్ డిసెంబర్ చివరి వరకు నిలిపి వేయడంగాని...7.50 లక్షల కోట్ల విలువ చేసే బట్టలు, ఇతర ఎగుమతులపై 60 శాతం అదనపు టాక్స్ పెంచటానికి ఒప్పుకోవడంగాని మోడీ అమెరికాకు లొంగిపోవడమే.

ఇదే జరిగితే భారత్‌కు రూ.4 లక్షల కోట్ల ఆదాయం తగ్గిపోవడం, 4 లక్షల మందికి ఉద్యోగాలు ఊడిపోవడం ఖాయమని విశ్లేషణలు వస్తున్నాయి. అమెరికాతో ఇండియా 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు విదేశీ వాణిజ్యం పెంచుకోవాలనే ఉమ్మడి నిర్ణయాన్ని పాటించాలని ఒత్తిడి తీవ్రమౌతున్నది. వాటిలో భాగంగానే గోధుమలు, మొక్కజొన్నలు, పాలు, పత్తి, సోయా లాంటి 13 పంటలను దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇదే జరిగితే ఇతర రంగాలతో పాటు భారత వ్యవసాయం కూడా దుంపనాశనం అవుతుందని మేధావులు చెప్తున్నారు. తస్మాత్ జాగ్రత్త.

/ వ్యాసకర్త రైతుసంఘం అధ్యక్షులు /

విజయం

పోరాడి సాధించిన ఆశా వర్కర్లు

ఆశా వర్కర్ల పోరాట ఫలితంగా... ఇన్సూరెన్స్, 180 రోజులు (6 నెలలు) వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, సర్వీసును బట్టి గ్రాట్యూటీ (గరిష్టంగా రూ.1,50,000 వరకు) చెల్లింపు, వయోపరిమితి 62 ఏళ్లకు పెంపు, ఉద్యోగ నియామకాలలో మార్పు, స్థానిక సమస్యలపై 3 నెలలకు ఒకసారి అధికారులతో యూనియన్ జిల్లా కమిటీతో జాయింట్ మీటింగ్ వేయాలనే సర్క్యులర్లను ప్రభుత్వం జారీ చేసింది. సర్క్యులర్లు-రికార్డులు రాయాలని ఒత్తిడి చేయకూడదని కూడా వాటిలో పేర్కొంది.

కె. ధనలక్ష్మి

ఎన్.హెచ్.ఎం స్కీమ్ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయింది. ఈ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ విభజిత ఆంధ్రప్రదేశ్ లోనూ ఆశా వర్కర్లు అలుపెరగని పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

పారితోషికాల పేరుతో ఆశా వర్కర్లకు జరుగుతున్న అన్యాయంపై పోరాడి 2019లో 10 వేల రూపాయలు ఫిక్స్‌డ్ గౌరవ వేతనం సాధించుకున్న మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఇటీవల మధ్యప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలలో కూడా సి.ఐ.టి.యు నాయకత్వంలో పోరాడి రూ.10,000 గౌరవ వేతనాన్ని సాధించుకున్నారు.

మెటర్నిటీ లీవ్ లేకపోవడం విచిత్రం

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు గత 20 ఏళ్లుగా దేశంలో ఎక్కడా కూడా మెటర్నిటీ లీవ్ అమలు కాకపోవడం అత్యంత అమానవీయం. డెలివరీ అయిన తర్వాత ఆరు నెలల వరకు ఆశాలు తల్లిబిడ్డలను సంరక్షించాలి. కానీ అదే ఆశా వర్కర్ తల్లి అయినప్పుడు మెటర్నిటీ లీవ్ లేని కారణంగా ప్రసవం తర్వాత వారం రోజులకే డ్యూటీకి వెళ్లకపోతే ఉద్యోగం పోతుందనే భయంతో పసిబిడ్డతో డ్యూటీలు చేయాల్సి వస్తున్నది. మెటర్నిటీ లీవ్ లేని కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారు. వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ ఇవ్వాలని యూనియన్ చేసిన పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం ఆరు నెలలు వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్‌ను ఆశాలకు అమలు చేస్తూ జీవో విడుదల చేసింది. ఎన్నో ఏళ్లుగా నిర్బంధాలు, అక్రమ కేసులు ఎదుర్కొని ఆశా వర్కర్లు సాగించిన పోరాట విజయమిది.

వయోపరిమితి పెంపు

ఆశా వర్కర్లకు వయోపరిమితి పెంపు, మెటర్నిటీ లీవు, గ్రాట్యూటీ చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2025 మార్చి 1వ తేదీన అసెంబ్లీలో ప్రకటించారు. నాటి నుండి జీవోలను విడుదల చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ ఉన్నతాధికారులకు రాయబారాలు నిర్వహించారు. పిహెచ్‌సి స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆందోళన పోరాటాలు నిర్వహించారు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి జీఓ ఎం.ఎస్ నెంబర్ 94 (12/8/2025) విడుదల చేసింది. అదే రోజు నుండి ఈ జీవో అమలులోకి వస్తుందని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

రిటైర్మెంట్ బెనిఫిట్లు

ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్లు చెల్లించాలని 113 జీవోలో పేర్కొన్నప్పటికీ ఇంతకాలంగా అవేవీ లేకుండానే రిటైర్మెంట్ చేస్తూ వచ్చారు. గత వైసిపి ప్రభుత్వం ఆ జీవోను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఉద్యోగ విరమణ పొందే ఆశా వర్కర్ ఆఖరి నెల జీతంలో సగం, తాను పనిచేసిన సంవత్సరాలకు లెక్కగట్టి (ప్రస్తుతం 10,000 వేతనం. అందులో సగం 5000) సంవత్సరానికి 5000 రూపాయల చొప్పున చెల్లించేలా జీఓ లో పేర్కొన్నారు. 1,50,000కు పరిమితి విధించింది. దేశంలోనే గ్రాట్యూటీ చట్టం మొదట అమలవుతున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది.

బీమా సౌకర్యం

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆశాలకు ప్రభుత్వం ఎలాంటి బీమా సౌకర్యం కల్పించలేదు. వీరికి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని యూనియన్ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను (ప్రీమియం 436 ప్లస్ 20 ప్రభుత్వమే చెల్లిస్తుంది) ఆశా వర్కర్లకు వర్తింపచేస్తూ సర్క్యులర్ విడుదల చేసింది. 50 సంవత్సరాలు లోపు సహజ మరణం పొందిన ఆశా వర్కర్లకి రూ.2 లక్షలు, ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.4 లక్షలు...50 సంవత్సరాలు దాటిన వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు బీమా సంస్థ ద్వారా అందుతాయి. ఈ రెండు పథకాలకు ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే ఆశాలకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తున్నది. 2025 జూన్ నుండి ఈ రెండు పథకాలూ ఆశాలకు అమలవుతున్నాయి.

నియామకాలలో మార్పు

గతంలో ఆశా వర్కర్ల నియామకం-తొలగింపులో గ్రామ సర్పంచ్/కార్పొరేటర్ కీలక పాత్ర పోషించేవారు. శానిటేషన్ కమిటీ సభ్యులతో సంతకాలు చేయించి తమకు నచ్చిన వారిని ఆశాలుగా నియమించేవారు. ఆశా వర్కర్ల నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని యూనియన్ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం నియామకాలలో మార్పు తెచ్చింది. ఒక ఆశ వర్కర్ పోస్ట్‌కి ఎంతమందైనా దరఖాస్తు పెట్టుకోవచ్చు. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతాయి. ఎవరైనా తమకు అన్యాయం జరిగిందని భావిస్తే పై అధికారులకు లేదా కోర్టుకు వెళ్లి మెరిట్‌ని నిరూపించుకోవడం ద్వారా ఆశా ఉద్యోగం పొందే అవకాశం ఉన్నది.

సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

తాము అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నది. ఈ హామీ ఇంకా నెరవేరాల్సి ఉంది. అదేవిధంగా ఆశాలు నిరంతరం ఎదుర్కొంటున్న వారాంతపు సెలవులు, పని భారం సమస్యలున్నాయి. గిరిజన ప్రాంతంలో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు ఆశా వర్కర్లకు అమలవుతున్న విధంగా వేతనాలు, గ్రాట్యూటీ తదితర సౌకర్యాలన్నీ అమలు కావడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలోని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు సాధించుకునేందుకు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వివక్షను తిప్పికొట్టేందుకు భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలి.

/ వ్యాసకర్త ఎ.పి ఆశా వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ప్రధాన కార్యదర్శి /

గ్రీస్ కార్మికుల దేశవ్యాప్త సమ్మె

కొత్త చట్టానికి వ్యతిరేకంగా సమ్మె బాట

ప్రభుత్వరంగ సంఘాల యూనియన్ పిలుపు

ఏథెన్స్ : గ్రీస్‌లో ప్రభుత్వ రంగ కార్మికులు దేశ వ్యాప్తంగా 24 గంటల సమ్మె నిర్వహించారు. కొత్త చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంఘాల యూనియన్ (ఎడిఇడివై) పిలుపు మేరకు శుక్రవారం పాత పార్లమెంట్ భవన్ నుండి పార్లమెంట్ వరకు కార్మికులు పెద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. 'మా పోరాటం ఆగదు, మధ్యయుగాల పరిస్థితులతో, దోపిడితో రాజీపడబోమంటూ' వారు నినదించారు. ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సమ్మెకు మద్దతుగా ఏథెన్స్, పట్రాస్, లారిస్సా, క్రీట్ వంటి నగరాల్లో నిరసనలు జరిగాయి.. కొత్త చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, విద్య , వైద్య సదుపాయాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎయిర్ ట్రాఫిక్ క్రంటోలర్లు సమ్మెకు సిద్దమవుతుండగా కోర్టు ఇది చట్ట విరుద్దమని సమ్మెను రద్దు చేసింది. గ్రీస్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, క్రమశిక్షణ పేరుతో అణిచివేయాలని చూస్తుందని కార్మిక యూనియన్ నాయకులు విమర్శించారు. పని దినాల పెంపు, పనిగంటలు సడలించి వేతనం లేకుండా అదనపు సమయం పని చేయాలనే నిబంధనలున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

కమ్యూనిస్టు పార్టీ మద్దతు

కార్మికుల సమ్మెకు గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ మద్దతు తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి దిమిత్రీస్ కౌట్సుబాస్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల పట్ల అన్యాయంగా వ్యవహరిస్తోందని, వారి గొంతు నొక్కడానికే ఈ కొత్త చట్టం తీసుకువచ్చిందని విమర్శించారు. తమ ప్రయోజనాలు కాపాడుకోవడానికి కార్మికులను కీలుబొమ్మలుగా చేయాలని ప్రభుత్వం అనుకుంటుందా అని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ చట్టాలు అమలు చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు క్రిస్టోస్ కట్సోటిస్ , కేటెనాలు కార్మికులకు అండగా నిలిచారు. ఉపాధ్యాయ సంఘాలు సమ్మెకు మద్దతు తెలియజేశాయి.

కదిలిస్తే కన్నీరే..

- భవనమెత్తు నీటితో బతుకుతామనుకోలే
- కామారెడ్డిలోని ప్రజల దీనస్థితి
- సెల్ఫ్‌లు ఎక్కి ప్రాణాలు కాపాడుకున్న పలువురు
- చుట్టు చిమ్మచీకట్లు.. పదిగంటల పాటు నరకయాతన
- ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుల వినతి
- కేంద్ర సహాయంపై నోరెత్తని బిజెపి ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షంతో తొలుత ఇంటి గేటు వరకు వరద నీరు వచ్చింది. ఆ తర్వాత గడపదాటి ప్రవాహం ఇంట్లోకి పెరిగిపోవడంతో దిక్కుతోచని పరిస్థితి. ఇళ్లలోకి నడుములోతు నీరు రావడంతో బయటకు వెళ్లే పరిస్థితి లేక పలువురు సెల్ఫ్‌లు ఎక్కి తమ ప్రాణాలను రక్షించుకోగా.. మరికొంత మంది పక్కనే ఉన్న ఎత్తైన భవనాల్లోకి వెళ్లారు. భవనమెత్తు నీరు. చుట్టు చిమ్మ చీకటి. అలానే బిక్కుబిక్కుమంటు దాదాపు పది గంటల పాటు నరకయాతన. ఆ సమయంలో అధికారులు కానీ ఇటు ఎమ్మెల్యే కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. సహాయం గురించి మాట్లాడుతున్న బిజెపి నేతలు, కేంద్రసాయం గురించి మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. బాధితులను పలకరించి మాట్లాడిస్తే కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇంతటి వరదను తాము గతంలో ఎన్నడూ చూడలేదని.. భవనమెత్తు నీరు రావడంతో తాము బతుకుతామని అనుకోలేదని ఉబికి వచ్చిన కన్నీటితో కుమిలిపోతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరదలతో బిఆర్ కాలనీతో పాటు హౌజింగ్‌బోర్డు కాలనీల్లో బాధిత కుటుంబాల దీనావస్థపై ప్రత్యేక కథనం.

బతుకుతామని అనుకోలే..

చాకలి లింగం తన భార్య, వికలాంగురాలైన కూతురుతో బిఆర్ కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వరద ఇంటిని ముంచెత్తడంతో ఎటు వెళ్లలేని పరిస్థితి. మంచం మీద కూర్చుందామనుకుంటే మంచం సైతం నీటిలో ఉండిపోయింది. ప్రవాహం మరింత పెరగడంతో అతికష్టం మీద ముగ్గురు కలిసి పై సెల్ఫ్ మీదకు ఎక్కి కూర్చున్నారు. చుట్టుపక్కల వారికి, బంధువులకు ఫోన్ చేసినా ఎవరూ వచ్చి కాపాడలేని నిస్సహాయత. పది గంటల పాటు బిక్కుబిక్కుమంటూ అలానే గడిపారు. వరద తగ్గడంతో ఊపిరిపీల్చుకున్నారు. వారిని పలకరిస్తే బతుకుతామని అనుకోలేదని కన్నీరు పెట్టుకుంటున్నారు.

రూపాయిరూపాయి కూడబెట్టుకొని..

కిరాయి ఉండే రాజు కుటుంబం రూపాయి రూపాయి కూడబెట్టుకుంటూ ఇంట్లో టివి, కూలర్, సోఫా, ఫ్రిడ్జ్ ఇతరత్రా వస్తువులు కొనుగోలు చేస్తే.. ఇంటిని వరద ముంచెత్తడంతో అవన్నీ పనికిరాకుండా పోయాయి. వరద వస్తుంటే కట్టుబట్టలతో పక్కనే ఉన్న రెండంతస్తుల భవనంపైకి వెళ్లి రక్షణ పొందారు. కానీ అక్కడ తినేందుకు, తాగేందుకు ఏమీ లేకపోవడంతో అతికష్టం మీద ట్యాంక్‌లోని నీళ్లను తీసుకొని వేడి చేసుకొని తాగి పది గంటల పాటు అక్కడే గడిపారు. మెకానిక్‌గా పని చేస్తూ కారును కిరాయికి ఇస్తూ జీవనం పొందుతుండగా.. వరదలతో కారు కొట్టుకుపోయింది. జీవనాధారం కోల్పోగా.. ఇంట్లోని వస్తువులన్నీ పాడైపోవడంతో సుమారు పది లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్టు వాపోతున్నారు. ఇలా పలకరించిన ప్రతి కుటుంబానిది కన్నీటి వ్యథలే వినిపించాయి. బిఆర్ కాలనీలో 30 కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందలాది కుటుంబాలు వరద తాకిడికి లోనయ్యాయి. ఇళ్లల్లో బురద చేరింది.

రాత్రి వరకు పత్తాలేని అధికారులు, ఎమ్మెల్యే

భారీ వర్షాలతో వరద ముంచెత్తినా.. అధికారులు కనీస సమాచారం ఇవ్వకపోగా.. వారిని అప్రమత్తం చేసిన దాఖలాలు లేవు. ఉదయం నుంచి రాత్రి వరకు వరద నీటిలోనే గడిపినా.. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరద తగ్గిన తర్వాత రాత్రి సమయంలో వచ్చి హడావిడి చేశారే తప్పా.. వరద ముంచెత్తిన సమయంలో బోట్లు తీసుకొచ్చి తమను ఇతర ప్రాంతాలకు తరలించ లేదని వాపోయారు.

ప్రభుత్వాలు ఆదుకోవాలి : బాధితులు

బిఆర్ కాలనీలో వరదతో పలు కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. కట్టుబట్టలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర చోట ఆశ్రయం పొందారు. బియ్యంతో సహా.. ఇతర నిత్యావసర వస్తువులు మొత్తం నీటిపాలైయ్యాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర సామగ్రి ఉపయోగంలోకి రాకుండా పోయాయి. దీంతో ఒక్కో కుటుంబానికి లక్షలాది రూపాయల ఆస్తినష్టం వాటిల్లింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

- డాక్టర్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి - కాకినాడ

మహిళలు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, రక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కోరారు. శుక్రవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన ఆమె స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ హాల్లో ఐసిడిఎస్ విభాగం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని వనరులు కల్పించినా, పోలీస్ విభాగం ద్వారా శక్తి యాప్, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ వంటి ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా, మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు ఇంకా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అవగాహన లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి చోటా, వేసవి సెలవుల్లో కూడా కిశోర వికాసం వంటి కార్యక్రమాల ద్వారా గుడ్‌టచ్, బాడ్‌టచ్, పోక్సో, పోస్ తదితర చట్టాల గురించి బాలికలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. మహిళల రక్షణ దిశగా కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ / इंडियन बैंक / Indian Bank / इलाहाबाद / ALLAHABAD

స్ట్రెస్‌డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ
5-1-679 సురభి ఆర్కేడ్, బ్యాంక్ వీధి, కోటి, హైదరాబాద్-500001.
Ph : 040-2465 1169, Mail : armbhyderabad@indianbank.co.in

సవరణ

మెసెర్స్.జ్యూపిటర్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోన్ అకౌంట్ కొరకు ఈ డైలీలో 12.08.2025న ప్రచురించబడింది. ఆస్తి ఐడీ నంబరుకు సంబంధించి ఆస్తి నం.1 : **IDIBSAMH0712211A** మరియు ఆస్తి నం.2 : **IDIBSAMH0712212A** మరియు రెండు ఆస్తులకు ఇంక్రిమెంటల్ బిడ్ రూ. 1,00,000.00 (లక్ష రూపాయలు మాత్రమే) ఈ విధంగా చదవవచ్చు. ఇతర సూచనలు మరియు షరతులు మరియు నిబంధనలు అదే విధంగా ఉంటాయి.

అధీకృత అధికారి

మహిళల భద్రతలో మేటి విశాఖ, ముంబయి!

- ఢిల్లీ, కొల్‌కతాలలో భయం..భయం..
- నారీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరాల జాబితాలో విశాఖపట్నం చోటు సంపాదించుకుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, భువనేశ్వర్, కోహిమా, ఐజ్వాల్, గ్యాంగ్‌టక్, ఇటానగర్‌లు కూడా ఆ జాబితాలో వున్నాయి. మహిళలకు రక్షణ లోపించిన నగరాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, శ్రీనగర్, రాంచి, పాట్నా, జైపూర్, ఫరీదాబాద్ ఉన్నాయి. మహిళల భద్రతపై జాతీయ వార్షిక నివేదిక, సూచీ (నారీ)-2025 ఈ జాబితాలను రూపొందించింది. దేశవ్యాప్తంగా 31 నగరాల్లో 12,770మంది మహిళలను సర్వే చేసి రూపొందించిన ఈ జాతీయ సూచికను గురువారం విడుదల చేశారు. ఈ నివేదిక ప్రాతిపదికన జాతీయ భద్రత 65శాతం వుంది. ఈ ప్రామాణికతలను దృష్టిలో వుంచుకుని నగరాలను 'చాలా ఎక్కువ, ఎక్కువ, తక్కువ, చాలా తక్కువ' అనే కేటగిరీలుగా వర్గీకరించారు. కోహిమా, జాబితాలోని ఇతర టాప్ ర్యాంక్‌లో వున్న నగరాల్లో లింగ సమానత్వం కూడా బలంగా వుంది. పౌర భాగస్వామ్యం, పోలీసింగ్, మహిళలకు అనుకూలమైన రీతిలో మౌలిక సదుపాయాలు వంటి విషయాల్లో కూడా ఈ నగరాలు టాప్‌లో వున్నాయి.

మహిళలకు భద్రత లోపించిన నగరాల విషయానికి వస్తే... పాట్నా, జైపూర్ వంటివి చాలా పేలవమైన పనితీరును ప్రదర్శించాయి. వ్యవస్థాగతమైన స్పందనల విషయంలో బలహీనంగా వుండడం, పితృస్వామ్య ధోరణులు ప్రబలంగా వుండడం, పట్టణ మౌలిక సదుపాయాల్లో అంతరాయాలు వంటివి కనిపిస్తున్నాయి. మొత్తమ్మీద, ప్రతి పది మంది మహిళల్లో ఆరుగురు తమ నగరాల్లో సురక్షితంగానే వున్నామని అభిప్రాయపడ్డారు. 40శాతం మంది తాము భద్రతగా లేమని చెప్పారు. రాత్రి వేళల్లో ముఖ్యంగా ప్రభుత్వ రవాణా మార్గాల్లో, వినోద ప్రదేశాల వద్ద భద్రతకు సంబంధించిన అవగాహనలో తీవ్రమైన తగ్గుదల వుందని అధ్యయనంలో వెల్లడైంది. విద్యా సంస్థలు ముఖ్యంగా పగటిపూట 86శాతం మేరకు సురక్షితంగానే వున్నాయి. రాత్రి వేళల్లో లేదా కేంపస్‌కు వెలుపల భద్రత బాగా క్షీణించింది. తాము పని చేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ విధానం (పిఓఎస్‌హెచ్ పాలసీ) వుందో లేదో దాదాపు 45శాతం మందికి తెలియదు. భద్రతకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వస్తే వాటిపై అధికారులు సమర్ధవంతంగా వ్యవహరిస్తారన్న నమ్మకమైతే వుందని కేవలం నాలుగోవంతు మంది మహిళలే చెప్పారు. ప్రస్తుత భద్రతా చర్యలు కొంతవరకు బానే వున్నాయని 69శాతం మంది చెప్పారు. చాలా లోపాలు, వైఫల్యాలు వున్నాయని 30శాతం మందికి పైగా చెప్పారు. పొరుగు వారినుండి ఎదురయ్యే వేధింపులు 38శాతం కాగా, ప్రజా రవాణాలో 29శాతం మేరకు వేధింపులు తలెత్తుతున్నాయి. ప్రతి ముగ్గురిలో ఒక్కరే వీటిపై నోరు విప్పుతున్నారు. అందువల్ల నేరాలకు సంబంధించిన అధికార డేటా వల్ల మహిళల వాస్తవ జీవన పరిస్థితులు తెలియవని నివేదిక స్పష్టం చేసింది.

నివేదికను విడుదల చేస్తూ జాతీయ మహిళా చైర్‌పర్సన్ విజయ రహత్కర్, భద్రతను కేవలం శాంతి భద్రతల అంశంగా చూడలేమని అది మహిళల జీవితంలోని ప్రతీ అంశాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఒక మహిళ విద్య, ఆరోగ్యం, పని అవకాశాలు, లేదా స్వేచ్ఛగా రాకపోకలు ఇవన్నీ మార్పు చెందుతాయన్నారు. భారత్ సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే మహిళలకు సురక్షితమైన, భద్రత కలిగిన వాతావరణం నెలకొని వుండడం అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. మహిళల భద్రత నాలుగు కోణాల్లో – భౌతిక, మానసిక, ఆర్థిక, డిజిటల్ రూపంలో – వుంటుందని చెప్పారు. మహిళల భద్రత విషయంలో సమాజానికి కూడా బృహత్తర బాధ్యత వుంటుందని, సమాజం కూడా అది గుర్తించాలని అన్నారు.

ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి

- ఐదుగురు మృతి, ముగ్గురు గల్లంతు

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన కుంభవృష్టి విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం, ఇళ్ల ధ్వంసం వంటి ఘటనలతో ఐదుగురు మరణించారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. డెహ్రాడూన్‌లోని ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (యుఎస్‌డిఎంఎ) ఈ వివరాలను వెల్లడించింది. బాగేశ్వర్ జిల్లా కప్‌కోట్ ప్రాంతంలోని పౌసరి గ్రామ పంచాయితీ పరిధిలో భారీ వర్షాలకు పదిళ్లు నేలమట్టమయ్యాయి. ఇద్దరు మరణించగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. చమోలి జిల్లా మోపాటా గ్రామంలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మరణించారు. మరొకరు గాయపడ్డారు.

పంజాబ్‌లో...

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంజాబ్‌లో అనేక ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. సట్లెజ్, బియాస్, రావి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బియాస్ నదిపై ఉన్న పాంగ్ డ్యామ్‌లో నీటిమట్టం శుక్రవారానికి 1,391.98 అడుగులకు చేరుకుంది. వరదలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ ఒక నెల జీతాన్ని ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి విరాళాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వా తెలిపారు. మహారాష్ట్రలోని లాతూర్, నాందేడ్ జిల్లాల్లో భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. దీంతో శుక్రవారం విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు.

జమ్ముకాశ్మీర్‌లో...

జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం కూడా భారీ వర్షం కురిసింది. కాట్రా ప్రాంతంలో వర్షాలకు వరసగా నాలుగో రోజు కూడా మాతా వైష్ణోదేవి ఆలయానికి యాత్రను నిలిపివేశారు. కొండచరియలు విరిగిపడటం, రోడ్లు ధ్వంసం కావడం వంటి కారణాలతో జమ్మూ ప్రాంతంలో తొమ్మిది అంతర్ జిల్లా రోడ్లను మూసివేశారు. ఉధంపూర్–రాంబన్ బెల్ట్‌లోని జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారినీ మూసివేశారు. 270 కిమీ పొడవైన ఈ రహదారి మూసివేతతో పలు ప్రాంతాల్లో మూడు వేలకు పైగా వాహనాలు నిలిచిపోయాయి.

పాట్నాలో కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడి

పాట్నా : బీహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తలు శుక్రవారం దాడికి పాల్పడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఈ దాడిని తీవ్రంగా ప్రతిఘటించారు. దీంతో కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావారణం నెలకొంది. బీహార్‌లో రాహుల్‌గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' నిర్వహిస్తున్నారు. యాత్రలో కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మోడీ, ఆయన తల్లికి వ్యతిరేకంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని బిజెపి ఆరోపిస్తోంది. బీహార్ మంత్రులు, బిజెపి నాయకులు నితిన్ నబిన్, సంజయ్ సరోగి, సంజీవ్ చౌరాసియా నేతృత్వంలో బిజెపి కార్యకర్తలు పాట్నాలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం సదాకత్ ఆశ్రమానికి మార్చ్ నిర్వహించారు. ముందుజాగ్రత్తగా కాంగ్రెస్ కార్యకర్తలు సదాకత్ ఆశ్రమం గేట్లను లోపలి నుంచి తాళం వేశారు. బిజెపి గూండాలు రాళ్లతో కార్యాలయంపై దాడి చేశారు. గేట్లను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. పోలీసులు జోక్యం చేసుకుని బిజెపి గూండాలను అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మోడీపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని బీహార్‌లోని దర్భంగా జిల్లాకు చెందిన మెహమ్మద్ రిజ్వి అలియాస్ రాజాగా గుర్తించామని, అరెస్టు చేశామని చెప్పారు.

అబద్ధం, హింస నిలబడలేవు : రాహుల్

తమ పార్టీ కార్యాలయంపై దాడిని రాహుల్‌గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'సత్యం–అహింస ముందు అబద్ధం, హింస నిలబడలేవు. మీరు ఎంత కావాలంటే అంత కొట్టండి, విచ్ఛిన్నం చేయండి, కానీ కాంగ్రెస్ సత్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షిస్తూనే ఉంటుంది. సత్యమేవ జయతే' అని తెలిపారు. 'మా పార్టీ ప్రధాన కార్యాలయంపై బిజెపి గూండాలు దాడి చేయడం వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయంతోనే జరిగింది' అని రాష్ట్ర పార్టీ ప్రతినిధి అసిత్ నాథ్ తివారీ ఆరోపించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
IDFC FIRST Bank
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ : +91 44 4564 4000 ఫ్యాక్స్ : +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	64655945 & 114021775	ఆస్తి పై రుణం	1. సాయికం నవీన్, 2. సాయికం వెంకటేశ్వరమ్మ	08.08.2025	INR 5,90,038.68/-
ఆస్తి చిరునామా : తమిళనాడు-521001, కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రీ, మచిలీపట్నం, ఉల్లింగపాలెం, రెవెన్యూ వార్డు నం.3 వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.247/2, డో.నం.30/730-1 లో ఖాళీ సైట్ మరియు ఆర్‌సిసి భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 91.50 చ.గ.లు. లేదా 76.50 చ.మీ.లు. మరియు హద్దులు : తూర్పు : అవనిగడ్డ వెంకటేశ్వరరావు మరియు ఇతరుల సైట్ 25.6 అ.లు., పడమర : ఉమ్మడి మార్గం 25.6 అ.లు., ఉత్తరం : సైకం వెంకటేశ్వరరావు మరియు ఇతరుల సైట్ 30.3 అ.లు., దక్షిణం : సైకం వెంకటేశ్వరరావు మరియు ఇతరుల సైట్ 34.9 అ.లు.					
2	79473249	ఆస్తి పై రుణం	1. వేముల ప్రసాద్, 2. సునీతారాణి వేముల	08.08.2025	INR 5,68,362.26/-
ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్, కృష్ణ, మచిలీపట్నం ఎస్ఆర్ఓ పరిధిలోని మాధవం శివారు వల్లందపాలెం, డో.నం.16/373-5-1ఎ లోని ఆర్.ఎస్.నం.343/1లో ఖాళీ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ విస్తీర్ణం 75 చ.గ.లు. 62.7 చ.మీ.లు. మరియు హద్దులు : తూర్పు: అనుమకొండ వెంకటేశ్వరరావు సైట్-45 అ.లు., పడమర : ఆరేపల్లి అంజయ్య సైట్ 45 అ.లు., ఉత్తరం : పోతపల్లి రోడ్డు 15 అ.లు., దక్షిణం : అనుమకొండ వెంకటేశ్వరరావు సైట్ 15 అ.లు.					

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసుకు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

తేది : 30.08.2025
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్

పగటిపూటా కాల్పుల విరమణ లేదు

గాజా : ఇజ్రాయిల్ మరింతగా బరితెగించింది. గాజా నగరాన్ని 'ప్రమాదకరమైన యుద్ధ ప్రాంతం'గా ఇజ్రాయిల్ మిలటరీ శుక్రవారం ప్రకటించింది. మానవతా సాయాన్ని తీసుకెళ్లే ట్రక్కులను అనుమతించేందుకు గానూ మధ్యాహ్నం పూట కాల్పులకు విరామం ఇవ్వడాన్ని ఇకపై నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఆహారం, ఇతర సహాయం అనుమతించేందుకు ఉదయం 10గంటల నుండి రాత్రి వరకు గాజా, డేర్ అల్ బాలాహ్, మౌవసి తదితర ప్రాంతాల్లో ఇజ్రాయిల్ దాడులను నిలిపివేసేది. ఈ ప్రాంతాల్లో వేలాదిమంది నిర్వాసితులు తల దాచుకున్నారు.

గాజాలో మరింత మారణహోమం సృష్టించాలని ఇజ్రాయిల్ భావిస్తోంది. తన దాడులను మరింత విస్తరించేందుకు ఇజ్రాయిల్ సన్నద్ధమవుతోంది. కీలకమైన ప్రాంతాల్లో ఇప్పటికే దాడులు మొదలయ్యాయి. వేలాదిమంది రిజర్విస్టలను కూడా రంగంలోకి దించింది.

దాడులను మరింత ఉధృతం చేసినట్లైతే గాజాలో పరిస్థితులు అదుపు తప్పుతాయని ఐక్యరాజ్య సమితి ఇప్పటికే హెచ్చరించింది. ఇజ్రాయిల్ ఆర్మీ వైఖరితో ఇప్పటికే ఆహార డెలివరీలకు సవాళ్లు ఎదురయ్యాయని నార్వే శరణార్ధ మండలి ప్రకటించింది. గాజాలో ఆహార సరఫరాలను సమన్వయంచేసే సహాయక గ్రూపుల సంకీర్ణ సంస్థ ఇది. గతంలో ఎన్నడూ లేని రీతిలో విపరీతమైన ఆంక్షలను, కట్టుబాట్లను ఎదుర్కొంటున్నామని ఆ సంస్థ ప్రతినిధి షాయినా లౌ శుక్రవారం చెప్పారు. ఉధృతమైన మిలటరీ కార్యకలాపాల వల్ల తమ కార్యకలాపాలు మరింత దెబ్బ తింటున్నాయని చెప్పారు. సైనిక చర్యలో భాగంగా ఆర్మీ దాడులు కూడా మొదలుపెట్టినట్లు మిలటరీ ప్రతినిధి ఆదారీ శుక్రవారం ఎక్స్ పోస్టులో తెలిపారు. "ఇక వేచి వుండేదిలేదు. ప్రాథమిక కార్యకలాపాలు ఆరంభమయ్యాయి." అని ప్రకటించారు. నగర శివార్లలో ప్రస్తుతం దాడులు ఉధృతంగా కొనసాగుతున్నాయన్నారు.

దాడుల్లో 59 మంది, పోషకాహార లోపంతో మరో ఐదుగురు మృతి

గత 24 గంటల్లో గాజాలో 59 మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో ఆహారం కోసం వెళ్లి చనిపోయిన వారు 23మంది వున్నారు. మరో 224మంది గాయపడ్డారు. ఆకలికి తాళలేక మరో ఐదుగురు చనిపోయారు. దీంతో పోషకాహార లోపంతో మరణించిన వారి సంఖ్య 322కి చేరుకుంది.

వీరిలో 121మంది చిన్నారులే వున్నారు. 2023 అక్టోబరు 7 నుంచి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో 63,025మంది మరణించారని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. ఆహారం కోసం రేషన్ కేంద్రాల వద్ద పడిగాపులు పడుతూ, అక్కడ జరిగే దాడుల్లో కన్నుమూసిన వారి సంఖ్య 2203కి చేరుకుంది. ఈ దాడుల్లో 16,228 మంది గాయపడ్డారు.

SMFG IndiaCredit Pragati Ki Nayi Pehchaan
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 మరియు 103, 2 నార్త్ అవెన్యూ, మాకర్ మెక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబై-400051

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("ది రూల్స్") మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ("ది చట్టం") యొక్క నిబంధనల క్రింద

దిగువ సంతకందారుడు అయిన ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్) యొక్క అధికృత అధికారి, చట్టంలోని రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ రుణగ్రహీత(లు)ను చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల సంబంధిత నోటీసు(లు)లో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సర్వీస్‌ను తప్పించుకుంటున్నారని, అందువల్ల నిబంధనల ప్రకారం నోటీసు సర్వీస్ ముద్రించడం మరియు ప్రచురించడం ద్వారా ప్రభావితమవుతుందని దిగువసంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. డిమాండ్ నోటీసు (ల) లోని విషయాలు క్రింద ఇవ్వబడ్డాయి:

రుణగ్రహీతల పేరు మరియు లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు తేది / మొత్తం
1. దుర్గా కేబుల్ అండ్ స్టార్ నెట్‌వర్క్స్, 2. సీరం శ్రీనివాసరావు, 3. సీరం పార్వతి, 4. సీరం నాగ త్రినాథ్, 5. సీరం కార్తీక్ Lan – 192401311094431	18 అగస్టు 2025 రూ.81,25,494/- (ఎనభై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) 05 అగస్టు, 2025 నాటికి

ఆస్తి యజమాని : 1. శ్రీ సీరం శ్రీనివాసరావు, 2. సీరం పార్వతి

ఆస్తి వివరణ : అంశం నం.1 : డాక్.నం.4939/2013, ఎ.పి., కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ. పరిధిలోని కొండపల్లి మున్సిపాలిటీ ఇబ్రహీంపట్నం పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నం.207/1 లో ఇంటి సైట్ పరిధి 218 చ.గ.లు. లేదా 182.27 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : గంటా ఇంద్రా నాయుడు ఆస్తి 33-0 అ.లు., దక్షిణం : నాగినేని సోమసుందరరావు ఆస్తి 59-4 అ.లు., పడమర : లోకల్ ఫండ్ రోడ్డు 33-0 అ.లు., ఉత్తరం : అడబాల లక్ష్మీకాంతమ్మ ఆస్తి 59-4 అ.లు. అంశం నం.2 : డాక్.నం.3938/2005, ఎ.పి., కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్న ఎస్ఆర్ఓ పరిధిలోని (ఇ-కృష్ణాజిల్లా) ఎన్‌టిఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో ఉన్న డో.నం.12-24 వద్ద, ఆర్.ఎస్.నం.207/2 లో ఇంటి సైట్ పరిధి 122.77 చ.గ.లు. లేదా 102.651 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : ఎ.దుర్గా ప్రసాద్ ఆస్తి 32-9 అ.లు., దక్షిణం : పరుచూరి జయలక్ష్మి ఆస్తి 34-0 అ.లు., పడమర : 30 లిం.లు. వెడల్పు రోడ్డు 32-6 అ.లు., ఉత్తరం : కన్నా శ్రీనివాసరావు ఆస్తి 34-0 అ.లు.

రుణగ్రహీత(లు)కు సలహా ఏమనగా డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలి మరియు ఇక్కడ పై వాటిలో చెల్లింపులు తెలిసిన మేరకు తేది వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ప్రచురణ తేది నుండి 60 రోజులలోపట దానిలో పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం చెల్లించాలి. రుణగ్రహీత(లు) గమనించవలసింది ఏమనగా ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు రుణగ్రహీత(లు) ద్వారా తనాఖపెట్టిన సెక్యూర్డ్ అస్సెట్(లు) కలిగి స్థిరాస్తి/ఆస్తుల వ్యతిరేకంగా సెక్యూర్డ్ అప్పు రుణగ్రహీత(లు) ద్వారా పొందారు.
ఈ సందర్భంగా రుణగ్రహీత(లు) నిర్ణీత సమయంలోపట పూర్తి అప్పులు వారి అప్పులు విడింపించుకోవడంలో విఫలమైనారు, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ దాని క్రింద మరియు తెలిసిన చెల్లింపులు చట్టం మరియు రూల్స్ క్రింద ఏదైన అందుబాటులో ఉన్న పరిహారం ప్రేరేపించి విక్రయం పద్ధతి ద్వారా ఏదావిధిగా బదిలీకి పరిమితి లేదు కాని సెక్యూర్డ్ అస్సెట్(లు) సహా స్వాధీనం చేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులు అధ్యాయనం చేసే హక్కు కలదు. విక్రయం లేదా బదిలీకి అమలుచేయడానికి ముందు సెక్యూర్డ్ అస్సెట్(లు) అటాచ్ మరియు/లేదా సీలుకు ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కు కూడా సాధికారిత కలదు. సెక్యూర్డ్ అస్సెట్(ల) యొక్క విక్రయానికి తరువాత, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌లకు చెల్లించవలసిన బకాయిలు కవర్ చేసుకొనుటకు తాకట్టుపెట్టిన ఆస్తులు విలువ సరిపోకపోతే, మిగిలిన బకాయిలు రీవకర్ చేసుకొనుటకు వేరుగా లీగల్ ప్రొసీడింగ్స్‌కు ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వెళ్లే హక్కు కలదు. వేరే ఇతర చట్టం క్రింద ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిహారాలు అదనంగా మరియు స్వాతంత్రంగా ఈ పరిహారం.
రుణగ్రహీత(లు) శ్రద్ధ వహించవలసింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్ విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13(8)కి ఆహ్వానించడమైనది మరియు చట్టం యొక్క సెక్షన్ 13(13)కి తదుపరిగా, రుణగ్రహీతలు ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఏ సెక్యూర్డ్ అస్సెట్(లు) విక్రయం, లీజు లేదా వేరే ఏ ఇతరత్రములుగా (వాణిజ్యం యొక్క సాధారణ కోర్సు కాకుండా) సెక్యూర్డ్ అస్సెట్(ల) లావాదేవీలు లేదా బదిలీ చేయుట నుండి నియంత్రణ/నిషేధించడం అయినది మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద పై వాటిని అనుసరించికపోతే నేరంగా శిక్షింపబడతారు. డిమాండ్ నోటీసు కాపీ దిగువసంతకందారుని వద్ద అందుబాటులో ఉండును మరియు రుణగ్రహీత(లు), వారు కోరుకుంటే, సాధారణ ఆఫీసు వేళలలో ఏదైన పనిదినాన దిగువసంతకందారుడి నుండి ఇదే రకమైనది పొందవచ్చు.

ప్రదేశం : ఇబ్రహీంపట్నం
తేదీ : 30-అగస్టు-2025

సం/- అధీకృత అధికారి
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్

'ఉక్కు' విభాగాలకు జారీ చేసిన

ఇఒఐని వెనక్కి తీసుకోవాలి

● వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణలో భాగంగా 44 విభాగాలకు జారీ చేసిన ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ ముగ్గురూ విశాఖ పర్యటనలో ఉన్నారని, వీరు ఉక్కు ఫ్యాక్టరీని సందర్శించి, బాధితులకు న్యాయం చేసేందుకు హామీ ఇవ్వాలని కోరారు. ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంటు కోసం ప్రాణాలైనా అర్పిస్తామన్న కూటమి నేతలకు ఇప్పుడేమైందని ప్రశ్నించారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విశాఖ ఉక్కు ప్లాంటుకు కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. ఇప్పటికే 7,500 మంది భూమిలిచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్లాంట్‌కు పది లక్షల టన్నుల ఐరన్ ఓర్ కావాల్సి ఉంటే కేవలం 5 లక్షలు మాత్రమే అందిస్తున్నారని చెప్పారు. జగన్ చేసిన పనివల్ల గంగవరం పోర్టులోనూ విశాఖ ఉక్కుకు అన్యాయం జరిగిందని తెలిపారు. గతంలో ఇదే పద్ధతిలో విశాఖలోని హిందుస్థాన్ జింక్‌ను వేదాంత సంస్థకు అప్పగించారని, ఆ సంస్థ ప్రస్తుతం ఉద్యోగులందరినీ తొలగించి, ప్లాంట్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందన్నారు. తాజాగా ఉక్కు ఫ్యాక్టరీ విషయంలోనూ ఇదే జరుగుతుందన్నారు. టిడిపికి తెలుగుజాతి కంటే బిజెపి ఖ్యాతి ముఖ్యమని, అందుకే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు వ్యక్తి అయిన ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిని విస్మరించి ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు పలికిందన్నారు. జగన్ కూటమికి అక్రమ పొత్తు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు పునర్విచారణ చేసే తప్పేముందని ప్రశ్నించారు. ఇప్పటి వరకూ సునీతకు న్యాయం జరగలేదన్నారు. సిబిఐని బిజెపి గుప్పెట్లో పెట్టుకుని దోషులను కాపాడుతుందని ఆరోపించారు.

సుప్రీంకోర్టు జడ్జీలుగా జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ

న్యూఢిల్లీ : జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలీజియం తీసుకున్న నిర్ణయంపై ఆసమ్మతి ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ జాబితాలో జస్టిస్ పంచోలీ 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలీకి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీతో కొలీజియం ఆగస్టు 25న జస్టిస్ అరాధేతో పాటు జస్టిస్ పంచోలీని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్టు 27న ప్రకటించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలీ 19వ స్థానంలో ఉన్నారు.



జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ

పారదర్శకంగా మెగా డిఎస్‌సి

● టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సిని పారదర్శకంగా నిర్వహించిందని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఇడబ్ల్యుఎస్, వికలాంగ అభ్యర్థులకు వయసుకు సంబంధించిన మినహాయింపులిచ్చి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారికి అండగా ఉన్నారని తెలిపారు. జగన్ తన హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయలేదని పేర్కొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : ఆచంట సునీత

మహిళా సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ అధ్యక్షురాలు ఆచంట సునీత తెలిపారు. టిడిపి ఆధ్వర్యంలో నంచి మహిళా సంక్షేమానికి, సాధికారతకు పెద్దపీట వేస్తోందని, సిఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలో ఎస్ఇలుగా ద్యోన్నతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామీణ నీటి సరఫరా శాఖలో పనిచేస్తున్న పలువురు కార్యనిర్వాహక ఇంజినీర్లకు (ఇఇ), పర్యవేక్షక ఇంజనీర్లుగా (ఎస్ఇ) ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒ.ప్రభాకర్‌రావు, జి.లాజరస్, సిహెచ్ మనోహర్, బి నాగేశ్వరరావు, జి విజయభాస్కర్, వివి ప్రసన్నకుమార్, డి బాల శంకరరావుకు పర్యవేక్షక ఇంజినీర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ, ప్రస్తుతం పనిచేస్తున్న పోస్టుల నుంచి బదిలీ చేశారు. ఉత్తర్వులు జారీ అయిన నాటి నుంచి 15 రోజులలోపు కొత్త పోస్టుల్లో చేరాలని ఆదేశించారు.

రాయితీ బకాయిలు విడుదల చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు అందజేయాల్సిన రాయితీలకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు దాదాపు రూ.1,200 కోట్ల మేర సబ్సిడీలు బకాయి ఉన్నట్లు తెలిపారు. గతంలో కూటమి ప్రభుత్వం సబ్సిడీ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలు ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ, నిర్వహిస్తున్న సంస్థలను మూసి వేయాలనే ఆలోచనకు వస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే రాయితీ బకాయిలను విడుదల చేసే వారికి కొండంత ఉపశమనం లభిస్తుందని లేఖలో పేర్కొన్నారు.

విత్తన ఉప సంఘం పునర్నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర విత్తన ఉప సంఘాన్ని పునర్నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా ఆంగ్రూ (ఎఎన్‌జిఆర్‌ఎయు) రీసెర్చ్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్, జాతీయ విత్తన సంస్థ రీజనల్ మేనేజర్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్, ఎపిఎస్‌ఎస్‌డిసి మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసిన విత్తన ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు పి నారాయణరెడ్డి (న్యూజెన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి), ఎ శ్రీనివాసరావు (కర్నూలు సీడ్స్ ఎమ్‌డి), కాపా శ్రీనివాసరావు (తులసీ సీడ్స్), ప్రగతిశీల రైతు పట్లా రామచంద్రారెడ్డి, నామినేటెడ్ చేయబడిన విత్తనాల ఉత్పత్తి చేసే రైతులు పట్లా సింహాచలం, మాచరాజు శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జెడి (విత్తనాలు), సెంట్రల్ సీడ్స్ కమిటీ కార్యదర్శిని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ 2026 వరకూ అమలులో ఉంటుంది. వ్యవసాయశాఖ డైరెక్టర్ నివేదిక ఆధారంగా కమిటీని నియమించినట్లు వెల్లడించారు.

Chola — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

బ్రాంచ్: 1వ & 2వ అంతస్తు, డోర్ నెం 44-65/1 ఎ, టౌన్ వార్డ్ నెం.18, బ్లాక్ నెం.2, టిఎస్ నెం.1847, ఎస్‌బిఐ ఆర్కేడ్, కోర్ట్ ఫారం సెంటర్, చంద్రమౌళి నగర్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు (ఆం.ప్ర.)- 522007, బ్రాంచ్: నెం. 9-11-5/a, 1వ అంతస్తు, మహాప్రస్థ మహీంద్రా షోరూమ్ ఎదురుగా, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, గుంటూరు(జిల్లా) -522601. బ్రాంచ్: నెం.4వ అంతస్తు, శివాజీ కాంప్లెక్స్, డోర్ నెం.7-11-43, గోవాలెడ్డి వీధి, గంగానమ్మపేట, తెనాలి- 522201. బ్రాంచ్: 1వ & 4వ అంతస్తు, శాంతి ప్లాజా, డి.నెం. 59-14-2a, గాయత్రి నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008

సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 200 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి మొత్తం
1	Loan A/c No.HE01GUN00000019176 డిమాండ్ నోటీసు తేదీ: 12.08.2025 [illegible]	Rs. 17,00,000/-	12.08.2025 నాటికి రూ.26,70,658/-
2	Loan A/c No.HE01GUN00000050317 డిమాండ్ నోటీసు తేదీ: 07.08.2025 [illegible]	Rs. 75,00,000/-	07.08.2025 నాటికి రూ. 72,06,231/-
3	Loan A/c No.HE01RAO00000036219 డిమాండ్ నోటీసు తేదీ: 14.08.2025 [illegible]	Rs. 49,00,000/-	14.08.2025 నాటికి రూ.49,10,896/-
4	Loan A/c No.HE01RAO00000052076 డిమాండ్ నోటీసు తేదీ: 07.08.2025 [illegible]	Rs. 25,00,000/-	07.08.2025 నాటికి రూ.25,22,834/-
5	Loan A/c No.HE01RAO00000072887 డిమాండ్ నోటీసు తేదీ: 06.08.2025 [illegible]	Rs. 38,00,000/-	06.08.2025 నాటికి రూ.38,89,637/-
6	Loan A/c No.HE01TNL00000045024 డిమాండ్ నోటీసు తేదీ: 07.08.2025 [illegible]	Rs. 50,00,000/-	07.08.2025 నాటికి రూ.48,25,734/-
7	Loan A/c No.HE01VIJ00000036546 డిమాండ్ నోటీసు తేదీ: 06.08.2025 [illegible]	Rs. 63,00,000/-	06.08.2025 నాటికి రూ. 60,68,186/-
8	Loan A/c No.ML01GUN00000068992 డిమాండ్ నోటీసు తేదీ: 06.08.2025 [illegible]	Rs. 50,00,000/-	06.08.2025 నాటికి రూ. 50,94,560/-

తేది: 30.08.2025
ప్రదేశం: గుంటూరు/ విజయవాడ
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

TATA — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

[illegible]

క్ర.సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ఈ తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	TCHHL04340 00100295112 & TCHIN043400 0100301534	శ్రీ.మారుమూడి నితిన్ జోషీ, శ్రీమతి. మారుమూడి అమూల్య	రూ.1,59,343/- మొత్తం బకాయిలు: రూ.22,34,008/- & 09-09-2024	రూ.21,00,000/- ధరావత్తు (ఈఎండి) : రూ.2,10,000/-	రూ.26,65,321/- & 25.08.2025
5.	9926453 & 10623784	కె. నాగ ఫణీంద్ర, కోటమాను రాజేశ్వరి, శ్రీమతి కోటమను వెంకట సాయి మోహన సుధ	[illegible] 16-06-2023	రూ. 30,00,000/- ధరావత్తు (ఈఎండి): రూ. 3,00,000/-	రూ.5099038/- & 25-08-2025
6.	TCHHF08030 00100000448	శ్రీ.బద్దేపూడి ఆంజనేయులు, శ్రీమతి. బద్దేపూడి హనుమాయమ్మ	రూ.1,33,73,183/- & 19-07-2023	రూ. 1,99,00,000/- ధరావత్తు (ఈఎండి): రూ. 19,90,000/-	రూ. 18176281/- & 25-08-2025
7.	10405880	శ్రీ బల్లా రాఘ్ రమేష్ రావు, శ్రీమతి బేబీ పద్మిని అలంక	రూ.7,72,359/- & 11-09-2024	రూ. 7,75,000/- ధరావత్తు (ఈఎండి): రూ.77,500/-	రూ.895473/- & 25-08-2025
8.	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు, శ్రీమతి ఎస్ పుష్పలత	రూ.20,72,293/- & 12-10-2022	రూ. 13,50,000/- ధరావత్తు (ఈఎండి):- రూ. 1,35,000/-	రూ. 3315474/- & 25-08-2025
9.	9793067	శ్రీ.పోతురెడ్డి ఎస్., శ్రీ.బుజ్జమ్మ మున్నంగి	రూ.98,61,026/- & 12-12-2022	రూ.90,00,000/- ధరావత్తు (ఇఎమ్‌డి): రూ.9,00,000/-	రూ. 14037960/- & 25-08-2025
10	9870408	వెంకటేశ్వరరావు మొండ్రు, మొండ్రు సునీత	రూ.13,39,605/- & 05.02.2024	రూ.9,90,000/- ధరావత్తు (ఇఎమ్‌డి): రూ. 99,000/-	రూ. 1782898/- & 25-08-2025

నియమ మరియు నిబంధనలు :

[illegible]

Manish.Bansal@tatacapital.com, contact@auctionbazaar.com / support@auctionbazaar.com
https://www.tatacapital.com/property-disposal.html

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 30-08-2025
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి - విజయనగరం కంటోన్మెంట్

విజయనగరం జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసు స్టేషన్‌లో 2024లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.4 వేల జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి శుక్రవారం తీర్పు చెప్పారు. జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపిన వివరాల ప్రకారం... విజయనగరంలోని హుకుంపేటకు చెందిన పెంకి వివేక్‌కు అదే నగరంలోని ఓ బాలిక (14), ఆమె తల్లిదండ్రులు అంబటిసత్రం వద్దగల చర్చికి వెళ్లే సమయంలో పరిచయమయ్యారు. బాలిక ఆరోగ్యం తరుచూ బాగుండకపోవడంతో నిందితుడు వారింటికి వెళ్లి సహాయపడేవాడు. ఒంటరిగా కొద్ది రోజులు వేరేగా ఉంటితే, ఆరోగ్యం కుదుట పడుతుందని బాలిక తల్లిదండ్రులను వివేక్ నమ్మించాడు. బాలికను అంబటిసత్రంలో ఒక ఇల్లు తీసి పెట్టి, ఆమెపై అత్యాచారం చేశాడు. వీడియోలు, ఫోటోలు తీసి బాలికను భయపెట్టేవాడు. ఈ విషయం బాలిక తల్లికి తెలిసి విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ ఎస్.వర్మ నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి డిఎస్‌పి డి.విశ్వనాథ్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసుల తరువున పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెట్ట ఖజానారావు వాదనలు వినిపించారు.

ప్రధాని షినవత్రకు ఉద్వాసన
థాయ్‌లాండ్ కోర్టు తీర్పు

బ్యాంకాక్ : నైతిక ఉల్లంఘనలకు పాల్పడినందున ప్రధాని పేటోంగ్ టార్న్ షినవత్రాను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్లు థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం శుక్రవారం వెల్లడించింది. అతిపిన్న వయసులోనే ప్రధాని అయిన షినవత్రా అధికారం చేపట్టిన ఏడాదికే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. జూన్ నెలలో లీకైన ఫోన్‌కాల్‌లో ఆమె కంబోడియా మాజీ నేత హున్‌సేన్‌ను అంకుల్ అని సంబోధించినట్లు ఉందని, కంబోడియాకు అనుకూలంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని ధర్మాసనం పేర్కొంది. దీన్ని నైతిక ప్రవర్తన ఉల్లంఘనగా వ్యాఖ్యానించింది.

ఫుడ్ ప్రాసెసింగ్‌కు పుష్కల అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

లింకేజీపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు. పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్ సదుపాయాలపై చర్చలు సాగాయి. డెయిరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై చర్చ జరిగింది.

ఆరోగ్యకరమైన ఆహారంపై చర్చ ఏదీ ?

ఆహార రంగంపై జరిగిన ఈ సమ్మిట్‌లో ఆరోగ్యకరమైన ఆహారంపై తగినంత చర్చ జరగలేదు. ఆహార నాణ్యత కొరవడిన నేపథ్యంలో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఈ సమ్మిట్ పరిగణలోకి తీసుకోలేదు.

డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభం

ఆర్కే బీచ్ రోడ్డులో తొట్టతొలి వరకూ బీచ్ రోడ్డులో ప్రయాణించనున్న డబుల్ డెక్కర్ బస్సులను బీచ్ రోడ్డులోని కాళీమాత టెంపుల్ వద్ద సిఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతో కలిసి కొద్దిదూరం ప్రయాణించారు. పర్యాటకులకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు.

భారీ నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలి

● అందుకోసం పరిహార ప్యాకేజీని ప్రకటించాలి ● 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు డిమాండ్

జిఎస్‌టి రేట్ల హేతుబద్ధీకరణపై జరిగిన సమావేశానికి హాజరైన ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ఆర్థిక మంత్రులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా ప్రకటించిన జిఎస్‌టి రేట్ల సవరణ వల్ల రాష్ట్రాలకు ఏర్పడిన ఆదాయ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న ఎనిమిది రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సంయుక్తంగా డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ కర్ణాటక భవన్‌లో జిఎస్‌టి రేట్ల హేతుబద్ధీకరణపై ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిఎస్‌టి కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థిక మంత్రులు భట్టి విక్రమార్క (తెలంగాణ), కెఎన్ బాలగోపాల్ (కేరళ), తంగం తెన్నరసు (తమిళనాడు), హర్పాల్ సింగ్ చీమా (పంజాబ్), రాధా కృష్ణ కిషోర్ (ఝార్ఖండ్), రెవెన్యూ మంత్రి కృష్ణ బైరేగౌడ (కర్ణాటక), సాంకేతిక విద్యాశాఖ మంత్రి రాజేష్ ధర్మాని (హిమాచల్‌ప్రదేశ్), పశ్చిమ బెంగాల్ రెసిడెంట్ కమిషనర్ ఉజ్జయిని దత్తా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా జిఎస్‌టి సంస్కరణకు సంబంధించి రెండు డిమాండ్లు చేశారు. పన్ను సంస్కరణల ప్రయోజనాలను సాధారణ వినియోగదారులకు అందజేయాలని, రాష్ట్రాలకు జరిగిన భారీ ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం పరిహార ప్యాకేజీ వంటి పరిష్కారాన్ని కనుగొనాలని డిమాండ్ చేశారు. కొత్త జిఎస్‌టి ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2 లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జిఎస్‌టి కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని మంత్రులు తెలిపారు. తదుపరి సమావేశం సెప్టెంబర్ 3న తమిళనాడు భవన్‌లో నిర్వహించేందుకు నిర్ణయించారు.

రాష్ట్రాల ఆదాయం 20 శాతం తగ్గుతుంది : కెఎన్ బాలగోపాల్, కేరళ ఆర్థిక మంత్రి

జిఎస్‌టి కౌన్సిల్‌లోని దాదాపు మూడింట ఒక వంతు మంది మంత్రులు ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఒక చారిత్రాత్మకమని కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ తెలిపారు. జిఎస్‌టి సంస్కరణ ఉత్పత్తుల ధరలను తగ్గించి సామాన్యులకు ప్రయోజనం చేకూర్చితే, ప్రతిపక్ష రాష్ట్రాలు స్వాగతిస్తాయని అన్నారు. పన్ను తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించేలా నిర్ధారించుకోవాలని, లేకుంటే కార్పొరేట్లు ప్రయోజనం పొందే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి

● ఐదు వామపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి (రిటైర్డ్) అభ్యర్థిత్వాన్ని వామపక్షాలుగా తాము బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

'జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని' వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు.



శివసేన(యుబిటి) నేతలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఎంపీలందరికీ లేఖ రాస్తా : సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ధ గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు.

కరేడు భూసేకరణకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణాపురంలో గిరిజనులందరమూ నడుచుకోవాలని తీర్మానించుకున్నామని తెలిపారు. ఇండోసోల్ కంపెనీకి తమ భూములు, ఇళ్లు ఇస్తే చాలా నష్టపోతామని, తమకు నిలవడానికి నీడ కూడా ఉండదని, ఇప్పుడున్న ఉపాధి, వృత్తి పోయి అప్పుల పాలవుతామని, అందుకే తమ భూములు, ఇళ్లు ఇచ్చేది లేదని తీర్మానించుకున్నామని వివరించారు. ప్రైవేటు కంపెనీకి అనుకూలంగా ఉన్న శేషమ్మతో మాట్లాడుతుండగా ఘర్షణ జరిగిందని తెలిపారు. గిరిజనుల మధ్య జరిగిన ఈ చిన్న ఘర్షణను సాకుగా చూపి భూములు, స్థలాలు ఇవ్వలేదనే కక్షతో పోలీసులు అధికార పార్టీ ఒత్తిడితో 307 సెక్షన్ కింద తమపై మర్డర్ కేసు అక్రమంగా పెట్టారని బోరున విలపించారు. పోలీసుల వేధింపులకు వ్యతిరేకంగా గత నెల 26న ఉలవపాడు పోలీస్ స్టేషన్ వద్ద 500 మందితో బైఠాయించాక, 307 హత్య కేసును ఘర్షణ కేసుగా మార్చి సెక్షన్ 326ను నమోదు చేసి జైలుకు పంపారని తెలిపారు. ఉలవపాడు పోలీసులు స్థానిక శాసనసభ్యుల ఒత్తిడితో గిరిజన మహిళలను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని ఎస్‌టి కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇండోసోల్ కంపెనీకి తాము భూములు, ఇళ్లు ఇవ్వబోమని చెప్పడం వల్లనే అనేక కేసులు నమోదు చేసి చిత్రహింసలు చేస్తున్నారని వాపోయారు. ఆ రోజు నుండి నేటి వరకు గ్రామంలో నలుగురు తిరగకుండా, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడకుండా 144 సెక్షన్, 30వ యాక్టును ప్రయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు. మహిళలను కూడా కనికరం లేకుండా తమను 25వ తేదీ అర్ధరాత్రి నుండి రోజంతా పోలీసు కస్టడీలో ఉంచారని తెలిపారు. కరేడులోని గ్రామ రెవెన్యూ భూమి 8,438 ఎకరాలను విశ్వేశ్వరరెడ్డి కంపెనీ అయిన ఇండోసోల్ కంపెనీకి అప్పనంగా కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు చేస్తోన్న ఆందోళనలను అడ్డుకుంటూ, మరోవైపు ప్రజలు ఇంటి దగ్గర లేనిసమయం చూసుకొని సచివాలయం, రెవెన్యూ అధికారులు ఇంటింటా సర్వే పేరుతో అమాయక గిరిజనులు, దళితుల నుండి బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ కార్డులు బలవంతంగా తీసుకుంటున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకపోతే కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఎస్‌టి కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

గడువు పెంపుపై 8న విచారిస్తాం : సుప్రీం

న్యూఢిల్లీ : బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్‌ఐఆర్) సందర్భంగా ముసాయిదా జాబితా నుండి తొలగించబడిన ఓటర్లు తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను తెలియచేయడానికి సెప్టెంబరు 1వ తేదీగా ఉన్న గడువును 15 వరకూ పొడిగించాలని కోరుతూ ఆర్‌జెడి, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ సహా పలు రాజకీయ పార్టీలు దాఖలు చేసిన పిటిషన్లపై సెప్టెంబరు 8న విచారించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.

అభ్యంతరాలు స్వీకరించడానికి గడువును సెప్టెంబరు 15వరకు పొడిగించాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాల్సిందిగా ఆ పార్టీలు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి. పిటిషనర్ అయిన ఎన్‌జిఓ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తరపున సీనియర్ న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాథి శుక్రవారం నాడు జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్‌ముందు ఈ విషయాన్ని మౌఖికంగా ప్రస్తావించారు. ఆధార్ కార్డుతో ఓటర్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అనుమతిస్తూ సుప్రీం కోర్టు ఈ నెల 22న ఉత్తర్వులిచ్చింది, ఆ తర్వాత నుండి క్లెయిమ్‌లు గణనీయంగా పెరిగాయి. ఆగస్టు 22నుండి 27వ తేదీ నాటికి ఇటువంటి క్లెయిమ్‌లు 84,305 నుంచి 1,78,948కి పెరిగాయని ఆర్‌జెడి తెలిపింది. కేవలం ఆధార్‌తోనే దరఖాస్తు చేశారంటూ జిల్లాల వ్యాప్తంగా అధికారులు తిరస్కరించిన క్లెయిమ్‌లు చాలా వున్నాయని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మళ్లీ పేరు చేర్చాలంటే ఫారమ్ 6ను అందజేయాలంటూ పోలింగ్ కేంద్రాల అధికారులు పట్టుబడుతున్నారని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పేర్కొంది. ఆధార్ కార్డులతో పెట్టిన క్లెయిమ్‌ల వివరాలు, పోలింగ్ కేంద్రం ఏజెంట్లు తీసుకుని పోలింగ్ కేంద్రం అధికారులకు అందజేసినప్పటికీ ఎన్నికల కమిషన్ రోజువారీ స్టేటస్ రిపోర్టులో కనిపించడం లేదని ఆర్‌జెడి పేర్కొంది. దీనివల్ల రాజకీయపార్టీల ఏజెంట్లు సహకరించడం లేదనే తప్పుడు భావన తలెత్తుతోందని ఆర్‌జెడి పిటిషన్ పేర్కొంది. ఇటువంటి పరిస్థితుల్లో గడువును సెప్టెంబరు 15వరకు పొడిగించాలని కోరాయి.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **23.03.2022**న నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **17.10.2025** తేదీన విక్రయించబడును. ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు **(1) మెస్సర్స్ విజయదుర్గ కాటన్ ట్రేడర్స్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ శాఖమూరి ప్రభాకర రావ్,** చిరునామా: డి.నెం. 19/10/136, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003, **(2) శ్రీ రాంబాబు బోడెపూడి తండ్రి శ్రీ సుబ్బారావ్, (3) శ్రీమతి శాఖమూరి గిరిజ కుమారి భర్త శ్రీ శాఖమూరి ప్రభాకర రావ్, (4) శ్రీమతి భారతి దేవి బోడెపూడి భర్త శ్రీ రాంబాబు బోడెపూడి,** నెం. (2) నుండి (4) వరకు గల నివాసం: ఫ్లాట్ నెం. 301, సాయి టవర్స్, శాంతి నగర్, 1వ లైన్, కొరిటిపాడు, చంద్రమౌళి నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, **(5) శ్రీమతి పాలడుగు సుస్మిత భర్త శ్రీ వెంకట నారాయణ,** డి.నెం. 1-45బి, శివాలయం వీధి, పెదరావూరు, నేలపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202 నుండి రుణదాత **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు మెయిన్ బ్రాంచ్, (ఫోన్: 0863-2222444 (జి), 9985202444 (బిఎం)) కు PSOD ఖాతా నెం. 2557000600474101** క్రింద బకాయి పడిన మొత్తం **రూ. 2,12,24,190.29 (రూపాయలు రెండు కోట్ల పన్నెండు లక్షల ఇరవై నాలుగు వేల నూట తొంభై మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) + 01.08.2025** నుండి వడ్డీ మరియు ఖర్చులతో సహా మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల యొక్క వివరణ:

1) శ్రీ శాఖమూరి ప్రభాకర్ రావ్ కి చెందియుండి గుంటూరు, శాంతి నగర్, 1వ లేన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కొరిటెపాడు గ్రా॥లోని 786.6/9 చ॥గ॥ల భూమిలో 26 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు నిర్దిష్టంగాలేని వాటా కలిగి "సాయి టవర్స్ అపార్ట్‌మెంట్స్" నందు 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 301 గా గల డోర్ నెం. 4-5-67/6ఎ, డి.నెం. 204 యావదాస్తి. **సరిహద్దులు: స్థలం సరిహద్దులు: తూర్పు:** 40'0 వెడల్పు మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** టెలిఫోన్ విభాగం యొక్క ప్రహరి గోడ కొంతవరకు అక్కడి నుండి మున్సిపల్ స్కూల్ ప్రహరిగోడ, **పడమర:** ఈ ఆస్తి ప్రహరి గోడ పోస్టల్ మరియు టెలిగ్రాఫ్ అసోసియేషన్ ఆస్తి ప్రక్కన మరియు ఈ ఆస్తి యొక్క ప్రహరి గోడ మరియు **ఉత్తరం:** బి. రామా రావ్ యొక్క ప్రహరి గోడ మరియు ఈ ఆస్తి యొక్క ప్రహరి గోడ.
ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: మైదానంలోని సాయి టవర్స్ యొక్క ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్2, **పడమర:** కారిడార్ మరియు ఈ ఫ్లాట్ మధ్య ఖాళీ ప్రదేశం మరియు ఉమ్మడి మెట్లు, **ఉత్తరం:** మైదానంలోని సాయి టవర్స్ యొక్క ఖాళీ ప్రదేశం,
లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.315392 & 80.430697.

రిజర్వు ధర: రూ. 30,00,000.00 (రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)
ధరావత్తు: రూ. 3,00,000.00 (రూపాయలు మూడు లక్షలు మాత్రమే)

2) శ్రీ శాఖమూరి ప్రభాకర్ రావ్ కి చెందియుండి గుంటూరు, ఫిరంగిపురం మం॥, దోగిపరు గ్రా॥లో ఉన్న డి. నెం. 305, ఫ్లాట్ నెం. 16, 17 వద్ద 288.8/9 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. 18, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు మార్గం కోసం వదిలివేయబడింది, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు మార్గం కోసం వదిలివేయబడింది మరియు **ఉత్తరం:** నార్నె సుబ్బా రావ్ కు అమ్మబడిన ఫ్లాట్ నెం. 16లోని ఉత్తరం వైపు స్థలం.
లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.30952 & 80.32037

రిజర్వు ధర: రూ. 19,00,000.00 (రూపాయలు పంతొమ్మిది లక్షలు మాత్రమే)
ధరావత్తు: రూ. 1,90,000.00 (రూపాయలు ఒక లక్ష తొంభై వేలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). **(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది).**
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము **17.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 16.10.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెం. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 28.08.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి,
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	దర్శి యహోషువ/ LBGTR00006390452/ TBGTR00006377701	షెడ్యూల్ : పల్నాడు డివిజన్, నరసరావుపేట రిజిస్ట్రార్ డివిజన్, సత్తెనపల్లి సబ్ డివిజన్ కార్యాలయం, సత్తెనపల్లి మున్సిపల్ ఏరియా, వండవల్లి గ్రామం, వడవల్లి గ్రామంలో స్థలం డో.నం.129-బి యొక్క నేనే ఏకైక మరియు సంపూర్ణమైన యజమాని మొత్తం స్థలం యొక్క మార్కింగ్ ఎ.లు. 0-77, మొత్తం స్థలం డో.నం.130-బి మార్కింగ్ ఎ.లు. 0-23, మొత్తం ఈ రెండు సంఖ్యల ఎ.లు. 1-00 సెంట్లు. అందులో కవర్‌చేయబడిన వ్యవసాయేతర భూమి మరియు జివిఎస్‌కె డెవలపర్స్ పేరు మీద విభజించబడిన, ఎపి సిఆర్‌డిఎ విజయవాడ ఎల్‌పి నం.30/2020/2017/ఎపి సిఆర్‌డిఎ, డిపిఎమ్ఎస్, రెవెన్యూ 9వ వడవల్లి డొంక వార్డు దక్షిణం వైపు, రఘురామ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా తో కొత్తగా జతచేయబడిన డో.నం.11-5-51, సెమీ ఫినిష్డ్ ఆర్‌సిసి స్టోరీడ్ ఇంటితో మీకు అమ్మబడిన ప్లాట్ నం.47 వద్ద మరియు దీని సరిహద్దులు : తూర్పు : ముదినేడి అరుణ మరియు ముదినేడి సుబ్బయ్య మరియు ఇతరుల సరిహద్దు అ.లు. 26-03 ఇం.లు., దక్షిణం : గుడవల్లి సతీష్ కుమార్ ఆస్తి మరియు తలుపుల శ్రీనివాసరావు స్థం సరిహద్దు 48 అ.లు., పడమర : 40 అ.లు. వెడల్పు రోడ్డు అ.లు. 26-03 ఇం.లు., ఉత్తరం : ప్లాట్ నం.48 స్థలం సరిహద్దు 48 ఇం.లు. ఈ సరిహద్దుల స్థలం మధ్య 140 చ.గ.లు. (ఒక వందా నలభై చ.గ.లు.) లేదా 117.6 చ.మీ.లు. తో 1250 చ.అ.లు. ఆర్‌సిసి సెమీ ఫినిష్డ్ ఆర్‌సిసి స్టోరీడ్ ఇల్లు/ లాంఛనప్రాయ స్వాధీనత 25.08.2025	07.04.2025 Rs. 34,11,143.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 30 అగస్టు, 2025, ప్రదేశం : గుంటూరు
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ చిరునామా: ఎన్‌డి ఫ్లోర్, ప్లాట్ నెం.81 & 82, సర్వే నెం.228 & 229/1, మదీనా గూడ సెరి, చందానగర్, లింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, (తెలంగాణ) - 500049

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 200 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

కింద పేర్కొన్న రుణగ్రహీత / తనఖాదారుడు అయిన మీకు తెలియజేయునది ఏమనగా, కంపెనీ మీపై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 200 లోని క్రింద చర్యలు ప్రారంభించినది మరియు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీకు పంపిన నోటీసును బట్వాడా చేయకుండా తిరిగి వచ్చినది. అందువల్ల, మీరు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 60 రోజులలోపు సదరు ఖాతాపై పేర్కొన్న రుణ బకాయి మొత్తాన్ని వడ్డీతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద ఉన్న తన హక్కును వినియోగించుకుని, వడ్డీలు మరియు ఖర్చులతో సహా తన బకాయిలను వసూలు చేసుకునేందుకు కంపెనీ మీపై చర్యలు తీసుకుంటుంది. కంపెనీకి అందుబాటులో ఉన్న ఏ ఇతర పరిష్కారానికి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు అందజేయబడినదిన తెలియజేయాల్సిన అవసరం లేదు.

1	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	బకాయి మొత్తం
	Loan A/c No.HE01RNN00000029359 డిమాండ్ నోటీసు తేది: 07.08.2025 1. రాజగోపాల్ వెంకట తుర్లపాటి (దరఖాస్తుదారు), తండ్రి టి.వి.జి.ఎస్.వి. ప్రసాద్ శర్మ 4. శ్రీ రామ హైడ్రాలిక్స్ (సహ-దరఖాస్తుదారు) ఇరువురి నివాసం: 2-108/Ahpa/Flat No.303, 3వ అంతస్తు, అపర్ణ హిల్ పార్క్ అవెన్యూస్, మదీనాగూడ, చందానగర్, హైదరాబాద్ తెలంగాణ 500050. మరియు ఇం.నెం. 9-16/1, నియోస్పాన సర్వీస్ ఎదురుగా, రాజీవ్‌గాంధీ నగర్, ప్రశాంతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500050 3. శైలజ మల్లంపల్లి (సహ-దరఖాస్తుదారు) భర్త రాజగోపాల్ వెంకట తుర్లపాటి, 4. తుర్లపాటి గిరిజా లక్ష్మి (సహ దరఖాస్తుదారు): ఇరువురి నివాసం: 2-108/Ahpa/Flat No.303, 3వ అంతస్తు, అపర్ణ హిల్ పార్క్ అవెన్యూస్, మదీనాగూడ, చందానగర్, హైదరాబాద్ తెలంగాణ 500050. 5. తుర్లపాటి గిరిజా లక్ష్మి (సహ దరఖాస్తుదారు), 6. శ్రీ రామ హనుమా మోటార్స్ (సహ దరఖాస్తుదారు) ఇరువురి నివాసం: బ్లాక్ నెం. 8, షాప్ నెం. 02, ఫైవ్ స్టార్స్ కాంప్లెక్స్, 2వ క్రాస్, 3వ రోడ్, ఆటోనగర్, విజయవాడ, కృష్ణ జిల్లా ఆంధ్రప్రదేశ్ 520007	Rs. 71,50,000/-	07.08.2025 నాటికి రూ. 72,48,628/- దానిపై వడ్డీతో సహా

ఆస్తి షెడ్యూల్: మొత్తం భవనం వివరణ: ఫైల్ నెం. 36262/08/10/2010 & Permit No.2394/HO/WZ/Cir-12/2010. dt:30-05-2011 ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచే ఆమోదించబడిన "అపర్ణ హిల్ పార్క్ అవెన్యూస్" అనే ప్రాజెక్ట్ పేరుతో కవర్ చేయబడి ఉండి రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి క్రింద, శేరిలింగంపల్లి మండలం, చందానగర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.275 (భాగము)లోని 25.212.15 చ.మీ.ల (ఎ.17-37 గుం.ల లోనిది) విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం. 275 (భాగం)లో భూమి, దక్షిణం: సర్వే నెం. 274 (భాగం)లో భూమి, తూర్పు: కెఎస్‌ఆర్ లేఅవుట్, పశ్చిమం: సర్వే నం.272 & 273. **ఫ్లాట్ వివరణ:** రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి క్రింద, శేరిలింగంపల్లిమండలం, చందానగర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 275 (భాగము)లోని "అపర్ణ హిల్ పార్క్ అవెన్యూస్" అనే ప్రాజెక్ట్‌లో 36 చ.గ.ల (25,212.15 చ.మీ.ల లోనిది) భూమి అవిభాజ్య వాటాతో పాటు 1180 చ.అ.ల (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ స్లాట్‌తో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో బ్లాక్ ఎఫ్‌లోని 3వ అంతస్తులో అపార్ట్‌మెంట్ నెం.303 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ & మెట్లు, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. అక్కడ నిర్మించిన/నిర్మించబోయే భవనాలు మరియు నిర్మాణాలు మరియు దానికి అనుబంధంగా ఉన్న అన్ని స్థిర మరియు ఫిట్టింగులతో కలిపి.

తేది: 30.08.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
మెస్సర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
equitas SMALL FINANCE BANK LTD
రిజిస్టర్డు ఆఫీసు : నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్ - 600 002
ఫోన్: 044-42995000, 044-42995050

స్థిరాస్తి అమ్మకం కొరకు విక్రయ నోటీసు

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) - స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది / చార్జ్‌చేయబడినవి, వేటినైతే ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది, దిగువ పేర్కొన్న ఖాతాల్లోని బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/ తాకట్టుదారులు / హామీదారులు / సెక్యూర్డ్ అసెట్స్ బకాయిలు / రిజర్వు ధర / ఇ-వేలం తేది & సమయం & బిడ్ పెంపుదల మొత్తాలు దిగువ పేర్కొనబడినవి.

రుణగ్రహీత/ల & హామీదారు/ల & హామీదారుల పేరు & చిరునామా	ఏవేని రుణభారాలతో స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర, ధరావత్తు విలువ, బిడ్ పెంపుదల విలువ	ఇ-వేలం తేది & సమయం	రుణం / పూర్తి బకాయి
శ్రీ దేగల హనుమంత రావు తండ్రి దేగల, శ్రీమతి దేగల వెంకటరమణ భర్త హనుమంత రావు, (ఇరువురి నివాసం : డోర్ నం.3-1113, తల్లూరు ఫిరంగి పురం, గుంటూరు, ఆం.ప్ర.-522529).	గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఫిరంగిపురం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోగల ఆర్‌సిసి 2/7 చ.అ.లు, 133 చ.అ.లు ఎక.30 చ.అ.లు ఏస్ స్ట్రెమ్, గుంటూరు రెవెన్యూ జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ ఫిరంగిపురం, ఫిరంగిపురం మండలం, తల్లూరు గ్రామం & గ్రామపంచాయతి 113 వద్దగల ఆర్ఎస్ నం.222/బి లో 8.03 సెంట్లకుగాను 94.7 చ.గ.లు లేదా 79.263 చ.మీ.ల విస్తీర్ణంతో డోర్ నం.3-1, పాత అసెస్మెంట్ నం.188/9, కొత్త అసెస్మెంట్ నం.674తో నివాసిత ఇంటి మొత్తం భాగం.	Rs.3,25,000 Rs.32,500 Rs.10,000	15.09.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.30 గం.లు వరకు.	రుణ ఖాతా నం.: ఎస్ఇజిఎన్‌టియుఆర్ 0391807 క్లెయించేయు బకాయి మొత్తాలు : నెలవారీ చార్జీలు & ఖర్చులతో 02.06.2023 నుండి తదుపరి వడ్డీతో 01.06.2023 నాటికి రూ. 387715/- (పూర్తి బకాయి 21.08.2025 నాటికి రూ. 799304/-)

కొనుగోలు & అమ్మకం పై వివరాలు & సందేహాల కొరకు, సంప్రదించండి: **సతీష్ 99402 86237, ఏపి-టిబిహెచ్ఓ, జిడుగు గోపి 7981477118**

ఆసక్తిగల కొనుగోలుదారు/ బిడ్డరుదారు ధరావత్తు మొత్తాన్ని **"ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"** ఖాతా నం. 200000807725 & ఐఎఫ్ఎస్‌సి కోడ్: ఇఎస్ఎఫ్‌బి0001001లో భాగ్యమ్మ గల్లేరియా కొత్త నం.18, బజ్జుల రోడ్, టి-నగర్, చెన్నై-600 117 పేరున తేది : 12.09.2025న లేదా ముందుగా, ఏదేని జాతీయ బ్యాంక్ లేదా షెడ్యూల్డు బ్యాంక్ పై తీసిన ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి రూపేనా తీసి దాఖలుచేయవలెను. ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & నిబంధనల కొరకు, దయచేసి www.Equitasbank.com & https://www.bankeauctions.comలో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది: 30.08.2025, ప్రదేశం: గుంటూరు
అధీకృత అధికారి, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance | నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబయి- 400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి- 400059.
బ్రాంచ్ చిరునామా: 54-20-1బి, యూనిట్ నం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ. రెవెన్యూ వార్డ్ నం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520007

దిగువ రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ICICI HFC") నుండి పొందిన రుణాల సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైనారు మరియు రుణాలను నిరర్ధక ఆస్తులు (NPA)గా వర్గీకరించారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13 (2) కింద వారి చివరిగా తెలిసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేయబడినవి, అయితే అవి అందజేయబడలేదు. మరియు అందువల్ల వారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ- రుణగ్రహీ/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబర్ & చిరునామా	అమలు చేయబడుతున్న సెక్యూర్డ్ ఆస్తి/ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	కిషోర్ కుమార్ మణికొండ (రుణగ్రహీత), సరిత రావిల్లా (సహ-రుణగ్రహీత), "డి. నెం.11-209, ఫ్లాట్ నెం.101 ధన్‌ఫ్లోల ప్రసాద్ నగర్ యోమలాజుడూరు" విజయవాడ- 520007. NHVJW00001376944.	షెడ్యూల్ ఆస్తి- 1: 1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం మండలం, అల్లాపురం గ్రామం వద్ద ఉన్న 1650 చ.అ.ల ఆర్‌సిసి కట్టుబడి ప్రదేశముతో గ్రౌండ్ ఫ్లోర్, 256.66 చ.గ.ల విస్తీర్ణము గల ఎస్.నెం. 75/2బి, 2సి, వార్డ్ నంబర్ 3, డోర్ నంబర్ 3-95 లో కలిగి ఉన్న లేఅవుట్‌లోని ప్లాట్ నెం.82 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం- ప్లాట్ నంబర్ 81. దక్షిణం- ప్లాట్ నంబర్ 83, తూర్పు- 40 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం- కొల్లి శాంత ప్రకాష్ ఆస్తి - ప్లాట్ నం. 77... షెడ్యూల్ ఆస్తి - 2: కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్‌కార్పొరేషన్, అజిత్‌నగర్ కాలనీ, ముత్యాలంపాడు గ్రామం వద్ద ఉన్న 1/2 ఆర్‌సిసి స్లాబ్డ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఇల్లు మరియు 133 విస్తీర్ణము గల ప్లాట్ నెం.2417లో డోర్ నెం.43-94-15, పాత అస్సెస్‌మెంట్ నెం. 30186 మరియు కొత్త అస్సెస్‌మెంట్ నెం. 138341 మునిసిపల్ వార్డ్ నెం. 54, బ్లాక్ నెం. 94, ఎస్ నెం.17/1లోని యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- ప్లాట్ నెం. 2402. దక్షిణం- ప్లాట్ నెం. 2418. పశ్చిమం- మున్సిపల్ రోడ్. ఉత్తరం- ప్లాట్ నెం. 2416.	14-08-2025 Rs. 92,56,055/-	03/01/ 2023
2.	కిషోర్ కుమార్ మణికొండ (రుణగ్రహీత), సరిత రావిల్లా (సహ-రుణగ్రహీత), "డి. నెం.11-209, ఫ్లాట్ నెం.101 ధన్‌ఫ్లోల ప్రసాద్ నగర్ యోమలాజుడూరు" విజయవాడ-520007. NHVJW00001376947.	షెడ్యూల్ ఆస్తి 1: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం మండలం, అల్లాపురం గ్రామం వద్ద ఉన్న 1650 చ.అ.ల ఆర్‌సిసి కట్టుబడి ప్రదేశముతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 256.66 చ.గ.ల విస్తీర్ణము గల ఎస్.నెం. 75/2బి, 2సి, వార్డ్ నంబర్ 3, డోర్ నంబర్ 3-95 లో కలిగి ఉన్న లేఅవుట్‌లోని ప్లాట్ నెం.82 గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం- ప్లాట్ నం. 81. దక్షిణం- ప్లాట్ నం. 83, తూర్పు- 40 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం- కొల్లి శాంత ప్రకాష్ ఆస్తి - ప్లాట్ నం. 77. షెడ్యూల్ ఆస్తి - 2: కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్‌కార్పొరేషన్, అజిత్‌నగర్ కాలనీ, ముత్యాలంపాడు గ్రామం వద్ద ఉన్న 1/2 ఆర్‌సిసి స్లాబ్డ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఇల్లు మరియు 133 విస్తీర్ణము గల ప్లాట్ నెం.2417లో డోర్ నెం.43-94-15, పాత అస్సెస్‌మెంట్ నెం. 30186 మరియు కొత్త అస్సెస్‌మెంట్ నెం. 138341 మునిసిపల్ వార్డ్ నెం. 54, బ్లాక్ నెం. 94, ఎస్ నెం.17/1లోని యావదాస్తి. సరిహద్దులు: తూర్పు- ప్లాట్ నెం. 2402. దక్షిణం- ప్లాట్ నెం. 2418. పశ్చిమం- మున్సిపల్ రోడ్. ఉత్తరం- ప్లాట్ నెం. 2416.	14-08-2025 Rs. 1,03,66,597/-	03/01/ 2023
3.	మోసెస్ కుర్మా (రుణగ్రహీత), కుర్మా శిరీష (సహ-రుణగ్రహీత), కుర్మ సోలమన్ రాజ్ (గ్యారంటర్), 21 11 ఎ జి3 ఎం ఎస్ టవర్స్ 3వ లేన్ ఎటిఎమ్ మధురానేజర్ విజయవాడ అర్బన్, అడ, ఆంధ్రా విజయవాడ, ప్రదేశ్- 520011. LHVJW00001563257.	ఆంధ్ర ప్రదేశ్- 522304, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గోరంట్ల, గోరంట్ల గ్రామం వద్ద ఉన్న 337.45 చ.గ.లు లేదా 282.15 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలము మరియు ఆర్‌సిసి కట్టుబడి ప్రదేశముతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఎసిసి 1వ అంతస్తు ఇల్లు గల డి.నెం. 92/6లో డోర్ నెం. 9-31, మున్సిపల్ నూతన డోర్ నెం. 131-4-1253, అస్సెస్‌మెంట్ నెం. 11224010024, ఓల్డ్ అస్సెస్‌మెంట్ నెం. 57-364/9 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కోట వెంకట సుబ్బయ్య., దక్షిణం: కాసు హనుమారెడ్డి ఆస్తి, తూర్పు: దేవళ్ల వెంకటస్వామి మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: 12 అడుగుల రోడ్డు.	23-08-2025 Rs. 77,51,318.4/-	08/08/ 2025
4.	విష్ణం సెట్టి సుధా రాణి (రుణగ్రహీత), విశానంశెట్టి కరుణాకర్ (సహ-రుణగ్రహీత), 74 8 1 7 ఫ్లాట్ నెం టిఎఫ్1 జెడి నగర్ 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-5. LHVJW00001394047.	ఆంధ్ర ప్రదేశ్- 520010, విజయవాడ, పటమట, జయనగర్, బి బ్బ్లాక్, సి ఆర్ ఎన్‌క్లేవ్‌లోని 238 చ.గ.లలో 30 చ.గ.లలో 886 చ.అ.ల విస్తీర్ణముతో బిల్డింగ్ పెనలైజేషన్ నెం. Bps2019/vij/c2/19/15545 తో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. Tf1, D.no.74-8/1-7, Rs No.191/5 యావదాస్తి. మొత్తం భూమికి సరిహద్దులు- తూర్పు: మున్సిపల్ రోడ్. దక్షిణం: సంసాని చంద్రరావు ఆస్తి. పడమర: యలమంచిలి రవి ఆస్తికి ఆనుకుని ఉన్న గోడ. ఉత్తరం: సంసాని ఊర్మిళా దేవి ఆస్తి. మరియు ఫ్లాట్ కొరకు సరిహద్దులు- తూర్పు: మెట్లు, లిఫ్ట్ మరియు కారిడార్. దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం.	23-08-2025 Rs. 15,89,613/-	08/08/ 2025
5.	వేణు గోపాల స్వామి జుజ్జువరపు (రుణగ్రహీత), జుజ్జువరపు వెంకటేశ్వరరావు (సహ-రుణగ్రహీత), డి.నెం.1 130 1 అప్పికట్ల కృష్ణ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్- 521261. LHVJW00001518801.	ఆంధ్రప్రదేశ్-521301, గుడివాడ, కృష్ణా జిల్లా, పెదపారుపూడి మండలం, అప్పికట్ల గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 320 చదరపు గజాలు లేదా ఎ. 8 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న సైట్ రెవెన్యూ సర్వే నెం. 149/2లోని సెమీ-ఫినిష్డ్ డి.నెం. 1-130/1 యావదాస్తి. సరిహద్దులు- ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: నాగుల వెంకయ్య ఆస్తి, తూర్పు: కోడలి సత్యనారాయణ ఆస్తి, పశ్చిమం: పంచాయతీ రోడ్డు.	23-08-2025 Rs. 8,53,307/-	08/08/ 2025
6.	వీర్ల శ్రీనివాసరావు (రుణగ్రహీత), వీర్ల నాగజ్యోతి (సహ-రుణగ్రహీత), డి నం. 8 86ఎ కంద్రిక ఇందుపల్లి, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్-521311. LHVJW00001408511.	ఆంధ్రప్రదేశ్-521301, గుడివాడ, కృష్ణా జిల్లా, ఇందుపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఎ.0.94 సెంట్లలో 133.4 చ.గ.ల విస్తీర్ణము గల ఆర్ఎస్ నెం. 74/3, 74/4లోని ఫ్లాట్ నంబర్ 23 యావదాస్తి. సరిహద్దులు- ఉత్తరం: దుగ్గిరాల సురేష్ ఫ్లాట్ నెం. 24, దక్షిణం: ఫ్లాట్ నెం. 22, తూర్పు: 23.1 అడుగుల రోడ్డు, పశ్చిమం: గోరిపర్తి గోవిందరాజు భూమి.	23-08-2025 Rs. 7,94,903/-	08/08/ 2025

నోటీసును ప్రత్యామ్నాయంగా అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు, లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేదీ: ఆగస్టు 30, 2025,
ప్రదేశం: విజయవాడ, గుంటూరు, గుడివాడ
అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

జీవన సారథ్యం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేడు.

మీ కోసం

నెయ్యి కరగబెట్టినప్పుడు గిన్నె అడుగుభాగంలో పేరుకుపోయిన జిడ్డు వదలాలంటే ఆ గిన్నెలో కొంచెం నీళ్లు ఒక చెంచా సోడా ఉప్పు వేసి ఐదు నిమిషాలు బాగా మరగబెట్టాలి.

అలనాటి జ్ఞాపకాలు

అలనాటి పాఠాలతో
విజ్ఞానం పొందినాం
మాతృభాష కమ్మదనం
రుచిని మేము చూసినాం

పలకా బలపం పట్టి
అక్షరాలు దిద్దినాం
కంఠస్థంతోనే మేము
జవాబులు చెప్పినాం

గురువంటే భక్తిగా
గౌరవాన్ని పెంచినాం
గురుతర బాధ్యతలో
దండన స్వీకరించినాం

గణితంలో ఎక్కాలను
అవలీలగా పలికినాం
నోటితోనే లెక్కలను
సులభంగా చేసినాం

పెద్దబాలశిక్షణతో
క్రమశిక్షణ నేర్చినాం
నిఘంటువు పుస్తకంలో
అర్థాలను వెతికినాం

ప్రతిజ్ఞతో దేశభక్తి
ఐక్యత సాధించినాం
ఆటల్లో మేటిగా
ఆరోగ్యం పొందినాం

చిట్టి చిట్టి కథలెన్నో
బాల్యంలో చదివినాం
విలువైన నీతి మార్గం
అచ్చంగా పాటించినాం

చిన్న చిన్న మొక్కలను
వసారాలో నాటినాం
నీరు పోసి వృక్షాలను
భావితరానికి అందించినాం

- నరెడ్డుల రాజారెడ్డి, 96660 16636.

అక్షరం

అక్షరం జ్ఞానస్వరూపం
అక్షరం మార్గనిర్దేశం
అక్షరం అభ్యుదయం
అక్షరం శక్తిమంతం

అక్షర రూపాలు అనంతం
అక్షర సొగసులు అద్వితీయం
అక్షర విలువలు అమూల్యం
అక్షర విన్యాసాలు అద్భుతం

అజ్ఞానపు చీకటిని పారద్రోలి
జ్ఞాన వెలుగునిచ్చేది అక్షరం
మనిషిని ఉన్నతుడుగా
చేసేది అక్షరం

అక్షరాలు మదిలోని
భావాలకు
అసలైన ప్రతిరూపాలు
అక్షరాలు పదాలై, పదాలు
వాక్యాలై
పుస్తకాల్లో నిక్షిప్తమయ్యే
ముద్రితాలు

అక్షరమే అక్షరాస్యతకు నాంది
అక్షరాస్యతే బుద్ధి వికాసానికి
పునాది
అక్షర జ్ఞానానికి అవధి లేదు!
అక్షరానికి క్షరం లేదు!!

- పి.వి.ప్రసాద్,
94401 76824.

నేను గీసిన బొమ్మ

బి.సాయి కృష్ణ,
7వ తరగతి,
జడ్పీహెచ్ఎస్ కుల్చారం,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జ్వరాలపై అశ్రద్ధ వద్దు

గడిచిన కొన్ని రోజులుగా అధిక వర్షాలు, వరదలతో అతలాకుతలమైన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉంది. వరద కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలను విష జ్వరాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. మలేరియా, డెంగీ, డయేరియా, విష జ్వరాలు తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రతి ఇంట్లో జ్వరపీడితులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

సెప్టెంబర్ నెలాఖరు వరకూ వర్షాకాలంలో వర్షాలు కురుస్తుండటం సహజమే. కానీ అకాల వర్షాలు, విపరీతమైన ఎండలు ఇటీవల కాలంలో కొంత అనారోగ్య వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈనెల రెండో వారంలో కురిసిన వర్షాలతో జన జీవనం అతలాకుతలమైంది. ఈ క్రమంలో ప్రతిఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో వచ్చిన మార్పులతో ఈ కాలంలో రోగ నిరోధక శక్తి బలహీనపడుతుంది. ఫ్లూ, దగ్గు జలుబు వంటి ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం. ఒక వేళ వస్తే వాటి నుంచి ఉపశమనం పొందే మార్గాలు, చిట్కాలను కూడా తెలుసుకోవటం మంచిది. వర్షాలు కురిసే సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు లాంటివి సాధారణంగానే వస్తుంటాయి. వీటితోపాటుగా విష జ్వరాలు, ఫ్లూ, కడుపు నొప్పి సమస్యలు వంటి ఇన్ఫెక్షన్లు కూడా వస్తుంటాయి. ఈ కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ అనేది అత్యంత సాధారణ లక్షణం జ్వరం. సాధారణంగా శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే దానికి సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో సహాయపడే కొన్ని అంశాలను తెలుసుకుందాం.

బ్యాక్టీరియా వ్యాప్తిచెందకుండా :

సరైన పరిశుభ్రత పాటించటం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించొచ్చు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. తద్వారా బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉంటుంది. తినే ఆహారమే వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్లను కల్గిస్తుంది. అందువల్ల వేడిగా ఉండే మంచి ఆహారాన్నే తీసుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి. అపరిశుభ్ర వాతావరణంలో చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేస్తుంటాయి. అందువల్ల పండ్లు, కూరగాయలు తాజావి తినటం ఎంతో మేలు. మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పనిచేస్తుంది. ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాధులు రాకుండా చేస్తుంది. బరువు తగ్గడానికి సహాయం చేయడంతోపాటుగా హైడ్రేటెట్‌గా ఉండటం జెర్మ్, ఇన్ఫెక్షన్లతో పోరాడటంతో సహాయపడుతుంది.

రోగ నిరోధక శక్తీ ముఖ్యమే :

ఆరోగ్యకరమైన రోగ నిరోధకశక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవటం వల్ల నిద్రలేమికి

దారితీయొచ్చు. తద్వారా అలసటతో పాటు మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

కలుషిత ఆహార పదార్థాలకు దూరం

హైడ్రేటెట్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవటం కూడా అత్యంత ముఖ్యం. వంట చేయటానికి ముందు కూరగాయలు బాగా కడగాలి. పండ్లను తినేముందు శుభ్రంగా కడగాలి. స్ట్రీట్‌ఫుడ్ సాధ్యమైనంత వరకూ తినకుండా ఉండటం మేలు. జలుబు, జ్వరంతోపాటుగా అనారోగ్యంతో ఉన్నప్పుడు తాగునీరు, తినే ఆహారాన్ని పంచుకోవటం చేయరాదు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.

దోమలతో వ్యాప్తి చెందే జ్వరాలు

దోమకాటుకు గురవ్వటం ద్వారానే రక రకాల జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. వాటి నివారణకు కూడా చర్యలు తీసుకోవటం ఉత్తమం. ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటిచుట్టూ, పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వర్షాల వల్ల పరిసరాల్లోని దోమల సంఖ్య బాగా పెరుగుతుంది. వీటివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దోమలు కుట్టకుండా నిండుగా దుస్తులు ధరించాలి. దోమలు రాకుండా ఆపే పిపెల్లెంట్స్ కూడా వాడొచ్చు.

డెంగీ : ఇది ఏడెస్ దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు ఎక్కువగా నిల్వ ఉండే నీటిలో పెరుగుతాయి. వర్షపు నీటి గుంటలు, కూలర్‌లో మిగిలి పోయిన నీరు, పాతటైర్లు, కుండీలు లాంటి వాటిలో ఈ దోమలు నివాసం ఉంటాయి. పగటి పూట ఇవి ఎక్కువగా కుడతాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి (ముఖ్యంగా తల ముందు భాగంలో), ఒళ్లునొప్పులు, వాంతులు లాంటివి డెంగ్యూ ప్రధాన లక్షణాలు, చర్మమంతా ఎరువు రంగులోకి మారే అవకాశం ఉంది. జ్వరం ఉధృతంగా రావడం, కళ్లు కదిలించలేని స్థితి, కండరాలు, కీళ్లనొప్పులు ఉంటాయి. శరీరంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి. వాంతి వచ్చినట్లు అవుతుంది. నోరు ఎండిపోయి దాహం ఎక్కువ అవుతుంది.

మలేరియా : చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. తలనొప్పి ఉంటుంది. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది. ఎక్కువగా చెమటలు పడుతుంటాయి.

మెదడువాపు : ఆకస్మికంగా జ్వరం వస్తుంది. విపరీతమైన తలనొప్పివస్తుంది. వాంతులు అవుతాయి. అపస్మారక స్థితిలోకి చేరోవటం, మూర్ఛలక్షణాలు కన్పిస్తాయి.

చికున్‌గున్యా : ఆకస్మికంగా జ్వరం రావటం, తలనొప్పి, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి.

స్క్రబ్‌టైపుష్ : ఈ జ్వరం తాజాగా బాగా విస్తరిస్తోంది. విపరీమైన జ్వరం, విపరీతమైన నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవటం జరుగుతుంది.

పైన పేర్కొన్న జ్వరాలకు సంబంధించి డాక్టరు సూచించిన మందులను వాడితే రెండోమూడు రోజుల్లో తగ్గిపోతాయి. డెంగ్యూ, స్క్రబ్‌టైపుష్ రోగాలు తగ్గటానికి కొంచెం సమయం పడుతుంది.

శ్వాసకోశ వ్యాధులు : వర్షాలు-వరదల సమయంలో జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు నుంచి ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. వీటి నివారణ, అరికట్టడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

- డాక్టర్ మండా పవన్ నాగ వంశీ రామకృష్ణ
చిన్న పిల్లల వైద్య నిపుణులు,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
చల్లపల్లి

ఇవి పాటించటం మేలు

- జ్వరం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలి.
- శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా సరైన మోతాదులో నీటిని తాగాలి.
- మంచి ఆహారాన్ని తీసుకోవాలి. రోగికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.
- తేలికపాటి ఆహారం ఇవ్వాలి.
- రోగి ఆందోళనకు గురికాకుండా చూసుకోవాలి. -డాక్టర్లు సరైన వైద్య పరీక్షలు చేసి ఇచ్చిన మందులను వాడితే తగ్గిపోతాయి.
- దోమలు కుట్టకుండా దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయోగించాలి
- ఫాస్ట్‌ఫుడ్ జోలికెళ్లకుండా ఉండటమే మంచిది.
- మాస్క్ ధరించాలి
- క్లోరినేషన్ చేసిన, కాచి వడబోసి చల్లార్చిన నీటినే తాగాలి
- కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గంజి, పళ్లరసాలు తాగాలి
- ఓఆర్ఎస్ ద్రావణాన్ని గంట గంటకు తీసుకోవాలి.

అఖండ-2 వాయిదా

బాలకృష్ణ- బోయపాటి కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'అఖండ'. 2021 డిసెంబరులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ-2ను తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో బాలయ్యను పరిచయం చేస్తూ మంచు కొండల్లో ఓ ఫైటిసీన్ చూపించారు. సెప్టెంబర్ 25న సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లుగా చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ చేసింది. మరింత వీఎఫ్ఎక్స్, రీ రికార్డింగ్ మెరుగులు దిద్దుతున్నామని పేర్కొంది. అదేరోజు పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల ఉన్నందున 'అఖండ-2' సినిమాను వాయిదా వేసినట్లుగా ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. అఖండ-2 చిత్రాన్ని బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో సంయుక్త కథానాయిక.

నాగార్జున పుట్టినరోజు వేడుకలు

కథానాయకుడు అక్కినేని నాగార్జున 66వ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారంనాడు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సినీ ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పోస్ట్ చేసింది. ఆయన నటించిన చిత్రాల్లోని సన్నివేశాలను ఒకే వీడియోలో రూపొందించి రిలీజ్ చేసింది. నాగార్జున ఇటీవలే రజినీకాంత్ మూవీ కూలీలో కనిపించారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో మెప్పించారు. లోకేశ్ కనగరాజ్- రజినీకాంత్ కాంబోలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్‌గా నిలిచింది. అంతకుముందు శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన 'కుబేర' మూవీలో కీలక పాత్రలో నటించారు.

'స్పిరిట్' ను ఆదరించండి

శ్రీకాంత్

"సరికొత్త కథతో తెరకెక్కిన సినిమా 'స్పిరిట్'ను ఆదరించండి. హర్రర్ జోనర్‌లో మంచి కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. రాయలసీమ ప్రాంతంలో నేటికీ కొనసాగుతున్న మాతంగుల జీవన విధానంపై ఈ సినిమాను తీశారు. ఇలాంటి దురాచారాలపై సినిమా తీయటం మామూలు విషయం కాదు. ఎంతో సాహసోపేతమైనది. సినీ ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించాలని కోరుతున్నా' అని కథానాయకుడు శ్రీకాంత్ కోరారు. చెన్నెబోయిన చిన వెంకటస్వామి సమర్పించు 8త్ వండర్ సినిమా బ్యానర్‌పై 'స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' సినిమా సెన్సార్ కూడా పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ 19 లేదా అక్టోబర్ 3న ఈ సినిమాను విడుదల చేయటానికి చిత్ర యూనిట్ నిర్ణయించింది. రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీను, జూనియర్ రాజశేఖర్, ప్రేమకథా చిత్రం సైదులు, జబర్దస్త్ నాగ్‌తేజ్, చిట్టిబాబు తదితరులు ప్రధాన తారాగణం. రమ్య, రజనీ, డాలీ నూతన పరిచయం. ఈ సినిమాకు దర్శకత్వం సిహెచ్. వెంకట రవీంద్రనాథ్. ఎంఎస్., సంగీతం సంతోష్ కావాలి, సినిమాటోగ్రఫీ పి.భరత్‌రాజ్ కమల్, ఎడిటర్ కెవివై పాపారావు వ్యవహరిస్తున్నారు.

టాలీవుడ్‌కు కొరియన్ నటి పరిచయం

దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 43వ చిత్రం 'వేదవ్యాస్'. కథానాయికగా దక్షిణ కొరియాకు చెందిన నటి జున్ హ్యున్ జీని ఎంపిక చేశారు. కె.అచ్చిరెడ్డి సమర్పణలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ముహూర్తపు షాట్‌కు ఎస్వీ కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అచ్చిరెడ్డి తదితరులతోపాటుగా కొరియన్ నటి జున్ హ్యున్ జీ కూడా హాజరయ్యారు. ముహూర్తపు షాట్‌కు నిర్మాత కిరణ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, దర్శకుడు వీవీ వినాయక్ క్లాప్ కొట్టారు. దర్శకుడు అనిల్ రావిపూడి గౌరవ దర్శకత్వం వహించారు. కథానాయకుడి ఎంపికతోపాటు మిగతా విషయాలను త్వరలో వెల్లడిస్తామని కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు.

హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్

- చైనాపై భారత్ జయభేరి
- 31న జపాన్‌తో ఢీ
- ఆసియాకప్ హాకీ టోర్నీ

రాజ్‌గిరి (బీహార్): ఆసియాకప్ హాకీలో భారతజట్టు జయభేరి మోగించింది. శుక్రవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 4-3గోల్స్ తేడాతో పటిష్ట చైనాపై విజయం సాధించింది. భారతజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో రాణించాడు. మరో గోల్‌ను జుగ్‌రాజ్ చేశాడు. రాజ్‌గిరి వేదికగా ప్రారంభమైన ఈ టోర్నీలో గ్రూప్-ఎలో ఉన్న భారతజట్టు తొలుత ఒక గోల్ కొట్టి 1-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత వరుసగా మరో రెండు గోల్స్ కొట్టి 3-0 ఆధిక్యతలో నిలిచినా.. చైనా మూడో క్వార్టర్ ముగిసేసరికి 3-3గోల్స్‌తో సమం చేసి అద్భుతంగా పుంజుకుంది. నాల్గో క్వార్టర్‌లో బంతి ఎక్కువభాగం భారత్ పక్షానే ఉండగా.. హర్మన్‌ప్రీత్ చివర్లో గోల్ కొట్టి భారత్‌ను 4-3 ఆధిక్యతలో నిలిపాడు. ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్‌కు నేరుగా బెర్త్ దక్కించుకోవాలంటే ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవాల్సి ఉంది. ఈ క్రమంలోనే నాల్గో టైటిల్‌పై భారత్ కన్నేసింది. నాల్గో క్వార్టర్‌లో భారత్‌కు పెనాల్టీ కార్నర్‌లు ఎక్కువగా లభించాయి. ఆదివారం జరిగే రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు జపాన్‌తో తలపడనుంది. ఇక గ్రూప్-బిలో మలేషియా జట్టు 4-1గోల్స్ తేడాతో బంగ్లాదేశ్‌ను, దక్షిణ కొరియా 7-0గోల్స్ తేడాతో చైనీస్ తైపీను ఓడించాయి.

తెలుగు టైటాన్స్‌కు నిరాశ

తమిళ్ తలైవాస్ చేతిలో పోరాడినా ఓటమే

ప్రొ కబడ్డీ సీజన్-12

విశాఖపట్నం: ప్రొ కబడ్డీ సీజన్-12 ప్రారంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌కు నిరాశ తప్పలేదు. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 35-38పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్ చేతిలో పోరాడి ఓటమిపాలైంది. రెండో అర్ధభాగంలో ఒక దశలో 6పాయింట్ల ఆధిక్యతలో నిలిచినా.. ఆ తర్వాత క్రమంలో పాయింట్లను చేజార్చుకుంది. తొలి అర్ధభాగం ముగిసేసరికి తెలుగు టైటాన్స్ 13-14పాయింట్లతో వెనుకబడింది. రెండో అర్ధభాగంలో తలైవాస్ కెప్టెన్ సెహ్రావత్ చెలరేగి ఆడాడు. చివరి రైడ్‌కు వెళ్లి ఏకంగా 3 సూపర్ రైడ్ పాయింట్లు సాధించి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. ఇక బెంగళూరు బుల్స్-పుణేరి పల్టన్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 32-32పాయింట్లతో డ్రా అయ్యింది. కానీ టై బ్రేకర్‌లో పుణేరి 6-4పాయింట్లతో జయభేరి మోగించింది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి మ్యాట్‌పై ఆరుగురు ఆటగాళ్లుఉన్నా.. ఎదుటి జట్టు రైడర్ బోనస్‌పాయింట్ లైన్‌ను టచ్‌చేస్తే ఒక పాయింట్ లభిస్తుంది. అలాగే నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్లు పాయింట్ల పరంగా సమంగా ఉంటే గతంలో టైగా ప్రకటించి సమాన పాయింట్లు కేటాయించేవారు. కానీ ఈసారి గేమ్ టై అయితే.. ప్రతిజట్టుకు ఐదేసి చొప్పున రైడ్‌లు ఇవ్వడం జరుగుతుంది. ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు.

ప్రొ కబడ్డీలో నేడు

తెలుగు టైటాన్స్ × యుపి యోధాస్ (రా.8.00గం॥లకు)

యు ముంబ × గుజరాత్ జెయింట్స్ (రా.9.00గం॥లకు)

గాఫ్ దూకుడు

- ప్రి క్వార్టర్స్‌కు రైబకినా, అనిసిమోవా
- యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

న్యూయార్క్: యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో 3వ సీడ్, అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ జోరు కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో గాఫ్ 7-6(7-5), 6-2తో వేకిచ్ (క్రొయేంషియా)ను వరుససెట్లలో చిత్తుచేసింది. తొలి సెట్‌ను టై బ్రేకర్‌లో చేజిక్కించుకున్నా.. రెండో సెట్‌లో ప్రత్యర్థికి మరింత దూకుడుగా ఆడి మ్యాచ్‌ను ముగించింది. ఇక 9వ సీడ్, కజకిస్తాన్‌కు చెందిన రైబకినా, 8వ సీడ్ అమెరికాకే చెందిన అనిసిమోవా మూడోరౌండ్ మ్యాచ్‌లలో గెలిచి ప్రి క్వార్టర్స్‌కు చేరారు. అనిసిమోవా 7-6(7-20, 6-2తో జాయింట్(ఆస్ట్రేలియా)ను, రైబకినా 6-1, 6-2తో రాడుకాను(బ్రిటన్)ను చిత్తుచేసారు. ఇక 15వ సీడ్ కసట్కినా (ఆస్ట్రేలియా) 6-2, 4-6, 7-5తో రఖీమోవా(రష్యా)ను ఓడించగా.. డి పారీ (ఫ్రాన్స్) 6-2, 2-6, 7-6(10-8)తో జరాజువా(మెక్సికో)ను చిత్తుచేసింది.

మూడోరౌండ్‌కు జ్వెరేవ్, బుబ్లిక్

పురుషుల సింగిల్స్‌లో 3వ సీడ్, జర్మనీకి చెందిన ఆండీ జ్వెరేవ్, కజకిస్తాన్‌కు చెందిన 23వ సీడ్ బుబ్లిక్ విజయం సాధించగా.. 26వ సీడ్, గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. శుక్రవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో జ్వెరేవ్ 6-4, 6-4, 6-4తో పియర్స్‌లీ(బ్రిటన్)ను, బుబ్లిక్ 6-3, 6-3, 6-3తో షోల్కట్(ఆస్ట్రేలియా)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు. ఇక 26వ సీడ్ సిట్సిపాస్ ఐదుసెట్ల హోరాహోరీ పోరులో జర్మనీకి చెందిన ఆల్ట్మేయర్ చేతిలో ఓటమిపాలయ్యాడు. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో సిట్సిపాస్ 6-7(5-7), 6-1, 6-4, 3-6, 5-7తో పరాజయాన్ని చవిచూశాడు. మరో పోటీలో 8వ సీడ్ డి-మినర్(ఆస్ట్రేలియా) 6-2, 6-4, 6-2తో షింటారో(జపాన్)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68